WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మే 10, 2024 | సంపుటి - 20 | సంచిక 239 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## మాది పసికందు ప్రభుత్వమే

### మూడు నెలల్లోనే హామీలన్నీ పూర్తవుతాయా?

- బీజేపీ, బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉండి హామీలు విస్మరించారు
- పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఆ పార్టీలకు లేదు
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



వివరాలు 2లో..

# రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర

రిజర్వేషన్లను రద్దు చేసేందుకు రంగం సిద్ధం

## అందుకే ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు

### కాంగ్రెస్ అందుకు వ్యతిరేకంగా పోరాడుతోంది

### ఒక్కో మహిళ ఖాతాలో రూ.లక్ష జమ చేస్తాం

### నర్సాపూర్ సభలో రాహుల్ గాంధీ ఉద్ఘాటన

గొప్ప మేధావులు ఏళ్ల తరబడి కృషి చేసి దేశానికి అందించిన రాజ్యాంగాన్ని మారుస్తామని భాజపా నేతలు చెబుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రిజర్వేషన్లు, రాజ్యాంగ రద్దుకు చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయిస్తున్నారు.. క్రమంగా అన్నింటినీ ప్రైవేటు పరం చేసి రిజర్వేషన్లు రద్దు చేయాలనేది భాజపా ఆలోచన. మోదీ పదేళ్లలో విమానాశ్రయాలు, పోర్టులు, భారీ పరిశ్రమలు విక్రయించారు. భాజపా కుట్రలను అడ్డుకునేందుకు ఇండియా కూటమి శాయశక్తులా పోరాడుతోందని రాహుల్ మండిపడ్డారు.



మెదక్,మే9(నినాదం):

ఈ దేశంలో రాజ్యాంగంతోనే పేదలకు బలమైన శక్తి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కటం లేదు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ మనకు రాజ్యాంగం ద్వారానే వచ్చాయి. రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో ఆయన ప్రసంగించారు. మోదీ పాలనలో కేవలం 2శాతం ఉన్న బిలియనీర్ల చేతిలోకి దేశ సంపద అంతా వెళ్తోంది.

వివరాలు 2లో..

దేశంలోని ప్రతి నిరుపేద కుటుంబం నుంచి ఓ మహిళను ఎంపిక చేసి ఆమెకు రూ. లక్ష డిపాజిట్ చేస్తామని రాహుల్ తెలిపారు. దేశంలోని ప్రతి మహిళ అకౌంట్ లో రూ. 8500 జమ చేయబడతాయని తెలిపారు. చదవు కోసం ఇంటి ఖర్చుల కోసం ఈ డబ్బు ఉపయోగపడుతుందని అన్నారు. ఒక్కదెబ్బతో దేశంలోని పేదరికాన్ని తరిమేసిన వాళ్లమౌతామని తెలిపారు.



కొంగూరు రమణారావు
భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,మే9(నినాదం):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఇసుక రాజకీయం నడుస్తోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకుల నడుమ ఆధిపత్య పోరుకి ప్రభుత్వ, ప్రైవేటు (పట్టాదారు) ఇసుక ర్యాంపులు వేదికైనాయి. రాజకీయాన్ని అడ్డం పెట్టుకొని ఒకప్పుడు కాంట్రాక్టులు చేసిన నాయకులు ఇపుడు ఆర్థికంగా బలపడటం కోసం ఇసుక ర్యాంపులు ఎంచుకుంటున్నారు. వర్షాకాలం రాకముందే తమ లక్ష్యం పూర్తి చేయాలనే పట్టుదలతో ర్యాంపులు ప్రారంభించడానికి కొందరు, వాటిని ఆపడానికి ఇంకొందరు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. నాయకుల తీరు లాభమా లేక నష్టమా అనేది జనంలో చర్చనీయాంశమైంది. రాజకీయ ప్రత్యర్థుల అంతం చూసేంత వరకు తగ్గేదే లేదని లీడర్లు పంతం మీద ఉన్నారు. దీంతో ప్రభుత్వం మంజూరు చేసిన ఇసుక ర్యాంపులు చర్లలో నడుస్తాయా లేక గొడవలతో మూతపడతాయా అనేది అనుమానంగా ఉంది. ఈ నేపథ్యంలో మండలంలో రాజకీయ వైరం రసవత్తరంగా మారుతోందని చెప్పవచ్చు.

# మన్యంలో ఇసుక రాజకీయం

- ర్యాంపుల కోసం నాయకుల సిగపట్లు
- బిఆర్ఎస్ కాంగ్రెస్ లీడర్ల నడుమ బిగ్ ఫైట్
- తగ్గేదేలేదంటున్న రాజకీయ ప్రత్యర్థులు

### తేల్చుకుందాం.. రా

నువ్వో, నేనో తేల్చుకుందాం రా అన్నట్లుగా నాయకులు బిగ్ ఫైట్‌కి సిద్ధం అవుతున్నారు. తమ మాటే నెగ్గాలి. తమ పెత్తనమే చెల్లుబాటు కావాలి, అడ్డువస్తే అణిచివేస్తాం అంటూ నాయకులు పంతాలు, పట్టింపులకు పోయి రాజకీయ విభేదాలతో రోడ్డునపడి కొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇసుక గొడవలకు సంబంధించిన పూర్వపరాలు ఇలా ఉన్నాయి. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఆపార్టీ నాయకులు ఇసుక ర్యాంపుల కోసం పైరవీలు చేశారు. అపుడు ఏమి చేయలేని వారిగా కాంగ్రెస్ నాయకులు మౌనంగా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. అధికారుల దగ్గర పరిచయాలతో బిఆర్ఎస్ నాయకులు ఇసుక ర్యాంపులకు సంబంధించిన

ఇపుడు ఇసుక పోరాటం చర్లలో మళ్ళీ అలాంటి రాజకీయ దాడులకు దారితీస్తుందా అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమౌతున్నాయి. నాయకులు పరస్పరం రెచ్చగొట్టుకుంటున్న తీరు ఆయా పార్టీల క్యాడర్‌లో భయాందోళనలు రేకెత్తిస్తోంది. లీడర్ల పంతాలు చివరికి ఎక్కడికి దారితీస్తాయో అని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు.

తరువాయి 2లో..

## తెలంగాణలో అత్యధిక స్థానాల్లో బిజెపి విజయం

### ప్రవాసీ సమ్మేళనంలో రాజస్థాన్ సిఎం భజన్‌లాల్‌శర్మ



తరువాయి 2లో..

హైదరాబాద్,మే9(నినాదం):

సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోనూ బీజేపీ ప్రభంజనం కొనసాగుతుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ అన్నారు. గతంకన్నా మించి సీట్లను బిజెపి సాధించబోతోందని అన్నారు.




# తెలంగాణలో అత్యధిక స్థానాల్లో బిజెపి విజయం

**మొదటిపేజీ తరువాయి**

రాజేంద్రనగర్ సర్కిల్ గగన్‌పహడ్‌లోని సెలబ్రిటీ కన్వెన్షన్‌లో చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రవాసీ సమ్మేళనం' పేరిట నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రాజస్థాన్ యువకులు, వ్యాపారులను కోరారు. రాజస్థాన్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చిందని, అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నదని అన్నారు. తెలంగాణలోనూ అలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉత్తరాది నుంచి ఇక్కడికి వచ్చి తెలంగాణ సంస్కృతిలో భాగమై భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ పెట్టుబడులు, వ్యాపారాలతో తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడంలో రాజస్థానీయుల పాత్ర ఎంతగానో ఉందన్నారు. నరేంద్ర మోదీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ గ్రామానికి చేరాయని, వాటిని ప్రత్యక్షంగా అందుకుంటున్న లక్షలాది మంది ప్రజలు మరోసారి మోదీని ప్రధానమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజస్థాన్‌కు చెందిన రాజ్యసభ మాజీ సభ్యుడు నారాయణలాల్ పంచారియా, ఆహోర్ ఎమ్మెల్యే చంగన్‌సింగ్ రాజ్పుతోహి, చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ నాయకులు బొక్క నర్సింహారెడ్డి, డాక్టర్ ప్రేంరాజ్‌యాదవ్, టి.అంజన్‌కుమార్‌గౌడ్, వై.శ్రీధర్, పి.మల్లేశ్‌యాదవ్, ఎన్.మల్లారెడ్డి, జోగి రవి పాల్గొన్నారు.

# మోడీజీ మీ ఇడి,సిబిఐలు ఏం చేస్తున్నాయి

**విమర్శలపై కెటిఆర్ ట్వీట్**

**హైదరాబాద్:** అదానీ, అంబానీలు కాంగ్రెస్ పార్టీకి టెంపోల నిండా డబ్బు పంపుతుంటే ప్రధాని మోదీకి అత్యంత ఇష్టమైన ఈడీ, సీబీఐ, ఐటీ ఎందుకు మౌనంగా ఉన్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. వేములవాడలో నిర్వహించిన బీజేపీ ఎన్నికల సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'తెలంగాణ గడ్డ నుంచి నేను ఒకటి అడగాలనుకుంటున్నా. గడచిన ఐదేండ్లుగా అదానీ, అంబానీలపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్.. ఎన్నికల పక్రియ మొదలు కాగానే ఎందుకు మౌనం దాల్చిందో స్పష్టం చేయాలి. అదానీ, అంబానీ నుంచి ఎన్ని టెంపో లోడ్ల ధనం ముట్టింది..? ఏం ఒప్పందం కుదిరింది..? రాత్రికి రాత్రే అంబానీ, అదానీలపై ఆరోపణలు ఆగిపోయాయి' అని ప్రధాని మోదీ ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదిగా స్పందించారు. అదేవిధంగా నోట్ల రద్దు విఫల ప్రయత్నమని ప్రధాని మోదీ భావిస్తున్నారా అంటూ ప్రశ్నించారు.

# అమెరికాలో మరో భారత విద్యార్థి అదృశ్యం

**తెలంగాణకు చెందిన రూపేశ్ చంద్ర కోసం గాలింపు**

**న్యూయార్క్:** అమెరికాలో మరో భారతీయ విద్యార్థి కనిపించకుండా పోయాడు. తెలంగాణకు చెందిన రూపేశ్ చంద్ర చింతకింది షికాగోలో అదృశ్యమయ్యాడు. గత వారం రోజులుగా అతని ఆచూకీ లేదని భారత రాయబార కార్యాలయం వెల్లడిరచింది. రూపేశ్ ప్రస్తుతం షికాగోలోని విస్కాన్సిన్‌లో ఉన్న కాంకార్డియా యూనివర్సిటీలో మాస్టర్స్ చదువుతున్నాడు. భారత్‌కు చెందిన రూపేశ్ మే 2వ తేదీ నుంచి కన్పించడంలేదని తెలిసి కాన్సులేట్ ఆందోళన చెందుతున్నది. అతడి ఆచూకీ కోసం పోలీసులు, ప్రవాస భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. త్వరలోనే అతని జాడ తెలుస్తుందని ఆశిస్తున్నామని షికాగోలోని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదికగా తెలిపింది. కాగా, రూపేశ్ గురించి తెలిస్తే తమకు సమాచార అందించాలంటూ పోలీసులు స్థానికులను కోరారు. ఉన్నత విద్యకోసం వెళ్లిన తమ కుమారుడి జాడ తెలియకపోవడంతో అతని తల్లి దండ్రులు ఆందోళనకు గురవతున్నారు. రూపేశ్ ఆచూకీ కనుక్కోవాలంటూ భారత విదేశాంగ మత్రిత్వ శాఖను, అమెరికా ఎంబసీని అభ్యర్థించారు. కాగా, ఈ ఏడాది ఆరంభం నుంచి అమెరికాలో వరుసగా ఇలాంటి ఘటనలు చోటు చేసకుంటున్న విషయం తెలిసిందే. దాడులు, కిడ్నాప్‌ల వంటి ఘటనల్లో ఇప్పటికే పలువురు భారతీయ, భారత సంతతి విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.

# సంక్షేమ పథకాలకు నగదు విడుదల

**ఎన్నికలు ముగిసాకే విడుదల చేయాలన్న ఇసి**

**ఇసి నిర్ణయంపై హైకోర్టులో పిటిషన్**

**విజయవాడ:** రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు సంబంధించి డబ్బుల జమపై ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు పూర్తైన తర్వాతే డబ్బులను లబ్దిదారులకు జమ చేయాలని స్పష్టం చేసింది. మే 13న పోలింగ్ తర్వాత డబ్బులు జమ చేసేలా మార్గదర్శకాలు జారీ చేస్తామని తెలిపింది. ఎన్నికల కోడ్ కంటే ముందుగానే పలు పథకాలకు సీఎం జగన్ బటన్ నొక్కారని ఈసీ పేర్కొంది. దీనిపై ఇటీవల ఏపీ ప్రభుత్వం ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేయగా.. ఆ వినతిని తిరస్కరించింది. 'సంక్షేమ పథకాల నగదు డీబీటీతో వెంటనే లబ్దిదారుల ఖాతాలకు చేరుతున్నా నిధుల జమ ఎందుకు ఆలస్యమైంది. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ప్రచారం ముగిశాక జమ చేసే యత్నం జరుగుతోంది. పోలింగ్ కు 2 రోజుల ముందు లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తే అది ఎన్నికల కోడ్ ఉల్లంఘనే అవుతుంది. ఎన్నికలు పూర్తయ్యాకే ఆ నిధులు జమ చేయాలి.' అని ఈసీ తెలిపింది. డబ్బులకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి ఈసీ లేఖ రాసింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే బటన్ నొక్కి వివిధ పథకాలకు నిధులు విడుదల చేశారన్న ఈసీ.. 2 రోజుల్లో లబ్దిదారుల ఖాతాలకు వెళ్లాల్సిన నిధులు ఇప్పటివరకూ పూర్తి స్థాయిలో చేరలేదని పేర్కొంది. ఈ జాప్యంపై వివరణతో కూడిన నివేదికను ఈ నెల 10లోపు ఇవ్వాలని సీఎస్ ను ఆదేశించింది. ఈ క్రమంలో మొత్తం 6 పథకాలకు సంబంధించి సీఎం జగన్ ఎప్పుడెప్పుడు బటన్ నొక్కారనే విషయంపై లేఖలో ప్రస్తావించిన ఈసీ.. మొత్తంగా రూ.14,165 కోట్లకు సంబంధించి నిధులు విడుదలకు బటన్ నొక్కారని తెలిపింది. అయితే, ప్రచారం పూర్తయిన తర్వాత పోలింగ్ కు ముందు 11, 12 తేదీల్లో నిధుల విడుదలయ్యేలా చూశారన్న సమాచారం తమకు ఉందని లేఖలో వెల్లడిరచింది.

ఎన్నికల్లో లబ్ది పొందేందుకు వైసీపీ అధినేత జగన్ చేస్తున్న ప్రయత్నాలకు కేంద్ర ఎన్నికల సంఘం చెక్ పెట్టింది. సంక్షేమ పథకాల పేరుతో పోలింగ్‌కు 2 రోజుల ముందు డబ్బులు పంపిణీ చేయాలనే ప్రయత్నాలను తిప్పికొట్టింది. సంక్షేమ పథకాల సొమ్ముల చెల్లింపునకు కేంద్ర ఎన్నికల సంఘం నో చెప్పింది. పథకాలకు ఎన్నికలు ముగిసే వరకు నిధులు విడుదల చేయడానికి వీల్లేదని స్పష్టం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం సర్క్యులర్ జారీ చేసింది.

# మార్పు దిశగా దేశ రాజకీయాలు

**మోడీ నిరంకుశత్వంపై తిరుగుబాటు**

**తాజా ఎన్నికల పరిస్థితులపై మీడియాతో ఏచూరి**



**విజయవాడ:** దేశంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకంగా ఉన్నాయని సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. తప్పకుండా ఈసారి దేశంలో మార్పు ఖాయం.. ప్రభుత్వం మారడం తథ్యమని స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ..వికసిత్ భారత్ అంటే ప్రజల జీవనం వికసించాలన్నారు. కానీ అదానీ, అంబానీలు వికసిస్తే.. దేశం వృద్ధి చెందినట్లు కాదని సెటైర్ వేశారు. ఇండియా కూటమి విజయంలో తమ వంతు పాత్ర పోషిస్తామన్నారు. లౌకిక శక్తులన్నీ కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, పౌర హక్కులు కాపాడేందుకు లౌకకి ప్రభుత్వం ఎంతో అవసరం అని చెప్పుకొచ్చారు. దేశంలో అనేక ప్రాంతాలు పరిశీలించాక.. ప్రజల్లో ఈ మార్పు వచ్చిందని గుర్తించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం ఉంటుందా?.. లేదా?, వచ్చే పరిణామాలు తట్టుకుంటాయా?.. లేదా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రయత్నం దేశంలో జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతున్న అనేక దారుణాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు ఇచ్చామన్నారు. వాటిపై కనీసం ఎక్‌నాలెజ్డ్‌మెంట్ కూడా ఇవ్వని పరిస్థితి ఇప్పుడు చూస్తున్నామన్నారు. సీబీఐ, ఈడీ నేడు కేవలం రాజకీయ కోణంలోనే పని చేస్తున్నాయని విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా కుంభకోణాలను మోదీ లీగలైజ్ చేశారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఎక్కడ వచ్చిందో.. అక్కడ ప్రజలకు కష్టాలు డబుల్ అయ్యాయని వ్యాఖ్యలు చేశారు. ఆయా రాష్ట్రాల్లో అసలు ఇంజనే వద్దని మోదీని వ్యతిరేకిస్తున్నారని ఎద్దేవా చేశారు. రీజనల్ పార్టీలను విడగొడితేనే.. మోదీ గెలిచే పరిస్థితి లేదని అర్థమైపోయిందన్నారు.

# రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర



**మొదటిపేజీ తరువాయి**

బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు మేం కృషి చేస్తున్నాం. దేశంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించేందుకు గొప్ప పథకాన్ని రూపొందించాం. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక.. నిరుపేదలందరితో ఒక జాబితా రూపొందిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ పేరును ఎంపిక చేసుకుని వారి బ్యాంకు ఖాతాలో రూ.లక్ష డిపాజిట్ చేస్తాం. విద్య, వైద్యం తదితర కుటుంబ ఖర్చుల కోసం వారికి ప్రతి నెలా రూ.8,500 వారి ఖాతాలో జమ అవుతాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ క్రమంలో పూర్తి ఆధిపత్యం సాధించి బీజేపీ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని మార్చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అట్టడుగు వర్గాలకు రక్షణ రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగం రాయడం కంటే ముందు పేదలకు హక్కులు లేవని చెప్పారు. సామాన్యుల గొంతుక భారత రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఎంతో శ్రమించి రాశారని తెలిపారు. కాంగ్రెస్ లక్ష్యం ఒక్కటే రాజ్యాంగాన్ని రక్షించడమేనని చెప్పారు. ఖర్గే, రేవంత్, తాను రాజ్యాంగాన్ని కాపాడాటం కోసం శ్రమిస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికలు రెండు సిద్దాంతాల మధ్య జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. దేశంలో పెట్టుబడి దారు వ్యవస్థను పెంచి పోశిస్తున్నారని చెప్పారు. 2 శాతం ఉన్న ధనవంతుల చేతిలో దేశ సంపద మొత్తం ఉందన్నారు. దేశంలో 20 మంది బడా వ్యాపారుల కోసమే మోదీ పనిచేస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు మార్చడం కోసమే సర్కార్ ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తుందని అన్నారు. దేశంలో బీజేపీ రాజ్యాంగాన్ని ఎత్తేయాలని చూస్తుంటే తాము 50శాతం పరిమితి ఎత్తివేయాలని చూస్తున్నామని అన్నారు. ఏ శక్తి రాజ్యాంగాన్ని మార్చలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కులగణన చేస్తామని తెలిపారు. ఒక చారిత్రాత్మకమైన నిర్ణయానికి తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు. మోదీ కోట్ల మంది ఉవకులను నిరుద్యోగులను చేశారని ఆరోపించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి టీం ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అములు చేస్తామని చెప్పారు. పంద్రాగస్ట్ లోగా రైతు రుణమాఫీ చేస్తామని వెల్లడిరచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని కోరారు. 1980లో మెదక్ నుంచి ఇందిరాగాంధీ ఘన విజయం సాధించారని, ఆమె ఎంపీగా ఉన్నప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. భెల్, ఇతర పరిశ్రమలు ఈ ప్రాంతానికి వచ్చాయన్నారు. గత 25 ఏళ్లుగా మెదక్ లోక్‌సభ స్థానం భారాస, భాజపా చేతిలో చిక్కి నలిగిపోయిందని వ్యాఖ్యానించారు. దుబ్బాక ప్రజలను మోసం చేసిన వ్యక్తే మళ్లీ మెదక్ భాజపా ఎంపీ అభ్యర్థిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కలెక్టర్‌గా ఉన్నప్పుడు ఈ ప్రాంత రైతులపై అక్రమ కేసులు పెట్టి హింసించిన భారాస ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఓడిరచి కేసీఆర్, హరీశ్‌రావుకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ఇన్‌చార్జి దీప దాస్ మున్సి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. జనజాతర బహిరంగ సభ వేదికగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఓ రేంజ్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు.

# మాది పసికందు ప్రభుత్వమే



**పెద్దపల్లి ప్రతినిధి, మే9(నినాదం):**

మూడు నెలలకే శిశువులు నడవమంటే నడుస్తారా? మాది పసికందు ప్రభుత్వమే. మూడు నెలల్లోనే హామీలన్నీ పూర్తి చేయడం ఎలా సాధ్యమవుతుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సన్మానం, కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమంలో శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైందన్నారు. 7 లక్షల కోట్ల అప్పులు చేసిన గత ప్రభుత్వం ప్రయోజనం లేని పనులతో ప్రజాధనం దుర్వినియోగం చేసిందన్నారు. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలు నాణ్యతలేని పనులతో కుంగిపోయాయన్నారు. మంథని ప్రాంతానికి ఒక చుక్క నీళ్ళు ఇవ్వలేదని, ఆందోళన చేస్తే నాతోపాటు మా పార్టీ నాయకులపై కేసులు పెట్టారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మాట్లాడితే కాంగ్రెస్ నాయకులను కొట్టారన్నారు. ముత్తారం మండలం ఓడేడు వంతెన గాలికే కూలిపోయిందని ఎద్దేవా చేశారు. బ్రిడ్జిలు ఎక్కడైనా గాలికే కూలి పోతాయా అంటూ ప్రశ్నించారు. సిగ్గు, శరం లేని వాళ్ళు వెనకేసుకొస్తున్నారని ధ్వజమెత్తారు. లక్ష కోట్లు కేటాయిస్తే తెలంగాణలో వ్యాప్తంగా పేదలకు ఇళ్ల నిర్మాణం జరిగేదన్నారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలకు కమీషన్లు రావనే ఉద్దేశంతో ప్రాజెక్టుల పేర నిధులు దుర్వినియోగం చేశారన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కుటుంబాలు వేరుపడినా, పెళ్లయి పదేళ్లయినా కొత్త కార్డులందక ఎందరో ఇబ్బందులు పడ్డారన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీని బీజేపీ విస్మరించిందన్నారు. ఏళ్ల తరబడి అధికారంలో ఉండి హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ బీజేపీలకు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదన్నారు. ఆ రెండు పార్టీలు ప్రజలను ఓట్లేలా అడుగుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా లేకున్నా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సమయం తీసుకుని అయినా అమలు చేస్తున్నామన్నారు. సంపాదనకు తగ్గట్టుగా ఇళ్లలో పిల్లల ఫీజులు, నిత్యవసరకులకు ఖర్చు చేస్తూ మహిళలు కుటుంబాలను ముందుకు నడిపించినట్లే ప్రభుత్వం కూడా ఆదాయానికి అనుగుణంగా ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు శ్రమిస్తున్నామన్నారు. రైతుబంధు ఇవ్వరంటూ మా ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు దుష్ప్రచారం చేశారన్నారు. తీరా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తే బీజేపీ నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని ఇదేం పద్ధతి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆగస్టు 15లోగా రుణమాఫీ అమలు చేస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపడితే రైతులు, యువకులు, కార్మికులు, మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేవరకు నెలకు రూ. 8500 చొప్పున ఏడాదికి రూ. లక్ష రూపాయలు ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే మహిళలకు లక్ష రూపాయలు ఇస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాలు రూ.400 లకు పెంచుతామన్నారు. కులగణన చేసి దానికి అనుగుణంగా బడ్జెట్ లో నిధులు కేటాయిస్తావన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ తనను ఆశీర్వదిస్తే పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవకుడిలా పని చేస్తానన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్ఎఫ్ సీఎల్ లో ఉద్యోగాలు రూ.10 లక్షల చొప్పున అమ్ముకున్నారన్నారు. దౌర్జన్యాలు, దోపిడీలు చేస్తూ పదేళ్లలో ప్రజలను ఇబ్బందుల పాలు చేశారన్నారు. రెండు ఎంపీ సీట్లతో కేంద్ర ప్రభుత్వం మెడల వంచి తెలంగాణ తెచ్చామని గొప్పలు చెప్పే కేసిఆర్ 13 మంది ఎంపీలు ఉంటే ఆయన ప్రజలకు చేసిందేమిటంటే ప్రశ్నించారు. పరిశ్రమలు నెలకొల్పలేదని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. శ్రీధర్ బాబు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా ఉండడంవల్ల పెద్దపల్లి ప్రాంతానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. తనను ఆశీర్వదిస్తే కేంద్రం నుంచి నిధులు, ప్రభుత్వ సంస్థలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కొండ శంకర్,



## నాలుగో విడత ఎన్నికలకు సమీపిస్తున్న గడువు

**13న దేశవ్యాప్తంగా నాలుగో విడత ఎన్నికలు**

**11న సాయంత్రం ముగియనున్న ప్రచారం**

**ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఇసి ఏర్పాట్లు**

**ఎపిలో సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక ఫోకస్**

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా నాలుగో దశ సార్వత్రిక ఎన్నికలకు గడువు దగ్గర పడిరది. మే13న నాలుగో విడత ఎన్నికలు జరుగగనున్నాయి. ఇందులో ఉబయ తెలుగు రాష్ట్రాలు కూడా ఉన్నాయి. ఎపిలో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇందుకోసం పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. శనివారం 11వ తేదీ సాయంత్రంతో ప్రచారం ముగియనుంది. ఈ క్రమంలో ఎన్నికలకు 48 గంటల ముందు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఏపీలో పలు జిల్లాల్లో సున్నితమైన ప్రాంతాలు ఉన్నాయని.. అలాంటి చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు ఎండదెబ్బ తగలకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఈసీ రాజీవకుమార్ సూచించారు. ఈనెల 13 న నాలుగవ దశలో ఎన్నికల జరిగే రాష్ట్రాల అధికారులతో కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజకుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 14 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ నెల 13న ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల ఏర్పాట్లపై కేంద్ర పరిశీలకులు, ప్రత్యేక పరిశీలకులు, ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులకు రాజీవ్ కుమార్ పలు సూచనలు చేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. నాల్గవ దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తదితర 14 రాష్ట్రాలతో పాటు పలు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈనెల 13 న ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. అయితే వీటన్నింటిలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలను ఎంతో సున్నితమైనవిగా ఎన్నికల సంఘం గుర్తించిందన్నారు. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణ విషయంలో ఎన్నికల యంత్రాంగం అంతా ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. మే 13న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ముందు 48 గంటలు ఎంతో కీలకమైనవన్నారు. 24 గంటలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని.. హింసకు ఏ మాత్రం అవకాశం లేకుండా శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారు. ప్రత్యేకించి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లను ప్రభావితంచేసే నగదు, ఇతర ఉచితాల పంపిణీపై గట్టి నిఘా ఉంచాలన్నారు. ప్రత్యేకించి సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు. నాలుగో దశ ఎన్నికలు జరుగుతున్న రాష్టాల్లో ఆంధప్రదేశ్ అత్యంత సునిశితమైన రాష్ట్రంగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ప్రత్యేకించి కొన్ని జిల్లాలు సమస్యాత్మకంమైనవిగా గుర్తించడమైందని, ముఖ్యంగా ప్రత్యేక పరిశీలకులు ఆయా జిల్లాలో తరచుగా పర్యటిస్తూ ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. ఆయా జిల్లాలు, నియోజక వర్గాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తమకు నేరుగా తెలియపర్చాలని కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో తిరిగి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మన్యంలో 'ఇసుక' రాజకీయం



**మొదటిపేజీ తరువాయి**

పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయించుకునే పని ప్రారంభించగా, రాజకీయ ప్రత్యర్థులైన కాంగ్రెస్ నాయకులు తమ అధికార పలుకుబడితో అడ్డుతగిలారు. తేగడ, ఆర్ కొత్తగూడెం, దానవాయిపేట, కుదునూరు ర్యాంపుల కోసం బిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకుడు ప్రయత్నాలు ప్రారంభించగా ఎన్నికల ముందు బిఆర్ఎస్‌కి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరిన తుమ్మల వర్గం నాయకుడు అడ్డుపడినట్లుగా ప్రచారం జరుగుతోంది. దీంతో సదరు గిరిజన నాయకుడు తెలివిగా సీఎం సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. చర్లలో ఈ ఇద్దరి నడుమ వైరం తలనొప్పిగా తయారైందని అధికారులు చెబుతున్నారు. ఇక మరో బిఆర్ఎస్ లీడర్ ర్యాంపు మంజూరు చేయించుకొని రోడ్డు పనులు ప్రారంభించగా పొంగులేటి వర్గం నాయకులు ప్రజలచే గ్రావెల్ తోలకం పనులు ఆపించారు. తేగడ గ్రామానికి చెందిన ఇంకో బిఆర్ఎస్ నాయకుడు ఇసుక ర్యాంపు కోసం కాంగ్రెస్ కండువా కప్పుకోగా, తన ఓటమికి కారణమైన సదరు నాయకునిపై మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య ఆగ్రహంతో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. పనుల కోసం పార్టీలో చేరుతుండటంతో పాత, కొత్త లీడర్ల నడుమ విభేదాలు తలెత్తుతున్నాయి చర్లలో ఇసుక ర్యాంపు తగాదాలపై నిఘావర్గాలు ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ప్రజాసమస్యలపై అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు పట్టుదలకి పోతే ప్రజలకు కొంతైనా మేలు కలుగుతుందని, కానీ నాయకులకు కనకవర్షం కురిపించే ఇసుక ర్యాంపుల విషయమై పంతాలకుపోతే ప్రజలకు ఒరిగేదేమిటని జనం చర్చించుకుంటున్నారు. ఎన్ని గొడవలు జరిగినా డబ్బుల కోసం చివరకు నాయకులంతా రాజీపడతారని, అలాంటపుడు ఈ హైడ్రామా ఎందుకనేది ప్రజలు అభిప్రాయం.

## ర్యాంపుల కోసం పార్టీలు మారుతున్న లీడర్లు

రాష్ట్రంలో అధికార మార్పు నాయకుల మెడలో కండువాలను చకచకా మార్చేస్తోంది. అధికార దాహానికి అలవాటుపడిన బిఆర్ఎస్ నాయకులు క్యూకట్టి మరీ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నట్లుగా నాయకులు బయటకు చెబుతున్నా తమ స్వప్రయోజనాలు, ముఖ్యంగా ఏజెన్సీలో ఇసుక ర్యాంపులు, కాంట్రాక్టు పనులు, పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల కోసమే



అధికార పార్టీలోకి వెలుతున్నట్లుగా తేటతెల్లమౌతోంది. బిఆర్ఎస్ నుంచి గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తన రాజకీయ గురువు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీశ్శులతో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తెల్లం అనుచరులు కూడా కాంగ్రెస్ కండువాలు కప్పుకుంటున్నారు. అయితే ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో విభేదాల నేపథ్యంలో సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యని ఓడించడం కోసం బిఆర్ఎస్‌లో చేరి తెల్లం గెలుపులో కీలక పాత్ర పోషించిన సీనియర్ల పరిస్థితి గందరగోళంలో పడింది. కొందరు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో తిరిగి కాంగ్రెస్ కండువాలు కప్పుకోగా మరికొందరు కాంగ్రెస్‌లో చేరితే ప్రాధాన్యత, గుర్తింపు ఉంటుందా అని అలోచిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం పనిచేసిన నాయకులు, ఓట్లేసి గెలిపించిన ఓటర్లు ఎక్కడ ఉన్నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేసిన బహిరంగ ప్రకటన భద్రాద్రి రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

ఎన్నికల్లో కాంగ్రెస్‌ని తిట్టిపోసి ఇపుడు మళ్ళీ పార్టీలో చేరడాన్ని కాంగ్రెస్ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇది గమనించిన మరికొందరు కాంగ్రెస్‌లో చేరకుండా బిఆర్ఎస్‌లో యాక్టివ్ రోల్ పోషించకుండా వ్యాపార ప్రయోజనాల కోసం తటస్థంగా ఉంటూ ఎమ్మెల్యేతో పనులు చేయించుకుంటున్నారు. ఇక్కడే రాజకీయ చిక్కు వచ్చిపడింది. బిఆర్ఎస్ వాళ్ళకు ఎమ్మెల్యే పైరవీలు చేయడం కాంగ్రెస్ నాయకులకు నచ్చడంలేదు. పార్టీలో చేర్చుకోండి లేదా పట్టించుకోకండి అంటూ కాంగ్రెస్ లీడర్లు తమ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై కాంగ్రెస్‌లో చిచ్చు రగులుతోంది. ఈ ప్రభావం ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలపైన తదనంతరం జరగబోయే స్థానిక సమరంపై తప్పక పడుతుందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వాళ్ళు మౌనంగా ఉన్నట్లు ఇపుడు బిఆర్ఎస్ వాళ్ళు పనుల కోసం ఎగబడకుండా మౌనంగా ఉంటే ఏ సమస్యలు తలెత్తవనేది జనాభిప్రాయం.

నినాదం

## సంపాదకీయం

# మోడీని వెన్నాడుతున్న కాంగ్రెస్ భయం!

ప్రధాని మోడీ ప్రచారం ఇప్పుడంతా కాంగ్రెస్‌ను విమర్శించడానికే సరిపోయింది. కేవలం కాంగ్రెస్ బూచిని చూపి బిజెపికి ఓటేయాలని ఆయన ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రచారంలో స్పష్టం చేశారు. మరోవైపు ప్రధాని మోడీలో ఎక్కడో ఒకచోట కాంగ్రెస భయం వెన్నాడుతున్నట్లుగా కనిపించింది. ఆయన ప్రచారంలో గాంభీర్యత, ఆత్మవిశ్వాసం కానరావడంలేదు. పదేళ్లుగా దేశాన్ని గాడిన పెట్టినట్లు పలు సందర్భాల్లో ప్రకటించారు. 20కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేసినట్లుగా చెప్పుకున్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించామని చెప్పుకున్నారు. దేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ తలెత్తుకునేలా చేశామని అన్నారు. ఇలా అనేక విషయాలు చెబుతూనే కాంగ్రెస్ వస్తే..అంటూ పేలవ ప్రసంగాలు చేస్తున్నారు. ఇన్ని చేసినా ప్రజలు మోడీని నమ్మడం లేదా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. అందుకే ఆయన విపక్షాలను, కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం ద్వారా ప్రచారం కొనసాగించారు. కాంగ్రెస్ వస్తే జరిగే అనర్థాలను ప్రకటించారే తప్ప..తన పదేళ్ల పాలనా కాలంలో గట్టిగా ఇలా సాధించామని చెప్పలేకపోయారు. దీనిని బట్టి మోడీలో ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ప్రసంగం కూడా చప్పగా సాగింది. ప్రజల్లో ఉత్తేజం కలగడం లేదు. ఇప్పటికే మూడుదశల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. నాలుగోదశ మే 13న జరుగనుంది. అందులో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో బిజెపికి చెప్పుకోదగ్గ బలం లేదు. గత పదేళ్లలో ఈ రాష్ట్రాలకు పెద్దగా ఒరిగిందేమీలేదు. ఈ క్రమంలో దేశ సార్వత్రిక ఎన్నికల సమరంలో గెలిచేదెవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. గతంలో 2004లో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ఎన్నికల ముందు భారత్ వెలిగిపోతోందన్న నినాదం ఎత్తుకుంది. ఎన్నికల తరవాత కాంగ్రెస్ వెలిగింది. పదేళ్లు అధికారంలో కొనసాగింది. ఇప్పుడు పదేళ్లు మోడీ అధికారంలో ఉన్నారు. కేవలం మోడీ నేతృత్వంలోని బిజెపి మాత్రమే అధికారంలో ఉంది. పదేళ్లుగా మోడీ ఎంత చెబితే అంత. ఏది నిర్ణయిస్తే అదే శాసనం. ఏ నిర్ణయాల్లోనూ చర్చలు లేవు. పార్లమెంటులో అయితే అస్సలు చర్చ లేదు. ఈ క్రమంలో మోడీ ముందే కాంగ్రెస్‌కు అధికారం వస్తుందని వాసన పసిగట్టారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఆయన చేస్తున్న ప్రసంగాల తీరు దీనిని బలపరుస్తోంది. అందుకే కేంద్రంలో అధికారం చేపట్టేదెవరు.. అన్న చర్చ సాగుతోంది. మళ్లీ మోడీ వస్తాడన్న ధీమా ప్రజల్లో కూడా కానరావడం లేదు. ఇప్పటికే మూడు విడతల్లో సగానికి పైగా లోక్‌సభ స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. మొదటి మూడు విడతల్లో ఎవరిది అధిపత్యం అనేదానిపైనా ఇప్పుడు తీవ్ర చర్చ జరుగుతోంది. మొదటి మూడు విడతల్లో పోలింగ్ తక్కువ నమోదైంది. బీజేపీకి ఈ మూడు విడతల్లో ఎదురుదెబ్బ తగిలిందని ఇండియా కూటమి బలంగా విశ్వసిస్తోంది. ఎన్డీయే బలం గతంకంటే పెరిగింది.. ఇండియా కూటమికి గతంలో వచ్చిన సీట్లు రావంటూ బీజేపీ చెప్పుకుంటోంది. ఈ క్రమంలో మొదటి మూడు విడతల్లో ఎవరిది అధిపత్యం అనే విషయంలో భిన్నమైన అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఇండియా కూటమి అధికారంలోకి రావాలంటే ఈ మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలుచుకోగలిగితేనే కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని, రానున్న నాలుగు విడతల ఎన్నికల్లో ఒక్క తెలంగాణ మినహా మిగతా చోట్ల ఇండియా కూటమికి ఎక్కువ మొత్తంలో సీట్లు గెలిచే అవకాశం లేనట్లు తెలుస్తోంది. మొదటి మూడు విడతల్లోనే కర్ణాటక, తమిళనాడు, కేరళలోని అన్ని స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఈ మూడు రాష్ట్రాల్లో కలిపి 87 స్థానాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో తమిళనాడు, కేరళలో ఇండియా కూటమి పక్షాలు ఎక్కువ సీట్లు గెలవగా.. ఎన్డీయే కూటమి కర్ణాటకలో మాత్రమే ప్రభావం చూపించింది. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. కర్ణాటక, తమిళనాడు, కేరళ లోని మొత్తం స్థానాలతో పాటు మహారాష్ట్రలో 48 స్థానాలకు గానూ 24 స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 112 స్థానాల్లో ఇండియా కూటమి కనీసం వంద స్థానాలకుపైగా గెలుచుకో గలుగుతుందని అంచనా వేస్తున్నారు. కేరళ, తమిళనాడులో కలిపి 59 స్థానాల్లో క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని హస్తం పార్టీ అంచనా వేస్తోంది. మూడు విడతల్లో కలిపి దాదాపు 150 సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే జరిగితే ఇండియా కూటమి మరో నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో 100 నుంచి 120 స్థానాలు గెలుచుకుంటే అధికారంలోకి రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని మరో నాలుగు విడతల్లో ఎక్కువ సీట్లు సంపాదించాలని భావిస్తున్నారు. అందుకే కాంగ్రెస్‌పై ప్రత్యక్ష దాడికి దిగారు. దానిని వంశపారంపర్య పార్టీగా, దేశంలో అన్ని అవలక్షణాలకు కారణంగా చెబుతూ ప్రజలను హెచ్చరిస్తున్నారు. అయోధ్యలో రామమందిరం తీర్పును తిరగతోడుతారంటూ హెచ్చరిస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్లు వస్తాయని కూడా హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే మొదటి మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఇండియా కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశం ఉంది. అదే సమయంలో గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, అస్సాం, ఉత్తరాఖండ్, యూపీలో బీజేపీ బలంగా ఉంది. ఈ రాష్ట్రాల్లో 127 స్థానాలు ఉన్నాయి. వీటిలో వందకు పైగా గెలుస్తామని ఎన్డీయే నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమిళనాడులో ఎన్డీయే కూటమి 5 నుంచి 10 సీట్లు సాధిస్తుందని, కర్ణాటకలో 15కు పైగా సీట్లు వస్తాయని అంచనా వేస్తోంది. తరువాత నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో కనీసం 150 స్థానాల్లో గెలిచినా అధికారానికి ఢోకా లేదని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. నాలుగు, ఐదు, ఆరు, ఏడు విడతల్లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, బీహార్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, తెలంగాణలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోనే 54 స్థానాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 25 స్థానాలు ఉండగా.. ఇక్కడ టీడీపీతో కలిసి బీజేపీ పోటీచేస్తోంది. ఎన్డీయే కూటమికి ఏపీలో ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీ తలపడుతుండగా డబుల్ డిజిట్ సాధిస్తామని బీజేపీ నేతలు చెబుతున్నా.. కనీసం 6 నుంచి 7 స్థానాలు తప్పకుండా సాధిస్తామని కమలం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ లెక్కల ప్రకారం తక్కువలో తక్కువ తమకు 270 నుంచి 300 ఈజీగా వస్తాయని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలో చివరి నాలుగు విడతల్లో ఎక్కువ స్థానాలు సాధించడమే లక్ష్యంగా మోడీ ప్రచారం సాగుతోంది. అయితే చేసిన అభివృద్ధిని గట్టిగా చెప్పలేని దైన్యంలో ఉన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించడమే లక్ష్యంగా ఆయన ప్రచారం సాగుతోంది. ఇది దేనికి సంకేతమన్నది జూన్ 4న ఫలితాలను బట్టి వెల్లడి అవుతుంది.

# పెరుగుతున్న ఎండలతో తగ్గుతున్న ఆసక్తి




**ఓటేసేందుకు ముందుకు రాని జనం**

**గత మూడు పర్యాయాల్లో తగ్గిన ఓటింగ్ శాతం**

**హోరాహోరీగా ప్రచారం చేస్తున్నా కానరాని ఉత్సాహం**

**న్యూఢిల్లీ:**
దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగబోయే ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఎ, కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి హోరాహోరీగా పోరాడుతున్నాయి. గెలుపు తమదంటే తమదని రెండు వర్గాలు గట్టిగా చెబుతున్నాయి. అందుకు తగ్గట్లుగానే ఎండలను సైతం లెక్క చేయకుండా ప్రచారం జోరు సాగిస్తున్నాయి. అయితే ప్రజల్లో మాత్రం ఎన్నికల పట్ల నిరాసక్తత కనిపిస్తోంది. ఎవరికి ఓటేస్తే ఏమిటన్న భావన వస్తోంది. గత మూడు పర్యాయాలు జరిగిన పోలింగ్ సరళి చూస్తే ఓటింగ్ శాతం తగ్గిందని చెప్పవచ్చు. తగ్గిన ఓటింగ్ అంటే ఓటర్లలో ఉదాసీనత కనిపిస్తున్నదని, ఇది ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని కాంగ్రెస్ చెబుతుండగా ఎండల కారణంగానే ఓటింగ్ శాతం తగ్గింది తప్ప మరొక కారణం కాదని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. ఓటింగ్‌లో ఎందరు పాల్గొన్నా అదంతా తమకు అనుకూల ఓటని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. 1952 నుంచి ఎన్నికల ఓట్ల శాతం, వివిధ పార్టీల గెలుపోటములను విశ్లేషిస్తే తక్కువ లేదా ఎక్కువ ఓట్లు పడితే అధికార లేదా విపక్షానికి విజయం తథ్యమనే విధంగా ఫలితాలు కనిపించడం లేదు. ఎన్నికల సెఫాలజిస్టులు మాత్రం తగ్గిన ఓటింగ్ శాతం అధికార పార్టీలకు వ్యతిరేకంగా మారే అవకాశాలే ఎక్కువని చెబుతున్నారు. దీనితో ప్రధానంగా పోటీ పడే రెండు ప్రధాన కూటముల్లో తక్కువ ఓటింగ్ భయాం దోళనలు నెలకొన్నాయి. అయినా రెండు కూటములు తమదే విజయమంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. దీనిపై వాదోపవాదాలు ఎలా వున్నా 50 డిగ్రీలకు పైగా వాతావరణం పెరిగితే ప్రజలు బయటికి వచ్చి క్యూలో నిలబడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఓటింగ్ సమయం ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 5 గం. దాకా ఉంది. ఉదయం 8 దాటితే ఎండలు ప్రజలను వణికిస్తున్నాయి. దీనికి తోడు వడగాడ్పులు అనేక మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. మరోవైపు కరంటు కోతలు ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కల్పించే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ఎన్నికలు జరిపి ఇప్పుడు ఓటింగ్ శాతం తగ్గిందనో, పెరిగిందనో చర్చించడం సరైనది కాదని రాజకీయ పండితులు అంటున్నారు. తెలంగాణలో ఎన్నికల సంఘం కాస్త జాగ్రత్త పడి పోలింగ్ సమయాన్ని 6 గంటల దాకా పొడిగించమని అడగడం, కేంద్ర ఎన్నికల సంఘం అంగీకరించడం జరిగింది. నిజానికి దేశవ్యాప్తంగా సాయంత్రి 7 గంటల వరకు ఓటింగ్ పొడిస్తేనే మంచిది. ఇకపోతే ఓటింగ్ శాతం తగ్గడానికి మండే ఎండలే కారణమని ఎన్నికల సంఘం వర్గాలు కూడా చెబుతున్నాయి. మొదటి రెండు దశల ఎన్నికల్లో ఎండలు 44 డిగ్రీల ఫారెన్ హీట్‌కు పరిమితమైతే మే నెలలో ఇంకా ఎండలు విజృంభించే అవకాశముంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎండలు మే నెలలో 50 డిగ్రీలకు చేరినా ఆశ్చర్యం లేదని చెబుతున్నది. మండే ఎండలు, వీచే వడగాడ్పులు ప్రజలను ఇంటికే నిర్బంధం చేస్తున్నాయి. అలాంటి పరిస్థితిలో మునుముందు జరుగబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఇంకా పడిపోయే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి లాభిస్తుందనేది తీవ్ర చర్చనీయాంశ మైంది. దీనిపై గతంలో ఎన్నికల ఫలితాలు, సెఫాలజిస్టుల అంచనాలపై చర్చలు సాగుతున్నాయి. అయితే ఖచ్చితంగా ఓటింగ్ తక్కువైతే, ఎక్కువైతే అధికార పక్షానికి, విపక్షానికి లాభం జరుగుతుందనే శాస్త్రీయ అంచనాలు అయితే లేవు. ఎవరికి అనుకూలంగా వారు ఓటర్ టర్నవుట్‌ను మలుచుకుని జోస్యాలు చెబుతున్నారు.దేశంలో ఇప్పటిదాకా మూడు దఫాలుగా జరిగిన సార్వత్రిక లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు కావడం రాజకీయంగా చర్చనీయాంశ మైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే ముగిసిన 189 లోక్‌సభ నియోజక వర్గాల్లో పోలైన ఓట్ల శాతం 3 నుంచి 4 శాతం దాకా తగ్గింది. తొలి విడతలో 101 నియోజక వర్గాలకు పోలింగ్ జరిగితే ప్రస్తుత ఎన్నికల్లో 66.14 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 2019లో ఇవే నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో 70 శాతం దాకా ఓటర్లు ఓట్లు వేశారు. రెండో దశలో కూడా ఇదే ఓటింగ్ తీరు కనిపించింది. ఇటీవల ముగిసిన రెండో దశలో 88 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే ప్రస్తుతం 66.71 శాతం ఓటర్లు ఓట్లు వేస్తే గడిచిన ఎన్నికల్లో ఓటర్లు ఇక్కడ 70 శాతం దాకా ఓట్లు వేశారు. మొత్తం 2019తో ప్రస్తుత పోలింగ్ శాతాన్ని పోలిస్తే 3.5 నుంచి 4 దాకా పోలింగ్ శాతం పడిపోయింది. దీనితో దేశవ్యాప్తంగా తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి మోదం, ఎవరికి ఖేదం అనే విషయమై పార్టీల్లో, పరిశీలకుల్లో భిన్న రీతుల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి రెండు దశల ఎన్నికలే ముగిశాయి. ఇంకా ఐదు దశల్లో ఎన్నికలు జరగాలి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 70 శాతం పైగా ఓట్లు పడినప్పుడు బిజెపి 302 లోక్‌సభ సీట్లతో ఘన విజయం సాధించింది. ఈ దఫా ఓటింగ్ శాతం తగ్గడంతో ఓటర్ల నిరాసక్తత నెగటివ్ ఓటును సూచిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతుండగా, ఓటింగ్ తగ్గినా , పెరిగినా తమదే మూడోసారి విజయమని బిజెపి వర్గాలు చెబుతున్నాయి.

# సోషల్ మీడియా ప్రచారంతో కళ్లకు గంతలు !

**అద్భుతాలు జోడిరచి అవాస్తవాల ప్రచారం**

**అప్పులు..నిరుద్యోగం..ధరలపై కానరాని చర్చ**

**న్యూఢిల్లీ:**

దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రజలు ఏ పార్టీకి ఓటేస్తారన్నది ..ఎవరిని గెలిపిస్తారన్నది జూన్ 4న ఫలితాలతో తేలనుంది. కేంద్రంలో అధికారంలో ఉన్నది బిజెపి మాత్రమే. మోడీ ప్రభుత్వం మరోమారు అధికారం కోసం గట్టి ప్రయత్నాల్లో ఉంది. ఈ క్రమంలో ప్రధాని మోడీ ఛరిష్మా.. సోషల్ మీడియా ప్రచారాలను ఉధృతం చేస్తోంది. దేశంలో మోడీని అవతారపురుషుడిగా కీర్తిస్తూ..గత పాలకులంతా పాపులుగా చిత్రీకరిస్తూ..బిజెపి సోషల్ మీడియా కోడై కూస్తోంది. సోషల్ మీడియాలో నిత్యం ప్రధాని నరేంద్ర మోడీ గురించి గొప్పలు బహుళ ప్రచారంలో ఉన్నాయి. ఆయన తుమ్మినా దగ్గినా అదో విజయంగా ప్రచారం సాగుతోంది. ఆయన అనేక విజయాలు సాధించినట్లు చెబుతున్నారు. మోడీ వచ్చిన తరవాత దేశం దశదిశ మారిందన్న ప్రచారం విపరీతంగా ఉంటోంది. అలాగే ఆయన మాత్రమే ఈ దేశాన్ని ఉద్ధరించాడన్న ప్రచారం జోరుగా సాగుతోంది. భారత్ కోసం పుట్టిన వరపుత్రుడని ప్రచారం చేస్తున్నారు. ఏ దేశం వెళ్లినా..ఏ దేశాధినేతతో మాట్లాడినా.. ఏదైనా శంకుస్థాపన చేసినా..ఏ ప్రారంభోత్సవం చేసినా ఆహా ఓహో అంటూ పుంఖానుపుఖాలుగా ప్రచారాలు వస్తున్నాయి. ప్రతి ఎన్నికల్లోనూ ఇది మరింత శృతి మించి సాగుతోంది. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇదే ధోరణిలో ఉంటోంది. నిజానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పులకుప్పగా మార్చేసింది. గడిచిన 9 ఏండ్లలో ఏటా సగటున రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసింది. ఫలితంగా 68 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో తీసుకొన్న అప్పుల కన్నా 9 ఏండ్ల మోదీ పాలనలో తీసుకొన్న అప్పులే ఎక్కువయ్యాయి. ఎడాపెడా అప్పులు చేసిన ఘనత నరేంద్ర మోదీదేనన్న విమర్శలు వ్యక్తమవు తున్నాయి. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌పై పన్నులు, సెస్సుల రూపంలో ప్రజల ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఎంతసేపు ఆదానీ అంబానీలకు దోచిపెట్టడం, వారిని మరింత సంపన్నులుగా తీర్చిదిద్దే పనులు చేపట్టడం మినహా చేస్తున్న ఘనకార్యాలు ఏవీ లేవు. దేశవ్యాప్తంగా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు సహా 18 మెగా ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.5 లక్షల కోట్ల అంచనా ఖర్చుతో పునాదిరాళ్లు తమ పేర్లతో వేసుకొన్నారు. వాటికి పెట్టుకొన్న గడువు కూడా తీరిపోయింది. ఒక్క తట్టెడు మట్టితీసిన పని కూడా జరగ లేదు. రూ.80 లక్షల కోట్ల అప్పుల సంగతి దేవుడెరుగు.. ఏటా రూ.3 లక్షల కోట్లు పెట్రో బాదుడుతోనే వసూలు చేస్తున్నారు. ఇవన్నీ ఏమయ్యాయంటే.. రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని సుద్దులు చెబుతారు. దారుణంగా అప్పులు చేస్తున్న తీరు ఒక వైపు అయితే...

జిఎస్టీ పేరుతో వసూళ్లు చేస్తున్న పన్నులు మరోవైపు గుట్టలుగా పెరుగుతున్నా సామాన్యలకు ఉపశమనం కలిగించే పని ఒక్కటంటే ఒక్కటి కూడా చేయడం లేదు. ఇలా వచ్చిన డబ్బును ఏం చేస్తున్నారని అడిగితే..గత ప్రభుత్వాలు చేసిన అప్పులను తీర్చేస్తున్నామంటూ సామాజిక మాధ్యమాల్లో పుంఖానుపుంఖాలుగా ప్రాచరం చేస్తున్నారు. అభివృద్దికి ఖర్చు చేస్తున్నామని, మౌళిక వసతులు పెంచామని చర్చల్లో ప్రకటిస్తున్నారు. ఇకపోతే సోషల్ మీడియా ప్రచారంలో బిజెపి నేతలు ఆరితేరారు. మోదీ ప్రభుత్వం చేసిన 80 లక్షల కోట్ల అప్పుతో చేసిన ఘనకార్యా లేంటో బీజేపీ నేతలు చెప్పగలరా అంటే సమాధానం రాదు. ఇంతకీ ఏం జరిగిందో ఎక్కడా చర్చ జరగదు. బ్రహ్మాండంగా దేశాన్ని నడిపిస్తే దానినీ పార్లమెంటులో చర్చించరు. రైతుల కోసం అంటూ ప్రవేశ పెట్టిన సాగు చట్టాలపై నా చర్చించరు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి రైతలను వంచించినా చర్చించరు. జిఎస్టీ పేరుతో పన్నలు బాదుడుపైనా చర్చించడం లేదు. నిజానికి మోడీ అధికారంలోకి వచ్చాక పార్లమెంటులో చర్చ అన్నది పక్కకు పోయింది. ఏ అంశమైనా సోషల్ మీడియా ప్రచారం తప్ప చట్టసభల్లో చర్చించడం లేదు. లక్షన్నర కోట్లకు పైగా జిఎస్టీ వసూళ్లు అమోఘం అంటున్నారు. నిజానికి అంతగా ముక్కుపిండి వసూలు చేస్తున్న తీరుపై చర్చించరు. జిఎస్టీతో ప్రజలు ఏ విదంగా పీల్చి పిప్పిచేయబడుతున్నారో చెప్పడం లేదు. చివరకు మనం పైసాపైసా కూడబెట్టుకుని చెమటోడ్చి సంపాదించిన డబ్బులతో హెల్త్ ఇన్సూరెన్స్, జీవిత బీమా చేయించుకున్నా..జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. దీనిపై చర్చించడం లేదు. ఇకపోతే సామాన్యుల సొంతింటి కల నెరవేరడం లేదు. నిర్మాణ రంగం కుదేలయ్యింది. వ్యవసాయరంగం కుదేలయ్యింది. ఆర్థికరంగం అంతకుమించి కుదేలయ్యింది. అయినా అదీ చర్చించడం లేదు. ప్రచారంలో ఈ అంశాలకు చోటు లేదు. ఉద్యోగ ఉపాధి రంగాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటిపైనా సోషల్ మీడయాలో ప్రచారం జరగదు. ఎడాపెడా పెట్రో ధరలు పెంచుతూ పోతున్నా.. దాని వల్ల కలుగుతున్న విపరిణామాలను చర్చించరు. గ్యాస్ ధరలు సామాన్యులకు భారంగా మారినా చర్చ చేయరు. అభూత కల్పనలను జోడిరచి చేస్తున్న చర్చల వల్ల బిజెపిని, మోడీ అతిగా చూపిస్తూ భారత్ బ్రహ్మాండం అంటూ చూపుతున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. తిండిపెట్టి, దేశయువతకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, రైతులకు గిట్టుబాటు ధరలు దక్కేలా వ్యవసాయాన్ని చేసే ఆలోచన ఏదీ మోడీ బృందానికి లేదు. ప్రస్తుతం పెంచిన పన్నులతో వచ్చిన డబ్బును గత పాలకులు చేసిన అప్పులు తీర్చేందుకు వాడుతున్నా మంటూ పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నది. ఈ నకిలీ వార్తలను దేశవ్యాప్తంగా గ్రామగ్రామానికి చేరేలా బీజేపీ ప్రచారం ముమ్మరం చేసింది. ప్రధానిగా నరేంద్రమోదీ 2014లో అధికారంలోకి రాకముందు కేంద్రం చేసిన మొత్తం అప్పు రూ.55.87 లక్షల కోట్లు. ఈ లెక్కన ప్రతి నెల మోదీ ప్రభుత్వం తీసుకొన్న సగటు రుణం రూ.83,341 కోట్లు. 2014లో కేంద్రానికి వచ్చిన ఆదాయంలో పెట్రోల్, డీజిల్‌పై వచ్చిన పన్నుల వాటా 5.4 శాతంగా ఉండగా, 2020`21 నాటికి అది 12.2 శాతానికి పెరింగింది. నేడు ఒక్క వంటగ్యాస్ సిలిండర్‌కు పెడుతున్న ఖర్చుతో మోదీ మొదటిసారి ప్రధాని అయినప్పుడు రెండు సిలిండర్లు వచ్చేవి. చమురు ధరల పెంపుతో కేంద్రం ఏటా రూ.3 లక్షల కోట్లను ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నా..పట్టించుకోద్దన్న సూత్రాన్ని అవలంబిస్తున్నారు. ఎదురుదాడి చేస్తున్నారు. రాష్ట్రాల్లో అభివృద్ధి అంతా తమ చలువేనని చాటుకుంటున్నారు. సిగ్గూఎగ్గూ లేకుండా ప్రజలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారు. దీనికి చరమగీతం పాడకుంటే నష్టపోయేది ప్రజలే. ప్రజలు దీనిని నిరసించాలి. ఎక్కడికక్కడ నిలదీయాలి. సోషల్ మీడియా విష ప్రచారాలను పసిగట్టాలి. ఎక్కడికక్కడే ఎదురుదాడి ప్రారంభించాలి. తిప్పికొట్టాలి. అప్పుడే ప్రజలు విజయం సాధిస్తారు.

# నిస్వార్థ సమర యోధుడు..గోపాలకృష్ణ గోఖలే !



దేశం కోసం ప్రాణాల్ని సైతం లెక్క చేయకుండా ఉద్యమాలకి ఊపిరి పోసిన ఎందరో సమరయోధుల్లో గోపాల కృష్ణ గోఖలే ఒకరు. నేటి తరంలో చాలామంది ఈ పేరు కూడా విని ఉండరు. కానీ, ఆయన నాయకత్వ పటిమ గురించి ఒక్కసారి చదివితే ఖచ్చితంగా మర్చిపోరు. జాతిపితగా నేటికీ అందరి మన్ననలు పొందుతున్న మహాత్మ గాంధీజీ గోఖలేని తన గురువుగా అభివర్ణించారంటే గోఖలే వ్యక్తిత్వం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు.. మే9 మహానుభావుడి జన్మదినం సందర్భంగా ఆయన గురించి చరిత్ర చెప్పిన కొన్ని నిజాలు తెలుసుకుందాం..1866 మే 9వ తేదీన ఓ సాధారణ బ్రాహ్మణుల కుటుంబంలో జన్మించారు గోఖలే. ఆయన స్వగ్రామం మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా గుహాగర్ తాలూకా కొట్లాక్ గ్రామం. ఆస్థిపాస్తులు పెద్దగా లేకపోయినా అప్పట్లోనే గోఖలేకి ఆంగ్ల విద్యని చెప్పించారు ఆయన తల్లితండ్రులు. దేశంలో మొట్టమొదట ఆంగ్ల విద్యని అభ్యసించిన భారతీయుల్లో గోఖలే ఒకరు. ఆయన చదువుల్లో రాణించి ఆంగ్ల భాషపై పట్టు సంపాదించడంతో బ్రిటిష్ ప్రభుత్వ ఉద్యోగిగా నియమితు డయ్యాడు. నేర్చుకున్న విద్య ఆయన ఆలోచనల్లో కొత్త ఒరవడిని తీసుకొచ్చింది. రాజకీయాలలో పాల్గొనటానికి నమ్మకస్తుడైన వ్యక్తి కోసం ఎదురు చూస్తున్న జస్టిస్ మహాదేవ్ రానడేకి గోఖలే పరిచయమయ్యాడు. గోఖలేకి రాజకీయాల పట్ల ఉన్న ఆసక్తి, పట్టుదల గమనించిన రానడే గోఖలేని శిష్యుడిగా చేసుకున్నాడు.రానడే స్థాపించిన 'పూనా సార్వజనిక్' సభ నిర్వహించే పత్రికా సంపాదకుడిగా గోఖలేకి బాధ్యతలు అప్పగించి చిన్న వయసులోనే రాజకీయ జీవితానికి నాంది పలికారు. విద్య ద్వారానే భారతీయులు అభివృద్ధి చెందగలరని అభిప్రాయపడి జనాలను చైతన్యపరచడం మొదలు పెట్టాడు. 1904లో నౌరోజీ పిలుపునిచ్చిన స్వపరిపాలనకు మద్దతుగా గోఖలే తన గొంతు కలిపాడు. వాడవాడలా తిరుగుతూ తన ఉపన్యాసాలతో ప్రజలను చైతన్య వంతులుగా చేశాడు. నౌరోజీ విదేశాలకు వెళ్ళి అక్కడి ప్రభుత్వాలకు భారతదేశ గోడు వినిపించేలా చేసేవాడు. దేశంలో గోఖలే, విదేశాల్లో నౌరోజీ ఎంతో కృషి చేసి, సభలు జరిగిన ప్రతులను ప్రభుత్వానికి అందేలా చేసేవారు.వీరి ఇరువురి వాణి విద్యావంతుల్ని ప్రభావితం చేసింది కానీ, చదువులేని వారికి చేరేది కాదు. బ్రిటీష్ ప్రభుత్వ కమిషన్‌లో మాట్లాడే అర్హత సంపాదించుకున్నాడు. ఒక గొప్ప సామాజిక, సాంఘిక, రాజకీయవేత్తగా ఆయన పోరాడి, చివరికి ఆయన జీవితం రాజకీయ చదరంగంలోనే ముగిసింది. 1915వ సంవత్సరంలో ఫిబ్రవరి 19న గోఖలే తన తుదిశ్వాస విడిచారు. దేశం కోసం ధైర్యంగా, నిజాయితీగా ముందడుగు వేసిన మహానుభావుడిని స్మరించుకోవడం భారతీయులుగా మన కనీస ధర్మం.

# నగరంలో మొదలైన ఇంటింటి ప్రచారం

**జాబితా ముందేసుకుని కలుస్తున్న నేతలు**

**ఓటర్ల వివరాలను రాబట్టి ఓటేయాలని దండాలు**

హైదరాబాద్:
ఈనెల 13న లోక్‌సభ పోలింగ్ ఉండడంతో అన్ని పార్టీలు ఓటర్ల వేటలో పడ్డాయి. ప్రధానంగా కాంగ్రెస్, బిజెపిలు బృందాలను ఏర్పాటు చేసి వార్డుల వారీగా వివరాలు సేకరిస్తున్నారు. పోల్ చిట్టీలు అందచేస్తున్నారు. పనిలోపనిగా ఓట్లు వేయమని కోరుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఇంటింటి ప్రచారం మొదలయ్యిందనే చెప్పలి. ఎండకాక ముందే ఉదయమే గుంపుగా కొందరు ఇల్లకు వెళ్లి తలుపులు తడుతున్నారు. ఈ క్రమంలో ఓటరు జాబితా ప్రకారం ఇంటింటికెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. జాబితా ప్రకారం చిరునామాలో ఓటర్లు ఉన్నారా.. లేరా ? అని ఆరా తీస్తున్నారు. ఒకవేళ ఇల్లు మారితే ఎక్కడుంటున్నారు ? వారి చిరునామా, ఫోన్ నంబర్లు సేకరిస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గడంతో ఈసారి మరింత పోలింగ్ పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సొంతిళ్లలో ఉన్న ఓటర్లతో ఇబ్బంది లేకున్నా తరచూ ఇళ్లు మారే వారి అడ్రస్సులు తెలుసుకోవడం కత్తిమీద సాములా మారుతోందని నాయకులు అంటున్నారు. ఓటరు జాబితా ప్రకారం ఆయా ఇంటిలో పేరు ఉండి.. ఓటరు లేకపోతే అతని కోసం వివరాలు సేకరిస్తున్నారు. ఎక్కువగా కిరాయిదారుల విషయంలో ఓటరు దొరకడం కొంత కష్టంగా మారింది. కిరాయిదారులు తరచూ ఇళ్లు మారుతుండడంలో ఓటరు జాబితా ప్రకారం సూచించిన చిరునామాలో ఉండడం లేదు. దీంతో వారి కోసం కార్యకర్తలు ఇంటి యజమానులు, చుట్టుపక్కల వారి దగ్గర సమాచారం సేకరిస్తున్నారు. వారు ఎక్కడ ఉంటే అక్కడకు వెళ్లి వారిని కలుస్తున్నారు. పోలింగ్ రోజున తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతున్నారు. ఓటరు అన్వేషణలో బీజేపీ కొంచెం ముందుంది. గ్రేటర్‌లో నాలుగు లోక్‌సభ నియోజక వర్గాలుండగా, 24 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ బూత్‌లను విడదీసి.. ఒక్కొక్కరికీ రెండు లేదా మూడు పోలింగ్ బాధ్యతలు అప్పగిస్తున్నారు.

# దుండిగల్ ప్రాంతాలలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ర్యాలీ

### పార్లమెంట్ అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డిని గెలిపిద్దాం: కొలను హనుమంత రెడ్డి





**కుత్బుల్లాపూర్, మే 9 (నినాదం న్యూస్) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కి మద్దతుగా రాజీవ్ గాంధీనగర్ నుండి బాచుపల్లి చౌరస్తా మీదగా మల్లంపేట్, బౌరంపేట్ బస్ స్టాప్, గండిమైసమ్మ, గాగిల్లా పూర్, దుండిగల్, డి పోచంపల్లి, బహదురుపల్లి, దూలపల్లి, కొంపల్లి వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి, ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, ఎస్సీ, ఎస్టీసెల్ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నారీ న్యాయ సమ్మేళనాన్ని
# విజయవంతం చేయాలి
### సొంటి రెడ్డి చైతన్య పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 9 (నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మే10 నాడు కె.వి.ఆర్ కన్వెన్షన్ హాల్ కొంపల్లి లో ఉదయం 10.30 గంటలకు జరగ బోయేటటువంటి నారీ న్యాయ సమ్మేళనా నికి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కార్య కర్తలు భారీఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ మహిళా శక్తిని మన దేశానికి చాటి చెప్పాలని కుత్బుల్లాపూర్ "బి" బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య పున్నరెడ్డి సూచించారు.

## కాంగ్రెస్ జెండా ఎగరడం కాయం
### కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు భబిత



**అల్వాల్, మే 9 (నినాదం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నిక లలో మల్కాజ్గిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కురాలు భవిత అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశానుసారం అల్వాల్ డివిజన్ భాటియా బేకరీ శ్రీరామ్ నగర్. పరిసరాలు ప్రాంతా లలో బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహిం చారు.ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు గ్రహించారన్నారు. మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో రాజసింహారెడ్డి, ఎక్స్ కౌన్సిలర్ సూర్య కిరణ్, ఉదయ్, దేవేందర్, అశోక్, మధు, మహిళా నాయకులు కవిత, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో ఈటెల రాజేందర్
# మద్దతుగా ప్రచారం



**అల్వాల్, మే 9 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ అల్వాల్ 133 డివిజన్ పరిధి లో టెంపుల్ అల్వాల్, ప్రశాంత్ నగర్ తదితర ప్రాంతాలలో స్థానిక బిజెపి కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ మల్కాజ్గిరి ఎంపీ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ గౌడ్ ,బేబీ, అరవింద్ రెడ్డి, శరన్, వినీత్, గణేష్, అంజి ,సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి పట్టం కడదాం
### ఈటెల రాజేందర్‌ను గెలిపిద్దాం.: కార్పొరేటర్ రావుల శేషగిరి




**కుత్బుల్లాపూర్, మే 9 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి పట్టం కట్టి అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దామని గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి ఓటర్లను అభ్యర్థించారు. గజల్ రామారావు డివిజన్ మిథిలానగర్‌లో బిజెపి ఆధ్వర్యంలో చేప ట్టిన గడప గడపకూ బీజేపీ ప్రచారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విస్తృ తంగా ప్రచారం నిర్వహించారు. మే 13న



జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో దేశ అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలను అభివృద్ధిని అవగాహన చేసుకుని బిజెపికి ఓటు వేసి గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోభాజపా నాయకులు కిరణ్, మణి, శశి, శ్రీధర్, చారి, స్థానిక నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ రావుల శేషగిరి చేసిన ప్రచా రానికి నిత్యాన్నగర్వా సులు, మిథిలానార్ కమిటీ సభ్యులు నుంచి బీజేపీకి పూర్తి మద్దత్తు తెలియజేశారు.

# మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యం





**కుత్బుల్లాపూర్, మే 9 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్‌లో నిజాంపేట్‌లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు రంగరాయ ప్రసాద్, 8వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మేకల మధు సూదన్‌తో కలిసి ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు.శ్రీ బాలాజీ టవర్స్‌లో ఇం టింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కా జ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని బిఆర్ఎస్ పార్టీ పట్ల మన నాయకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని కాంగ్రెస్ వైఫల్యాలను, 420 హామీలతో ప్రజలను వంచించిన విషయాలను వారికి అర్థమయ్యేలా వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమార్ రెడ్డి, నాయకులు శివ, యువ నాయకులు ఆనంద్ రెడ్డి,నాయకులు శివ యువకులు ప్రవీణ్, చరణ్, ఉమా శంకర్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి
### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**మల్కాజిగిరి, మే 9(నినాదం న్యూస్):** వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంచార్జి కే చెన్నారెడ్డి ఓటర్లను కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ఇంచార్జి కే చెన్నారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ, భరణి కాలనీ, నేరేడ్ మెట్ పలు ఏరియాలలో సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా గడపగడపకు తిరుగుతూ, కరపత్రాలను పంపిణీ చేస్తూ, విస్తృత ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటు వేసి, సునీత మహేందర్ రెడ్డి ని గెలిపిం చుకుంటే, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో రానున్న కాలంలో మల్కాజిగిరి ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, చాకో, మురళి బాబు, రాజేష్, ప్రవీణ్, జాన్సన్, కృష్ణ, కోటేశ్వరి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు..

## మోడల్ పోలింగ్ స్టేషన్ పరిశీలన



**అల్వాల్, మే 9 (నినాదం న్యూస్):** అల్వాల్ మున్సిపల్ పరిధిలోని మచ్చ బొల్లారంలోని మోడల్ పోలింగ్ స్టేషన్ ను గురువారం ఎలక్షన్స్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్ పరిశీలించారు. ఆయనతోపాటు అల్వాల్ సిఐ రాహుల్ దేవ్, ఎస్సై అంబికా గౌడ్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, జిహెచ్ఎంసి సూపర్డెంట్ స్వామి, సాయి, శివ, బి ఎల్ ఓ లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వడ్ల నందు ఆధ్వర్యంలో
# బిజెపిలో చేరిన సర్పంచ్ ఎంపీటీసీ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 9 (నినాదం న్యూస్):** వికారాబాద్ నియోజక వర్గంలో అధికార ప్రతిపక్ష పార్టీలలో నుండి బిజెపిలోకి చేరికలు వికారాబాద్ నియోజక వర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు ఆధ్వర్యంలో బిజెపిలో చేరుతున్న కాంగ్రెస్ బిఆం ఎస్ సర్పం చులు, ఎంపీటీసీలు కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరి గొట్టిముక్కుల ఎంపిటిసి గోపాల్, బిఆర్ ఎస్‌ను వీడి బిజెపిలో చేరిన నాసన్ పల్లి తాజా మాజి సర్పంచ్ పద్మానాగిరెడ్డి, వడ్ల నందు సమ క్షంలో జిన్నారం ఎంపీటీసీ బంద్యయ్య ఆధ్వర్యంలో కోట్ పల్లి మండల కేంద్రంలో ఎన్కెపల్లి గ్రామానికి చెందిన బంట్వారం పిఎసిఎస్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, వార్డ్ మెంబర్ మాన్యయ్య, సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షుడు నర్సింలు, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు మోనాచారి, యాదగిరి వారి అనుచరులు 30 మంది టిఆర్ఎస్ పార్టీ వీడి బిజెపిలో చేరారు, వికారాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ రోజురోజుకు పుంజుకుంటుందని బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి నియోజకవర్గము నుండి భారీ మెజార్టీ ఇచ్చి తీరుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి, పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సునీత మహేందర్ రెడ్డి గెలుపును కోరుతూ
# గడపగడపకు విస్తృత ప్రచారం
### నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాఘవన్



**మల్కాజిగిరి, మే 9 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలు పును కోరుతూ గురువా రం మల్కాజిగిరి పార్ల మెంట్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు నేరేడ్‌మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవన్ ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్‌లోని పలు ఏరి యాలలో ఇంటి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ, విస్తృత ప్రచార నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లో, ఐదు గ్యారం టీలను అమలు చేయడం జరిగిందని, పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలియజేస్తూ, ప్రజలను హస్తం గుర్తుపై ఓటు వేసి, సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంద్రూస్, గోవర్ధన్, దేవేందర్, ఆంథోనీ, శ్రీకాంత్, రామ్, జూగల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు
# తగు జాగ్రత్తలు తీసుకోవాలి
### వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 9 (నినాదం న్యూస్):** బుధవారం చేవెళ్ల ప్రాంతంలో ఉన్న బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలో చేవెళ్ల పార్లమెంటరీ లెక్కింపు కేంద్రంలో బుధ వారం ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా, ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్లా, పోలీస్ పరిశీలకులు కాలు రామ్ రావత్, పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, చేవెళ్ల పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి శశాంక, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. అనంతరం చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలు పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని చేవెళ్ల ప్రాంతంలోని బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, పరిగి, తాండూర్ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సి.నారాయ ణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను, సీలింగ్ గదులను, సీసీ కెమెరాల పనితీరును వారు నిశితంగా పరిశీలిం చారు. పరిగి, వికారాబాద్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపును బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలోని రెండవ అంత స్తులో అదేవిధంగా తాండూర్ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపును మూడవ అంత స్తులో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లేదారిని స్పష్టంగా తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సామా గ్రి ఎక్కువగా ఉన్నందున పైన ఉన్న అంతస్తులోకి సామాగ్రిని చేర్చవలసి ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని యువ కూలీలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచిం చారు. వివి ప్యాట్‌లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను పోలింగ్ కేంద్రాల వారిగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా అమర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. వాహనాల పార్కింగ్ నిమిత్తం స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు.కౌంటింగ్ కేంద్రాల సందర్శనలో పరిగి తహసీల్దార్ ఆనందరావు, చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, పరిశీలకుల లైసెన్ అధికారి శంకర్ నాయక్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జగదాంబ కెమికల్స్ కంపెనీపై
# జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ దాడి
### 21 వేల లీటర్ల రెక్టిఫైట్ స్పిరిట్ స్వాధీనం




**కుత్బుల్లాపూర్, మే 9 (నినాదం న్యూస్):** పేట్ బాషీరాబాద్ పియస్ పరిదిలోని దూలపల్లి పారిశ్రామిక వాడలోని జగదాంబ కెమికల్స్ అనే కంపెనీపై ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో దాడులు చేసి 105 బ్యారల్స్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 21వేల లీటర్ల రెక్టిఫైట్ స్పిరిట్‌ను పట్టుకున్నారు. ఈ కేసులో హనుమాన్ రామ్‌తో పాటు శ్రావణ్ కుమార్‌లను అరెస్ట్ చేసి 31 "ఎ" సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన స్పిరిట్ ను సీజ్ చేసినట్టు మీడియాకు తెలిపారు. పోలీసులు.. పట్టుకున్న రెక్టిఫైట్ స్పిరిట్ విలువ 2కోట్ల30లక్షల పైగా ఉంటుందన్నారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి తో పాటు డిప్యూటి కమీషనర్ దశరథ్,అసిస్టెంట్ కమీషనర్ కిషన్ లు అక్రమంగా నిల్వ ఉంచిన రెక్టిఫైట్ స్పిరిట్ నిలువ ఉంచిన జగదాంబ కెమికల్ కంపెనీని విజిట్ చేసి ఇద్దరు నిందితులను ఎంక్వైరీ చేసినట్టు ప్రొబిషన్ ఎక్సైజ్ డిసిపి దశరథ్ వివరించారు.

# విజ్ఞతతో ఆలోచిద్దాం.. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిద్దాం
### మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 9 (నినాదం న్యూస్):** గురువారం నాడు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మరియు మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ వికారాబాద్ జిల్లా BRS పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొండ బాలకృష్ణ రెడ్డి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన వికారాబాద్ పట్టణ మరియు మండల %దీ=ూ% పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నకాలంలో ప్రజా సంక్షేమం మీద ప్రత్యేక దృష్టి సారించారని అందుకోసం బిడ్డ పుట్టక ముందు నుండి మనిషి చనిపోయేదాకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.
వచ్చాక రాష్ట్రంలో కొత్త జిల్లాలని ఏర్పాటు చేసి ప్రతి జిల్లాకి ఒక సమికృత జిల్లా భవనాన్ని నిర్మించి ప్రజల ఇబ్బందులు తీర్చాడని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి జిల్లాలని రద్దు చేస్తామంటున్నా రని అన్నారు. జిల్లా రద్దు అయితే దానివల్ల జిల్లా ప్రజలు తమ తమ పనుల కోసం హైదరాబాద్ వరకు వెళ్లి రావాల్సిన గోస ఏర్పడుతుందన్నారు కాబట్టి మన జిల్లా రద్దు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో %వీూా% చంద్రకళ కమాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు కమాల్ రెడ్డి, కౌన్సిలర్లు రామస్వామి, అనంత్ రెడ్డి, గోపాల్, కిరణ్ పటేల్, ప్రవళిక కృష్ణ, కొండేటి కృష్ణ, కృష్ణ రెడ్డి, మేక పావని చంద్రశేఖర్ రెడ్డి, రాజ్యలక్ష్మి రమణ, సంతోష నర్సింలు మాజీ జిల్లా రైతు బంధు అధ్యక్షులు రామ్ రెడ్డి, %ూవీజ% మాజీ చైర్మన్ విజయ్ కుమార్, %ూాజూ% వైస్ చైర్మన్ పాండు, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి, కమాల్ రెడ్డి, దేవదాసు నాయకులు %దీ%. నర్సింలు, అశోక్, %=% మల్లేశం, సుభాన్ రెడ్డి, సురేష్ గౌడ్, మంచన్ పల్లి సురేష్, వేణు, రాజేందర్ గౌడ్, యూత్ అధ్యక్షులు గిరీష్ కొఠారి, సోషల్ మీడియా అధ్యక్షులు మల్లేష్, అనిల్ మరియు మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మతతత్వ పార్టీ బిజెపిని ఓడించాలి

- కృష్ణ మాదిగ వైఖరిని ఖండిస్తున్నాం
- రాజ్యాంగాన్ని ప్రసాదించిందే కాంగ్రెస్
- ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి
- కాంగ్రెస్ రాష్ట్ర నాయుకులు పిడమర్తి రవి, వక్కలగడ్డ సోవు చంద్రశేఖర్



**ఖమ్మం ప్రతినిధి మే 8 (నినాదం న్యూస్):** ఖమ్మం,మే9 మతోన్మాద పార్టీ బిజెపిని ఈ ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి, వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో గురు వారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రసాదించి బహుజ నులకు రిజర్వే షన్లు, హక్కులను కల్పించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలకు, బహుజనులకు హక్కుల్లేకుండా చేయాలని బిజెపి చూస్తోందన్నారు. మనువాద పార్టీ బిజెపికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు కృష్ణ మాదిగ మద్దతు ఇవ్వడాన్ని ఖండించారు. పదేళ్ళ కేంద్రంలో అధికారంలోకి ఉండి ఎస్‌సి వర్గీకరణ చేయకుండా కాలయాపన చేసిన బిజెపిని ఓడిం చాలన్నారు. మాదిగలకు సరైన ప్రాధాన్యత ఇస్తామని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఖమ్మం పార్లమెంట్‌లో మూడు లక్ష లకు పైగా మాదిగలు ఉన్నారన్నారు. గెలుపో టము లను ప్రభావితం చేసే స్థాయిలో మాదిగ జనాభా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లాలో మాదిగలకు రాజకీయంగా న్యాయం చేస్తామని సిఎం చెప్పారన్నారు. అందుకే ఈ పార్ల మెంట్ ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహా యం రఘురాంరెడ్డి కి ఓటు వేసి గెలిపించి పార్లమెంట్‌లో ఎస్‌సి వర్గీకరణ జరిగేందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. సమా వేశంలో మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షులు గద్ద యాదయ్య, మహాఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్తపాక నర్సింహారావు, మాదిగ జెఏసి రాష్ట్ర నాయకులు మోదుగు జోగారావు, తెలం గాణ దళిత బహుజన సమితి రాష్ట్ర కన్వీనర్ గజ్జెల్లి మల్లిఖార్జున్, మాదిగ విద్యార్థి ఓయూ జెఏసి ప్రెసిడెంట్ జోగు గణేష్, కాం గ్రెస్ మధిర నాయకులు బొబ్బిళ్లపాటి బాబూ రావు, తెలంగాణ మాదిగ విద్యార్థి జెఏసి రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, ఓయూ జెఏసి విద్యార్థి నాయకులు దేవరకొండ నరేష్, మాదిగ జెఏసి రాష్ట్ర నాయకులు మురళీ, ఖమ్మం పార్ల మెంట్ కన్వీనర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మతతత్వ బిజెపిని ఓడించండి



**ఇల్లందు,మే9 (నినాదం న్యూస్):** కార్మిక,రైతు,ఓ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల మధ్య చీలికలు చేస్తున్న మత తత్వ బిజెపిని ఓడించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి మోకాళ్ళ మురళి కృష్ణను గెలిపించాలని కొమరారం కార్యదర్శి మోతిలాల్ పిలుపునిచ్చా రు.గురువారం కొమరారంలో ఏర్పాటు చేసిన గ్రామ మీటింగ్ లో మండల నాయకులు బానోత్ సంతు,మూడు మాలు, జోగ కృష్ణ లతో మాట్లాడుతూ..మరోమారు కేంద్రంలో బీజేపీ అధికా రంలోకొస్తే భారత రాజ్యాంగం,రిజర్వేషన్ రద్దు చేస్తాం^న్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకి హక్కులు లేకుండా చేస్తారని, కనీస ధర కొరకు ఉద్యమం చేస్తే కాల్పులు చేసి రైతులని హత్య చేసారన్నారు.ముస్లీం మైనారిటీ,క్రిస్టియన్, దళితులపైన దాడులు చేస్తున్నారన్నారు.విప్లవ ఉద్యమం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మోకాళ్ళ మురళి క్రిష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపిం చాలని కోరారు.నాయకులు కుంజా నరసయ్య,ఇర్ప భద్రయ్య, వార్డ్ సభ్యులు కుంజా పాపయ్య,జీవన్, ధర్మయ్య,గుగులోత్ దేవా,బిచ్చ రాంచంద్,మూడ్ రాములు, హచ్చ, వెంకన్న,సక్రం, భద్రు,ఫకీరా,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు రామన్న ఇంటికి కాసాని జ్ఞానేశ్వర్



**పరిగి, మే 9 (నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామన్న మాదిగ కుటుంబ సభ్యు లను చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ పలుకరిం చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిగి నియోజకవర్గ పరిధిలోని గండీడ్ మండలం నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి వెళ్తున్న కాసాని జ్ఞానేశ్వర్ మార్గమ ధ్యంలో బొంపల్లిలో రామన్న ఇంటికి చేరి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలుకరించారు.ఇటీవల వివాహం జరిగిన రామన్న కుమారుడు-కోడలులను ఆశీర్వదించారు.నూతన దాం పత్య జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, మీ కుటుంబం పిల్ల పాపలతో కళకళలాడుతూ ఉండాలని, సమాజంలో మంచిపేరు ప్రతిష్టలు పొందుతు,భవిష్యత్తులో మంచిశిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. కార్యక్ర మంలో సునంద బుగ్గన్న యాదవ్,బొంపల్లి ఎంపిటిసి రాములు, పిరంపల్లి రాజు, సారా శ్రీనివాస్, అనేం నర్సింలు, శ్రీకాంత్ ముదిరాజ్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## ఈటలకు మద్దతుగా ప్రచారం



**అల్వాల్, మే 9 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ అల్వాల్ 133 డివిజన్ పరిధిలో టెంపుల్ అల్వాల్, ప్రశాంత్ నగర తదితర ప్రాంతాలలో స్థానిక బిజెపి కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ మల్కాజిగిరి ఎంపీ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ గౌడ్ ,బేబీ, అరవింద్ రెడ్డి, శరన్, వినీత్, గణేష్, అంజి ,సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గంలో వేడెక్కిన ఎన్నికల ప్రచారం



**మణుగూరు మే 9( నినాదం న్యూస్) :** పార్లమెంట్ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది పినపాక నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం ఓరేత్తిపో తుంది. ఉదయం 6 గంటల నుంచి పల్లెల్లో పట్టణాల్లో ప్రధాన రహదారులుగా మైకులతో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీ బి ఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీలు రంగంలోకి దిగి ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. సిపి ఐ సిపిఎం తెలుగుదేశం పార్టీలు ప్రచా రంలో దూసుకుపోతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తు న్నారు. టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో ప్రచారం లో దూసుకుపోతున్నారు అభివృద్ధిని చూసి ఓటేయండి మాటలు చూసి ఓటు కాదంటూ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అశ్వాపురం మండలంలో కూలీల దగ్గర ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ ఓటేయాలని ఈ ప్రాంత అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కాగా మీరు చేస్తున్న ఈజీఎస్ పనులు కాంగ్రెస్ బిక్ష అని గుర్తుంచుకోవాలని కూలీలను అభ్యర్థిస్తున్నారు. అలాగే కరకగూడెం మండలంలో పోలిబోయిన శ్రీవాణి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ముమ్మరం గా ప్రచారం నిర్వహిస్తున్నారు. గత ప్రభు త్వంలో పల్లె ప్రాంతాల్లో సరైన రహదా రులు లేవని దీంతో ప్రజలు చాలా ఇబ్బం దులు పడుతున్నారని రైతుల రుణమాఫీ దళిత బంధు అన్ని విషయాల్లో తీవ్రంగా మోసం చేసిందని అందుకే కాంగ్రెస్ పార్టీ ఓటేసి గెలిపించాలని ఆమె అభ్యర్థిస్తున్నా రు. అలాగే మణుగూరు మండలంలో శివలింగాపురం పాత మణుగూరు పగి డేరు రామాంజరం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

## 10 సీట్లు గెలిపించండి..
# 6 నెలల్లో కేసీఆర్ చక్రం తిప్పుతారు

**పరిశ్రమలు తరలిపోతున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**





**అల్వాల్, మే 9 (నినాదం న్యూస్) :** తెలంగాణకు వచ్చిన పెద్ద పెద్ద పరిశ్రమలు నేడు చెన్నైకి గుజరాత్‌కు తరలివెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం అల్వాల్ సర్కిల్‌లోని విబిఆర్ గార్డెన్‌లో మల్కాజ్గిరి నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ విభాగం నిర్వహించిన కార్యక్రమంకి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీమంత్రి కేటీఆర్.మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కేటీఆర్‌దే అన్నారు.కేటీఆర్ మాట్లాడుతూ 10 నుండి 12 ఎంపీస్థానాలు గెలిపిస్తే 6నెలలు కెసిఆర్ చక్రం తిప్పుతారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేట ఆర్ సంచనల వ్యాఖ్యలు చేశారు.గురువారం మల్కాజిగిరి బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మీరెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ ,సునీత యాదవ్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన ఆరు పథకాలు ఏమైనాట్లు అన్ని పశ్నించారు. మహిళలు తన్నుకునేలా చేసినారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి అరచేతిలో వైకుంఠం చూపించి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.లక్షన్నర మంది పెళ్లిళ్లు చేసుకున్నారని లక్షన్నర తులం బంగారం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు బాకీ ఉన్నారన్నారు. 2014బడేమియా 2023లో చోటే ప్రజలను మోసం చేశారన్నారు. 2014లో బడేమియా కంటే రేవంత్‌రెడ్డి కంటే ఎక్కువ కథలుచెప్పారని ఎక్సావిశేషాలువెంటనే జనాధన్ ఖాతాలు తెచ్చుకో వాలని జన్ ధన్ ఖాతాలో ఖాతాలో 15 లక్షలు వేస్తామని చెప్పిన మోడీ ఎవరికన్నా డబ్బులు వేశా రని ప్రశ్నించారు.ఉద్యమ సమ యంలో 5ఎంపి స్థానాలు గెలిస్తే కేంద్రం మెడల్ వంచి రాష్ట్రం తీసుకువచ్చిన ఘనత కెసిఆర్ దక్కుతుందన్నారు. మోడీ పదేళ్ల హయాంలో అదాని.అంబానీలు తప్ప ఎవరు బాగుపడలేదన్నారు. మే13న ఓటమ ఆయుధంతో ఒక్కదెబ్బకు బిజెపి, కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాం.గ్రెస్ వైఫల్యా లను ఎండగట్టారు రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని యువకులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల అంజయ్య, శ్రీధర్ గౌడ్, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, బద్ధం పరశురామరెడ్డి మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి( లడ్డు, )మల్లేష్ గౌడ్,వివిఎన్ రాజు, రాపర్తి చంద్రశేఖర్, శరణ్ గిరి. పాల్గొన్నారు.

## ప్రజాపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం: కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



**మల్కాజిగిరి, మే 9(నినాదం న్యూస్):** ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఈస్ట్ ఆనంద్ బాబు డివిజన్ పరిధిలోని దుర్గ నగర్ దొడ్లబస్తి, ప్రశాంత్ నగర్ ఏరియాలలో గురువారం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ఈస్ట్ ఆనంద్ బాగ్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరుగుతూ, కరపత్రా లను పంపిణి చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేసి, సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, సిఎల్ యాదగిరి, ఉమేష్ సింగ్, సత్యమూర్తి, మోహిన్, గద్వాల్ జ్యోతి, పద్మ, జలంధర్ రెడ్డి, వెంకు, బ్రహ్మ చారి, బ్రహ్మయ్య, నహీం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుల్లా బయ్యారం చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎన్నికల అధికారి



**మణుగూరు మే 9( నినాదం న్యూస్) :** పినపాక నియోజకవర్గం లో ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఎన్నికల చెక్‌పోస్ట్ ను గురువారం పార్లమెంటు ఎన్నికల అధికారి రామ్ గోపాల్ వర్మ ఐఆర్ఎస్ తనిఖీ చేశారు. అలాగే మణుగూరు చెక్ పోస్ట్ ను అశ్వాపురం మండలం మొండికుంట చెక్‌పోస్ట్ ను వర్మ తనిఖీ చేశారు. ఎక్కడ కూడా ఇటువంటి ఫిర్యాదులు రాకపోవడంతో అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ ఐదు రోజులు వ్యాధిలోనే ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు భారీగా డబ్బు మద్యం బంగారం తరలించే అవకాశాలు ఉన్నాయని చెక్ పోస్ట్ అధికారులకి అప్రమత్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా అపరిచితు లు గాని నిషేధిత ఆయుధాలుగాని డబ్బు మద్యం బంగారం లాంటి సరఫరా కాకుండా గట్టిగా ఏర్పాటు చేయాలని ఆయన చెక్‌పోస్ట్ అధికారులకు, పోలీసు అధికారులకు సూచిం చారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుం టామని దానికి అనుగుణంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. అలాగే పోలింగ్ బూతులను వాటి భద్రత ఏర్పాట్లను పోలీసు ఉన్నతాధికారు లకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. పోలింగ్ బూతులు వద్ద పార్టీ కార్యకర్తలు గాని ప్రజలు గాని 100 మీటర్లు దూరంలో ఉండాలని ఈ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతా లు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ బూతులు ఎలక్షన్స్ ప్రశాంతంగా నిర్వహించేందుకు భద్రతను కట్టుదిట్టు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రతి బూతు వద్ద అబ్జర్వ్ అధికారి ఉంటారని ఈవీఎంలు ప్రాబ్లమ్స్ వచ్చిన మరే ఇతర ప్రాబ్లమ్స్ వచ్చిన బూతులనే వద్ద ప్రత్యేక అధికారులతో సంప్రదింపులు చేయాలని ఆయన సూచించారు. ఈ నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఎన్నికల్లో అవాంతరాలు ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులకు పోలీసు అధికారులకు సూచించారు. ఎన్నిక అనంతరం బ్యాలెట్ బాక్స్ లు తరలింపు పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్ట్రాంగ్ రూము వద్దకు ప్రత్యేక బలగాలతో తరలించాలని ఆయన సూచించారు. పోలింగ్ బూతులు వద్ద అక్రమాలకు పాలు పడేవారు దౌర్జన్యాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేశామని అటువంటి వ్యక్తులను చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఎన్నికల అధికారులు స్పెషల్ ఆఫీసర్స్ ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ గూటికి కందాళ రైట్ హ్యాండ్

- బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన రాజుపేట ఎంపీటీసీ
- కండువా కప్పి స్వాగతం పలికిన పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి, మే 8 ( నినాదం న్యూస్):** పాలేరు నియోజక^వర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి కూసుమంచి మండలంలో బిగ్ షాక్ తగిలింది. ఆయన రైట్ హ్యాండ్ గా ఉన్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు, రాజుపేట నివాసి, రాజుపేట ఎంపీటీసీ మోదుగు వీరభద్రం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవలే మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్య అనుచరులైనా ఎంపీపీ బానోతు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మారెడ్డి, ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరగ , గురువారం ఎంపీటీసీతో పాటు ఉప సర్పంచ్ కూడా పార్టీలో చేరడంతో కూసుమంచి మండలంలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్ తగిలింది. కూసుమంచి మండలంలోని పెరిక సింగారం రాజుపేట రాజుపేట బజార్ ఎంపీటీసీ సభ్యులు రాజుపేట గ్రామ ఉపసర్పంచ్ ఉప్పల వీరభద్రం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్,సి డి సి మాజీ చైర్మన్ జూకూరు గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, బజ్జూరు వెంకటరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## నా గెలుపు ముదిరాజుల అభివృద్ధికి మలుపు

**ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ, వద్దిరాజు రవిచంద్ర**



**ఖమ్మం ప్రతినిధి మే 9 నినాదం న్యూస్):** .తనను గెలిపించి, పార్లమెంట్‌కు పం పిస్తే ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మంలోని కోణార్క్ హెూటల్‌లో కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత ఆధ్వ ర్యంలో ముదిరాజులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో నామ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. తనకు ముదిరాజులతో బీసీ సోదరులతో మంచి అనుబంధం ఉందని చెప్పారు. తాను గెలిచిన తర్వాత వారి సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని చెప్పారు. కేసీఆర్ బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, జిల్లాకు చెందిన బీసీ వద్దిరాజు రవిచంద్రను రెండోసారి రాజ్యసభకు పంపించిన ఘనత కేసీఆర్‌ది అన్నారు.సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , ఎమ్మెల్సీ తాతా మధు , ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్ కిషోర్ బాబు, పిట్టల నాగేశ్వరరావు, ఇతర ప్రముఖులు , కులం నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు శీతల పానియాలు



**పెనుబల్లి మే 9 (నినాదం న్యూస్)** ఉపాధి హామీ కూలీలకు బిఆర్ఎస్ నాయకులు శీతల పానీయాలు పంపిణీ చేశారు. నిరంతరం గ్రామ అభివృద్దే ద్వేయంగా పనిచేసే నాయకుడి వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండుటెండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు కొంత మేరకు ఉపశమనం కలిగించే అవకాశం దక్కుతున్న సదుద్దేశంతో....రామచంద్ర రావు బంజర్ స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యలమర్తి శ్రీనివాసరావు, లలిత ల 40వ పెళ్లిరోజు సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు యాలమర్తి శ్రీనివాసరావు చేతులమీదుగా కూలీలకు పంపిణీ చేశారు.ఆయనతో పాటు కార్యకర్తలు, అనుచరులు కలసి సుమారు 300 మంది ఉపాధి హామీ కూలీలకు శీతల పానీయాలు ,బిస్కెట్లను అందజేసినారు. ఈ కార్యక్రమంలో యలమర్తి రాంబాబు,తడిక మళ్ల జైరావు,మరకాల వెంకీ,వాసం వంశీ,మరకాల రాంబాబు ,పరిగడుపు రాములు, గార్లపాటి పిచ్చయ్య,చిన్నం ఆదినారాయణ, సింగిశాల నాగయ్య, కాంతారావు , తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ భారీ ర్యాలీ



**అల్వాల్, మే 9 (నినాదం న్యూస్):** రాగిడి లక్ష్మారెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని పాదయాత్ర నిర్వహించారు మచ్చ బొల్లారం డివిజన్లోని ఏడు గుళ్ళు నుండి ప్రారంభమైన పాదయాత్ర కొనసాగు తుందని తెలిపారు ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి శ్రీధర్ గౌడ్ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి సబిత అనిల్ కిషోర్ స్థానిక నాయకులు అనిల్ కిషోర్ గౌడ్ డోలి రమేష్ మల్లేష్ గౌడ్ ఢిల్లీ పరమేష్ శ్రీనివాస్ లక్ష్మణ్ యాదవ్ శోభన్ బాబు రమేష్ యాదగిరి గౌడ్ సరిత రమేష్ సులోచన శ్రీనివాస్ హరిత ముదిరాజ్ వర్ష సుభాషిని శ్రీమతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హస్తాన్ని వీడి కమలం గూటికి..



**కోడంగల్ మే 9 (నినాదం న్యూస్):** కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని నాజుఖాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 మంది కార్యకర్తలు కమలం గూటికి చేరారు. ఈసందర్భం గా దుద్యాల మండల బాజపా ఇన్చార్జీ అశోక్, మండ లాధ్యక్షుడు రాములు వారికి కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహబూబ్ నగర్ లోక్ సభ అభ్యర్థి గా డికె అరుణ ను భారీమెజార్టీతో గెలిపించడం కోసం తాము కాంగ్రెస్ ను వీడి కమలం గూటికి చేరుకున్నట్లు వారు తెలిపారు.ఈకార్యక్రమంలో వెంకటేష్, రాజు, ప్రేమ్ కుమార్, మహేష్, కనకప్ప, సాయిలు, చిన్న బాలరాజు, కృష్ణయ్య, కిషన్ శ్రీనివాస్ తదితరులు పార్టీ లో చేరిన వారి లో ఉన్నారు

# మానుకోటలో మాలోత్ కవితను గెలిపించండి

- ప్రజల పక్షాన పోరాడే మానుకోట బిడ్డ
- ఆబద్దాల కోరు కాంగ్రెస్ ప్రభుత్వం
- రెండు లక్షల రుణమాఫీ జాడే లేదు
- డోర్నకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రెడ్యానాయక్

**డోర్నకల్, మే 9 (నినాదం న్యూస్)**
మానుకోట గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడుతుందని మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్ విశ్వాసం వ్యక్తం చేశారు.మహబూబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపును ఆకాంక్షిస్తూ మరిపెడ మండలంలోని బాల్ని ధర్మారం,లచ్చ తండా,ఏడ్చుర్ల,తండా ధర్మారం,భూక్యా తండా,జరుపుల తండా,బీచ్ రాజ్ పల్లి,లునవత్ తండా,వీరరం,దుబ్బా తండా,ఎల్లారి గూడెం,అబాయ్య పాలెం,గాలివరీ గూడెం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ తిరుగుతూ విత్రుత ప్రచారం నిర్వహించారు.రాబోవు ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని



మాలోతు కవిత గెలుపు కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ మాజీ సీఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, సాగునీరు,తాగునీరు,పంట పెట్టుబడికి ఆర్థిక సహాయం,పండిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసేదన్నారు.ఆడబిడ్డ పెండ్లి అయితే లక్ష రూపాయల కళ్యాణ లక్ష్మి అందజేశారు అన్నారు.కానీ కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచిందని ఆరోపించారు. కేవలం ఉచిత బస్సు పథకం తప్ప అన్ని హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాక రాష్ట్రంలో కరువును సృష్టించిందని మండిపడ్డారు.గత పదేళ్లుగా రాష్ట్రం మాజీ సీఎం కెసిఆర్ పాలనలో సుభిక్షంగా ఉందని,నేడు కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మానుకోట ఎంపీగా కవిత ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు.మచ్చలేని నేతగా ఉన్న ఎంపీ కవితను మరోమారు గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.మరో మారు కవితని గెలిపిస్తే ప్రశ్నించే గొంతుకై స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఎంపీపీ అరుణ రాంబాబు,జడ్పీటీసీ శారదా రవీందర్,రామడుగు అచ్చుతరావు,కుడితి మహేందర్ రెడ్డి,తేజావత్ రవీందర్,గుగులోతు వెంకన్న,జరుపుల కాలు నాయక్,మరిపెడ పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీను,అజ్మీరా రెడ్డి,గంధసిరి కృష్ణ,మాజీ సర్పంచ్ బిక్కు నాయక్,రమేష్ నాయక్, వీరమాలు,సేవ్య నాయక్,ఎంపీటీసీ జ్యోతిరామ్మూర్తి నాయక్,ప్రభాకర్,శ్రీను,నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి,వేంకన్నా,ఎంపీటీసీ జిక్కి నారాయణ నాయక్,మాజీ సర్పంచ్ పద్మ హరి నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం



**కోదాడ, మే 9 (నినాదం న్యూస్)**
నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డి గెలుపు కోరుతూ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ ఆధ్వర్యంలో గురువారం కోదాడ పురపాలక సంఘం పరిధిలోని రెండో వార్డు లో మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి ఆదేశాల మేరకు గడప,గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. రఘువీర్ రెడ్డి గెలుపు తో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దేశం లోనే భారీ మెజారిటీతో రఘువీర్ రెడ్డిని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ముస్తఫా, మౌలాలి,సైది బాబు,లచ్చులు తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న స్మశాన వాటిక స్థలం

- చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతిపత్రం



**కోదాడ, మే 9 (నినాదం న్యూస్)**
తరతరాలుగా ఎస్సీ కులస్తుల అనంతగిరి మండలం కేంద్రంలోని గోవింద కుంటను స్మశాన వాటికగా వినియోగించుకుంటున్నామని, కానీ ప్రస్తుతం స్మశాన వాటిక స్థలం లో మట్టి తవ్వకాల వల్ల కనుమరుగయ్య ప్రమాదం ఏర్పడిందని ఈ మేరకు తక్షణమే చర్యలు తీసుకోవాలని గురువారం మండల కేంద్రానికి చెందిన ఎస్సీ కాలనీవాసులు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఉపాధి హామీ పథకం నిమిత్తం, ఇతరులు అక్రమంగా మట్టిని తవ్వుతున్నారని, ఎలాంటి తవ్వకాలు లేకుండా స్మశాన వాటికను పరిరక్షించాలని కోరారు.

## సివిల్ సర్వీస్ ఫలితాల్లో మెరిసిన బీట్ ఆఫీసర్ తనయుడు

**డోర్నకల్, మే 9 (నినాదం న్యూస్)**



మరిపెడ మండలంలో అటవీ శాఖలో బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న పోరిక సూరిదాస్ తనయుడు పోరిక లవకుమార్ సివిల్ సర్వీస్ ఫలితాలలో ఇండియన్ ఫారెస్ట్ లో ఉన్నంత ఉద్యోగం సాధించారు.వారికీ బోడ వినోద్ నాయక్,బోడ అఖిల్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు.తండ్రి చిన్న స్థాయి ఉద్యోగం చేస్తున్న డిపార్ట్మెంట్ లో తనయుడు ఉన్నంత ఉద్యోగం సాధించడం గర్వకారణం.

# మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తారు

- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, మే 9 (నినాదం న్యూస్)**
మూడవసారి మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తారని, మోడీ ఒడిపోతేనే దేశానికి రక్ష ఉంటుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ ఆస్తులను సంపదను దోచుకున్నారని బడా బాబులకు దోచి పెడుతున్నాడని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి మత విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని మోడీ చూస్తున్నాడని ఆరోపించారు. మూడోసారి మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తాడని, దేశ పరిరక్షణ కోసం బిజెపి మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా బిజెపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని మూడు విడతల పోలింగ్లో బిజెపికి సీటు తగ్గుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారని చెప్పారు. బిజెపి ఓడిపోతుందని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు ఇండియా కూటమికి ప్రజల ఆదరణ పెరుగుతుందని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి పార్లమెంటుకు పంపాలన్నారు. కమ్యూనిస్టు కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ఇండియా కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. దేశంలోని



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరచాలన్నారు. ఈనెల 11న అన్ని మండల కేంద్రాలలో రఘువీర్ రెడ్డి గెలుపు కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహి%శీ%చాలని కోరారు. 19న సుందరయ్య వర్ధంతి ఉందని దానిని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, గాదె పద్మ, వినోద్ నాయక్, తిరుపతి రామ్మూర్తి, వరలక్ష్మి, పరుశురాములు, ఎండి అంజద్, పాదూరి శశిధర్రెడ్డి, నాయకులు ఉర్మిల, పిల్లుట్ల సైదులు, రొండి శ్రీనివాస్, పి.గోవర్ధన, సత్యనారాయణ రావు, పాల్వాయి రాంరెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

- ప్రజల పక్షాన పోరాడే నాయకురాలు మాలోత్ కవిత
- మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్

**డోర్నకల్, మే 9 (నినాదం న్యూస్)**
కురవి మండలం లింగ్య తండా (బి )గ్రామ పంచాయతీలో మహబూబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపును ఆకాంక్షిస్తూ మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ తండాలో ఇంటింటి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ మారుమూల గ్రామపంచాయతీలో ఏ ప్రభుత్వంలో కూడా జరగని అభివృద్ధి పనులను టిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్,మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హయాంలో జరిగిందని,ఎంపీ నిధుల నుండి ప్రత్యేకంగా లింగ్య తండా గ్రామపంచాయతీకి సోలార్ లైట్లు, ఇంటర్నెట్ సౌకర్యం,సీసీ రోడ్ల వేసుకోవడం జరిగిందన్నారు.అమలు కానీ ఆరు గ్యారెంటీలతో సంబంధ వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ ఎన్నికల్లో ఓటు వేయకుండా బుద్ధి



చెప్పాలన్నారు.ప్రశ్నించే గొంతుక ఎల్లప్పుడూ ప్రజల కోసం పోరాడే నాయకురాలు మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. 13వ తారీఖున తండాలోని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం నాయకుల మాయమాటలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దని,ప్రజల పక్షాన పోరాడే నాయకురాలు మాలోత్ కవిత కు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## మాదిగల ఆత్మగౌరవం మందకృష్ణ

**మల్హర్ రావు, మే 9 (నినాదం న్యూస్)**
మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు మెప్పుకోసం ఆయన అనుచరుడు అజ్మీర జంపయ్య మాదిగ జాతి కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్న, మాదిగల ఆత్మగౌరవం మందకృష్ణ మాదిగ పై దుష్ప్రచారం చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఎమ్మార్పీఎస్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కేసారం నరేష్ తెలిపారు. మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటంతో వర్గీకరణ జరిగితే మాదిగ జాతికి 1000 సంవత్సరాల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, అలాంటి నాయకున్ని మరియు మాదిగ జాతిని కించపరిచే విధంగా మాట్లాడడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా మాదిగల పైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వుడు స్థానాలు మూడు వరంగల్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, స్థానాలలో ఒక్క





మాదిగ జాతి నాయకునికి కూడా కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఇవ్వలేదు ఇవ్వకుండా మోసం చేసింది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంథని సమ్మయ్య మాదిగ , ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఇందారపు సిద్దు మాదిగ, కుమార మాదిగ శేషి, అరుణ్, అభి, హేమంతు తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**వరంగల్ జిల్లా ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసమై 44, 45 డివిజన్లు కలిపి రామాలయం గుడి, రాంపేట గ్రామంలోని సెంటర్ వద్ద వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు అధ్యక్షతన గురువారం నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ రియాజ్ పాల్గొని ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ దళిత మహిళగా, ఒక డాక్టర్ గా సమాజ సేవకురాలిగా, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్క ర్ స్ఫూర్తితో మన ముందుకు ఎన్నికల బరిలో నిలిచిన వ్యక్తి డాక్టర్ కడియం కావ్య. వరంగల్ సమస్యల మీద పార్లమెంట్ లో మన గొంతుకై, మన ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి, నిత్యం మనకు అందుబాటులో ఉంటూ మన కుటుంబ



సభ్యురాలుగా కడియం ఫౌండేషన్ ద్వారా, మీరందరూ ఆదరించి అభిమానించి ఆశీర్వదిస్తే ఎంపీగా సేవ చేసేందుకు మన ముందుకు వస్తున్న అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే మన హక్కులకు, మనకు రావాల్సిన నిధుల గురించి, కొట్లాడి తీసుకొని వస్తుందని, అలాగే మన ప్రాంత అభివృద్ధికి కూడా తోడ్పాటు చేస్తుందని, ప్రతి ఒక్కరు ఈనెల 13వ తారీఖున జరిగే ఎలక్షన్లో రెండో నెంబర్ చేతి గుర్తుకు ఓటు వేసి డాక్టర్ కడియం కావ్య ని భారీ మెజార్టీతో గెలిపించాలని, మిమ్మల్ని అందరిని కోరుతున్నాను. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అమలు చేయబోతున్న పథకాలకు ఆకర్షితులై గురువారం ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య సమక్షంలో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరినారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, 44వ, 45వ డివిజన్ అధ్యక్షులు, డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరంగల్ జాన్‌పాకలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 16వ డివిజన్ జాన్‌పాకలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోసం జాన్ పాక బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ మతతత్వ పార్టీ బి జె పి పార్టీకి, 420 స్కీమ్స్ తో బోగస్ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు చేసినట్లయితే హామీలు అమలు చేయకపోయినా, మాకు జనాలు ఓట్లు వేశారు కనుక ఇచ్చిన హామీలు అమలు చేయకపోయిన మమ్మల్ని అడిగి వారు లేరంటారని, బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించినట్లైతే ఇచ్చిన హామీలను ముక్కుపిండి అమలు చేయించే బాధ్యత బి ఆర్ ఎస్ పార్టీ తీసుకుంటుందని, పార్లమెంట్ లో మన గొంతు వినిపించాలంటే మన పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మారపల్లీ సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఎప్పుడు అండగా ఉంటా...

- తెలంగాణ ఉద్యమంలో రాయపూడి పాత్ర కీలకమైనది
- ఉద్యమ నేత పార్టీలోకి రావడం శుభ పరిణామం...





**కోదాడ, మే 9 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమకారుడి కి అండగా ఉంటానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు అన్నారు .తెలంగాణ ముఖద్వారమైన కోదాడలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పనిచేసిన ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ దంపతులు పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కోదాడలో ఉద్యమం చేసిన ఉద్యమకారులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని అన్నారు. కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని మరల తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె అన్నారు. తెలంగాణ ఉద్యమంలో రాయపూడి వెంకటనారాయణ పాత్ర కీలకమైనదని, వారు పార్టీలోకి రావడం శుభ పరిణామన్నారు. జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు రాయపూడి దంపతులు బహుకరించారు.

## ఈవీఎం ప్యాడ్‌లతో ఇంటింటి ప్రచారం

**పరకాల, మే 9 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ కేంద్రంలోని 37 45 బూత్ శ్రీనివాస కాలనీ మమతా నగర్ మూడో విడత ప్రచారంలో భాగంగా వరంగల్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ కమలం పువ్వ గుర్తుకు ఓటేసి గెలిపించాలని మోడీ సంక్షేమ పథకాలను



వివరిస్తూ ఈవీఎం ప్యాడ్ లోని ఆరూరి రమేష్ ఒకటవ నెంబర్ బటర్ నొక్కి చూపుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణాచారి మాజీ వార్డు సభ్యులు బిజెపి నాయకులు ధర్నా నారాయణ దాసు పరకాల పట్టణ ఉపాధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జ్ సంఘ పురుషోత్తం హనుమకొండ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాంబాబు 36 బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్ 37 అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు 45 బూత్ అధ్యక్షులు సంఘ నరేష్ బూర వెంకటేశ్వర్లు వేముల అశోక్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

**కోదాడ, మే 9 (నినాదం న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. పట్టణంలోని 34వ వార్డు నుండి మాజీ ఎంపీటీసీ కాసర్ల సత్యవతి తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు.ఈ సందర్భంగా కాసర్ల సత్యవతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మాకు కన్నతల్లి లాంటిది మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామంటే సొంత గూటిలో చేరుతునట్లే ఉందన్నారు..రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కేవిఎన్ ప్రసాద్,పంది తిరుపతయ్య, పాశం శ్రీనివాసరావు, గంధం యాదగిరి, కాంపాటి పుల్లయ్య భారీగా సత్యవతి వర్గం నాయకులు పాల్గొన్నారు.

## ఏకలవ్య గురుకులాల్లో ఇంటర్ అడ్మిషన్లు

- ఈ నెల 21 వరకు చివరి గడువు

**నిజామాబాద్ ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని గాంధారి (బాలుర), ఇందల్వాయి (బాలికలు) ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ లో మిగిలిన ఖాళీ సీట్ల అడ్మిషన్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు ఆ సంస్థ ప్రాంతీయ సమన్వయ అధికారి టి.సంపత్ కుమార్, నోడల్ ప్రిన్సిపాల్ సోమ్లా నాయక్, ఇందల్వాయి ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 వరకు గిరిజన విద్యార్థులు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. 2023-24 విద్యా సంవత్సరంలో సీబీఎస్ఈ లేదా స్టేట్ సిలబస్ లో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన గిరిజన విద్యార్థులు సంబంధిత పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఇందల్వాయి కళాశాలలో బాలికలు, గాంధారి కళాశాలలో బాలురు దరఖాస్తులు ఇవ్వాలని పేర్కొన్నారు. ఎంపీసీ, బీపీసీ, సీఈసీ గ్రూప్ లలో ప్రథమ సంవత్సరంలో మాత్రమే ప్రవేశాలు ఉన్నాయన్నారు. సీట్ల కేటాయింపు పూర్తి మెరిట్ ఆధారంగా మాత్రమే ఉంటుందన్నారు. ఇందల్వాయి కళాశాల వివరాల కోసం ఈ క్రింది నెంబర్ కు 85019 13274సంప్రదించాలని సూచించారు.

## వరంగల్ ఎంపీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌కు ప్రచారం



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
తెలంగాణ ప్రాంత ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఒకసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తుందని, 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి అన్నారు. 40 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూజారి విజయ ఆధ్వర్యంలో డివిజన్లోని ఓటర్ల ఇండ్లలోకి వెళ్లి మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంత ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాల అమలు తీరును బేరీజు వేసుకోవాలన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలపై ప్రజలు విరక్తి చెంది బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ ని గెలిపించడానికి ఓటు ద్వారా ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. బి ఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ, కార్యదర్శి వనం కుమార్, నాయకులు కోరే కృష్ణ, అంకం దేవానంద్, మరుపల్ల గౌతమ్, సాదుల రంజిత్, పోలపాక రాజన్ బాబు, కళ్యాణ వెంకటేశ్వర్లు, గజ్జి సాంబయ్య, శక్తి మోహన్, కుండే రాజు, గోనె మధు, పోలె పాక మల్లేశం, ఎండి వహీదా, కొలుపుల చంద్రకళ, ఆవునూరు సునీత, చీర రమేష్, కుందె క్రాంతి, చింతపట్ల ప్రశాంత్, పాల రంజిత్, మంద నవీన్, వేల్పుగొండ నర్సింగం, మంద బాబు, వేల్పుగొండ రంజిత్, నరిగె సదానందం, సామల బాబు, మాటేటిసారయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

**చౌటుప్పల్, మే 9 (నినాదం న్యూస్)**



చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామంలో బిజెపి నాయకులు గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. బిజెపికి ఓటు వేసి భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కోశాధికారి రాదారపు సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి లగ్గోని పాండు, బూత్ అధ్యక్షులు బాతరాజు ఇస్తారి,కేశెట్టి శ్రీను,చేగూరి లింగస్వామి, నాయకులు బి.పాండు,లగ్గోని శ్రీను,గంజి కుమార్,రాదారపు లింగస్వామి,బాతరాజు శివ,ఆకుల శివ,అగ్రూరి మురళి, యాట రమేష్, బాత రాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధికి సాధ్యం



**చౌటుప్పల్, మే 9 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి తన అనుచరులు రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,సుర్వి నరసింహా గౌడ్, బోయ దేవేందర్,మొగుదల రమేష్ గౌడ్,ఆకుల ఇంద్రసేనారెడ్డి,కాంశెట్టి భాస్కర్ గుప్తా,సందగళ్ళసతీష్ గౌడ్, బొడిగే బాలకృష్ణ గౌడ్,సుర్కంటి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్‌చూర్ దందా అంతా ఆ నలుగురిదే..

- నిజామాబాద్ మార్కెట్‌లో వారు చెప్పిందే వేదం

**నిజామాబాద్ ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ ఉత్తర తెలంగాణలో అతి పెద్ద మార్కెట్ గా పేరు గడించింది. ముఖ్యంగా పసుపు అమ్మకాలకు ఈ మార్కెట్ ప్రసిద్ధి గాంచగా తెలంగాణలో ఆమ్ చూర్ క్రయవిక్రయాలు జరిగే మార్కెట్ గా ఇందూరు పేరుంది. పసుపు, ఇతర నిత్యావసర సరుకుల క్రయవిక్రయాలు ఈ-నామ్, ఆన్ లైన్ ద్వారా జరుగుతుండగా ఆమ్ చూర్ మాత్రం స్థానికంగా ఉండే నలుగురు వ్యాపారులు కొనుగోలు , అమ్మకాలు చేస్తున్నారు. దానితో ఆమ్ చూర్ ధర మొత్తం నిర్ణయించేది ఆ నలుగురే. రెండు సంవత్సరాల క్రితం వరకు ముగ్గురు వ్యాపారులు ఉండగా కొత్తగా మరొకరు చేరడంతో నలుగురు వ్యాపారుల కనుసన్నల్లోనే ఆమ్ చూర్ అమ్మకాలు కొనసాగుతున్నాయి. వ్యవసాయ మార్కెట్ యార్డుకు మార్కెట్ ఫీజు వరకు వస్తుండడంతో వాళ్ళు రైతులు నష్టపోతున్నదేది పట్టించుకునే పరిస్థితి లేదు. దానితో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆ నలుగురు వ్యాపారులు చెప్పిందే ధర కొనసాగుతుంది. తెలంగాణ-ఆంధ్ర వాసులకు ఆవకాయ ఎంత ఇష్టమో ఉత్తర భారతీయులకు ఆమ్ చూర్ అంటే అంత ఇష్టం. మన దగ్గర పులుపుకు, వగరుకు మామిడి, చింత పులుపు ఏ విధంగా ఉపయోగిస్తామో . . . నార్త్ ఇండియన్ ఆమ్ చూర్ ను వారు అదే విధంగా వినియోగిస్తారు. ఉత్తర భారత దేశంకు చెందిన ప్రజలు ఆమ్ చూర్ ను చాట్ మసాలా, చికెన్ మసాలా, డ్రై ఆమ్ చూర్ గా వారు తినే ఆహారంలో తీసుకుంటారు. కానీ అది రూపొందేది మాత్రం తెలంగాణలోనే. మామిడికాయలు కోసి వాటిని పొట్టు తీసి ఎండబెట్టి విక్రయించడం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. కానీ తెలంగాణలో దానికి మార్కెట్ మాత్రం నిజామాబాద్ వ్యవసాయ మార్కెటే. ప్రతి యేడాది ఎండ కాలంలో ముఖ్యంగా మే, జూన్ మాసంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ లో వాటిని కొనుగోలు అమ్మకాల వ్యాపారం జోరుగా సాగుతుంది. యేడాదిలో క్వింటాల్ కు ధర వేలల్లో ఉంటుంది. గడిచిన యేడాది లాక్ డౌన్ లో రూ.20 వేలు పలికిన ఆమ్ చూర్ ధర ప్రస్తుతం రూ.22,800కు క్వింటాల్ పలుకుతుంది. మార్కెట్లో మోడల్ ధరగా రూ.17,200 కొనసాగుతుంది. రూ.5 వేల క్వింటాల్ తో ప్రారంభమయ్యే ఆమ్ చూర్ ధర నాణ్యమైనది అతి ఎక్కువ ధరకు పలుకడం విశేషం. తెలంగాణలో మామిడి పంట పండించి ఆమ్ చూర్ గా విక్రయాలు జరిపే జిల్లాలుగా మెదక్, నారాయణఖేడ్, సంగారెడ్డి, జగిత్యాల, మహబూబ్ నగర్ జిల్లాలకు పేరుంది. ఆయా జిల్లాల్లో ఆమ్ చూర్ క్రయవిక్రయాలు జరుగవు. ఉత్తర భారతంతో సంబంధం ఉన్న వ్యాపారులు, రోడ్డు, రైలు మార్గం ఉన్ననిజామాబాద్ లోనే క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. కొన్ని సంవత్సరాలుగా ఆమ్ చూర్ విక్రయాలు నిజామాబాద్ నుంచే కొనసాగుతున్నాయి. సుమారుగా ఆమ్ చూర్ నాణ్యతను బట్టి క్వింటాల్ కు రూ.5 వేల నుంచి ధర పలుకుతుంది. అత్యధికంగా రూ.20 వేల వరకు పలుకడం గత కొన్నిరోజులుగా కొంత సరుకును వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. అయితే మార్కెట్లో ఆమ్ చూర్ నిర్ణీత ధరకు అమ్మాలని ఎలాంటి ప్రామాణికాలు లేకపోవడంతో వ్యాపారులు చెప్పిన ధరకు అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్నాయి. ఈ విషయంలో రైతులు నిండా మునుగుతుండగా వ్యాపారులు మాత్రం లాభాలు గడిస్తున్నారు. గతేడాది కరోనా లాక్ డౌన్ కారణంగా ఆమ్ చూర్ విక్రయాలు జరుగలేదు. ఈ



సీజన్ లో మామిడి పంట ఎక్కువగా దిగుబడి వచ్చింది. సహజంగానే మార్కెట్ కు ఇతర జిల్లాల నుంచి ఆమ్ చూర్ విక్రయాల కొరకు రైతులు ఆసక్తిగా వస్తున్నారు.

**స్పందించని మార్కెట్ కమిటీ అధికారులు**

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆమ్ చూర్ మోడల్ ధర రూ.19 వేలుగా అధికారులు నిర్ణయించారు. అత్యధికంగా రూ.27,500 అని రికార్డులు చెబుతుండగా అత్యల్పంగా రూ.8,500 మాత్రమే ధర పలికింది. ఈ నెల 2న మార్కెట్ యార్డులో 444 క్వింటాళ్ళ ఆమ్ చూర్ వచ్చింది. తర్వాత దాని ధర పడిపోయింది. వ్యాపారులు సిండకేట్ అయి ఇతర జిల్లాల నుంచి వచ్చే రైతులను దోచుకుంటున్నారు. ఈ విషయమై నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ అధికారులను నినాదం ప్రతినిధి వివరణ కోరేందుకు యత్నించగా స్పందించలేదు.

## ఓటు ద్వారానే ప్రజాస్వామ్య మనుగడ



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
ఓటు ద్వారానే ప్రజాస్వామ్యం మనుగడ సాధిస్తుందని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు.లోక్ సభ ఎన్నికల నేపధ్యం లో 15-వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధి 106%-%వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి సంబందించి స్వీప్-2024(సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్, ఎలక్టోరల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం లో భాగం గా గురువారం బల్దియా పరిధి 14 వ డివిజన్ ఎనుమాముల మార్కెట్ యార్డు లో వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ వారి సహకారం తో రైతులు, అడ్తి వ్యాపారులు, గుమాస్తా లు, దడువాయి లకు, ఓటు చైతన్యంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో పోలింగ్ శాతం తక్కువగా ఉండడం ఆందోళనకరమని, 5సం.లకు ఒకసారి నాయకులను ఎన్నుకునే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని పోలింగ్ శాతం పెంచాల్సిన అవసరం ఉందని, ఓటు వేయడాన్ని బాధ్యత గా భావించాలని, సమర్థవంతమైన నాయకులను ఎన్నుకున్నప్పుడే మాత్రమే దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని, అందుకు ఓటు ప్రధాన ఆయుధమని, అన్నదాతలుగా భావించబడే రైతులు వారు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోవడమే కాకుండా, మన ఇరుగుపొరుగు వారిని చైతన్యపరిచి ఓటింగ్ లో భాగస్వాములను చేసి పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలని,ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఓటింగ్ అవగాహన ర్యాలీ పరిపాలన భవనం నుండి పత్తి యార్డు వరకు కొనసాగినది. అనంతరం మార్కెట్ లోని రైతులు, దడువాయిలు, అడ్తి వ్యాపారులు, గుమస్తాల తో, ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహింపజేశారు. ఈ సందర్భం గా కళాకారులచే ఆలపించిన ఓటరు చైతన్య గీతాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచి ఆలోచింపజేసాయి. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డి డి ప్రసాద రావు, మార్కెట్ కార్యదర్శి జీ రెడ్డి, వరంగల్ తూర్పు నియోజకవర్గ నోడల్ అధికారి కోలా రాజేష్ కుమార్ గౌడ్, దివ్యాంగుల పిడబ్ల్యుడి నోడల్ అధికారి సత్య వాణి, మార్కెట్ కమిటీ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, టి ఎం సి రమేష్, సి ఓ లు శ్రీలత, ప్రవీణ్, రమా, అలీ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు

**చింతపల్లి, మే 9 (నినాదం న్యూస్)**



దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరే కార్యక్రమం కొనసాగుతూనే ఉంది. ఇందుకు సంబంధించి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి యాదయ్య గౌడ్, కుకుడాల శ్రీనివాస్, వనం యాదగిరి, కంచు గట్ల గణేష్, ఏనుగుల వెంకటయ్య , తదితరులు, స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి ఆధ్వర్యంలో గురువారం దేవరకొండ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బాలు నాయక్ పార్టీ లోకి చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి. జహంగీర్, మాజీ ఉపసర్పంచ్ ఎస్ కే సలీం పాషా, నాయకులు కాసారపు శ్రీనివాస్, ఎల్లంకి రాధాకృష్ణ, ఎలిమినేటి నరసింహ, ఎండి. సిద్ధిక్, జానీ పాషా,
తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గూటికి గింజుపల్లి రమేష్



**కోదాడ, మే 9 (నినాదం న్యూస్)**
అనంతగిరి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ హస్తం గూటికి చేరారు. కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. అనంతగిరి మండల వ్యాప్తంగా అందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ... నాతోపాటు ఖానాపూరం గ్రామం నుండి పలు కుటుంబాలు పలువురు నాయకులు కార్యకర్తలు చేరడం పట్ల ఆయన ఆనంద వ్యక్తం చేశారు. అనంతగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు సారథ్యంలో మండల వ్యాప్తంగా పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. నా చెరికకు సహకరించిన మండల కమిటీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## సొంతగూటికి చేరిన విజయగిరి సమ్మయ్య

**మల్హర్ రావు, మే 9 (నినాదం న్యూస్)**



మల్హర్ రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన బీసీ సంఘం జిల్లా నాయకుడు విజయగిరి సమ్మయ్య గురువారం రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు డి.శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయగిరి సమ్మయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ మరియు తెలంగాణలో బి ఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి బీసీలను బానిస పరిగణించారని,బీసీ కుల గణన పై స్పష్టమైన హామీ ఇప్పటివరకు ఇవ్వలేదు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కుల గణన పై అసెంబ్లీలో తీర్మానం చేశారు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తా అని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ గారు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకొస్తే బీసీ కుల గణన చేస్తాం బలహీన వర్గాల కు కులాల వారికీ జనాభా ప్రతిపాదన రిజర్వేషన్లు అమలు చేస్తాం కేంద్రంలో బీసీ మంత్రికు శాఖ ఏర్పాటు చేస్తామని పార్లమెంట్లో బీసీ బిల్లు పెడతామని స్పష్టమైన హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని నమ్మకంతోటే పార్టీలో చేరిన. పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశి గారికి గెలుపుకు నా వంతు కృషి చేస్తానని రాబోయే రోజులలో డి. శ్రీధర్ బాబు గారి నాయకత్వంలో పనిచేస్తానని పార్టీలోకి రావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నేషనల్ ఓబిసి కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి గౌడ్. జిల్లా నాయకులు. మండల నాయకులు. నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు. గొల్లపల్లి రాజమల్లు. మంథని సురేష్. రాష్ట్ర ఎంబీసీ నాయకులు గుండ్ల సమ్మయ్య గారికి సహకరించిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికలలో ప్రలోభాలను నిలువరించేందుకు గట్టి నిఘా..

- ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో అబ్జర్వర్లు
- రెట్టింపు సంఖ్యలో నిఘా బృందాల ఏర్పాటు

**నిజామాబాద్ ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల పోలింగ్ కు సమయం సమీపించిన నేపథ్యంలో ఎన్నికలు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి ప్రలోభాలకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సంబంధిత విభాగాల అధికారులు, ఇంటెలిజెన్స్ బృందాలు గట్టి నిఘాను కొనసాగిస్తూ అంకితభావంతో పని చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, వ్యయ పరిశీలకులు డీ.ఎం.నెజ్మీలు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో జరిగిన ఇంటలిజెన్స్ కమిటీ సమావేశంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే డబ్బు, మద్యం, విలువైన వస్తువులు, ఇతర కానుకలు, మత్తు పదార్థాలు తదితర వాటిపై గట్టి నిఘా ఉంచాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్, వీడియో వీవింగ్ బృందాలు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. అనుమానాస్పద ఆన్ లైన్ బ్యాంకు లావాదేవీల నిశితంగా పరిశీలించాలని, అధిక మొత్తంలో నగదు బదిలీ జరిగే ఖాతాలను గుర్తించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావును ఆదేశించారు. అక్రమ మద్యం నిల్వలు, మద్యం రవాణాపై దాడులు నిర్వహించాలని, ఐ.ఎం.ఎల్ డిపో నుండి దిగుమతి చేసుకుంటున్న మద్యం నిల్వలు ఎక్కడైనా పక్కదారి పడుతున్నాయా అని నిఘా ఉంచాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. పోలింగ్ కు సమయం సమీపించినందున మరింత అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని నిఘా బృందాల అధికారులకు సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ ఆబ్కారీ, రవాణా, వాణిజ్య పన్నులు తదితర శాఖల సిబ్బందితో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని అన్నారు. తనిఖీలను మరింత ముమ్మరం చేయిస్తామని పరిశీలకులకు తెలిపారు. సీ.పీ కల్మేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి



విస్తృత తనిఖీలు చేస్తూ పలుచోట్ల నగదు తో పాటు మద్యాన్ని పట్టుకున్నామని అన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తూ అక్రమ నగదు, మద్యం, వస్తువుల పంపిణీ వంటి ప్రలోభాలకు అడ్డుకట్ట వేసేలా గట్టి నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పవర్ హాలిడే ప్రకటించి చేనేత రంగాన్ని కాపాడుతాం

- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, మే 9 (నినాదం న్యూస్)**
సిరిసిల్ల ప్రాంతం చేనేత కార్మికుల మణిహారమని, అలాంటి చేనేత రంగాన్ని గత బీఆర్ఎస్, బిజెపి పాలకులు విస్మరించి ఆ రంగాన్ని కష్టాల ఊబిలోకి నెట్టేసారని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సిరిసిల్ల పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆత్మీయ సమావేశం కాంగ్రెస్ పార్టీ ప్రకాష్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నేత కార్మికులనుద్దేశించి రాజేందర్ రావు మాట్లాడుతూ, చేనేత కార్మికుకు ఈ దుస్థితికి రావడానికి కారణం గత పాలకులేనని విమర్శించారు. ఒక్క సిరిసిల్ల చేనేత కార్మికులకే కాక యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఏడున్నర లక్షల కోట్ల అప్పులను చేసి ప్రజల నెత్తిన గుదిబండ పెట్టారని విమర్శించారు. ఇంత కష్టకాలంలోనూ రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. చేనేత కార్మికుల సమస్యలపై తాను, పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలు కలిసి సుమారు పదిసార్లు సీఎంతో, పలుమార్లు చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, రాహుల్ చౌదరిలతో 15 రోజులుగా అనేకసార్లు మాట్లాడినట్టు తెలిపారు. అందులో భాగంగానే తొలివిడత రూ 50 కోట్లు నిధులను విడుదల చేసిందని స్పష్టం చేశారు. నేడు రేపో సబ్సిడీతో పాటు యాన్ సబ్సిడీ కూడా విడుదల చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ పూర్తవుగానే నేత కార్మికుల బకాయలు పూర్తిస్థాయిలో ఇప్పించే వరకు తాము నిద్రపోమని స్పష్టం చేశారు. పవర్ సబ్సిడీ విషయంలో కర్ణాటక ప్రభుత్వం వ్యవహరిస్తున్న 12% సబ్సిడీని ఇక్కడ కూడా అమలు చేస్తామని, ఇక్కడ చేనేత రంగం ఇబ్బందుల్లో ఉండటం అవసరమైతే పవర్ హాలిడే ప్రకటించి ఈ రంగాన్ని కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఇక మొత్తం తనకే తెలిసినట్టు వ్యవహరించే బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం నుండి సబ్సిడీ లో వచ్చే సోలార్ ప్యానల్ గురించి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. చదువు సంధ్య లేని బండి సంజయ్ కు అసలు ఆ విషయం తెలుసో లేదోనని ఎద్దేవా చేశారు. తాను ఎంపీగా గెలిచిన వెంటనే చేనేత కార్మికుల ప్రతి షెడ్డు పైన 100% ఉచిత సబ్సిడీ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్య తర్వాత కుండా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే సిరిసిల్ల మెగా క్లస్టర్ ఏర్పాటుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇక నిన్న వేములవాడ ఎన్నికల ప్రచారానికి వచ్చిన నరేంద్ర మోడీ పక్కనే ఉన్న సిరిసిల్లపై ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. వారణాసి టెక్స్ టైల్స్ కు నరేంద్ర మోడీ ప్రతి ఏట 1000 కోట్లు కేటాయిస్తుంటే, ఇక్కడ ఎంపి బండి సంజయ్ నేతన్నల ఆకలి కేకలకు కారణమవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం నాడు మాత్రమే బండి సంజయ్ కు చేనేత కార్మికుల గుర్తొస్తారని, ఇన్నాళ్లు వాళ్ళ ఉసురు తీసి ఈరోజు వచ్చి ఆదుకుంటాం ఓట్లు వేయండి అని ఆదుకుంటాం.. ఓట్లేయ్యండి అని అడగటం సిగ్గుచేటని విమర్శించారు. అయోధ్య రాముడు ఆలయ ప్రాణ ప్రతిష్ట కాకముందే పసుపు బియ్యం పట్టుకొచ్చి ప్రజలను ఓట్ల అడగటానికి బిజెపి నేతలకు సిగ్గుండాలి అన్నారు. దేవుడు దేవుడు అని జపం చేస్తే బిజెపి నేతలు, దక్షిణ కాశీగా వేములవాడకు మంచి పేరు పెట్టారు గాని ఒక్క రూపాయి నిధులను కూడా కేటాయించలేదని, అదే ఉత్తర కాశిగా ఉన్న వారణాసి ఆలయానికి 1000 కోట్లు కేటాయించిన ఘనుడు నరేంద్ర మోడీ అని ఆగ్రహ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రామరాజ్యం సాధించి పెడుతుందని, ఒక్కరికి చిన్న సమస్య కూడా లేకుండా చూసుకుంటుందని హామీ ఇచ్చారు. ఇక తన సొంత మేనిఫెస్టో గురించి మాట్లాడుతూ సిరిసిల్ల నేత కార్మికులను ట్రేడింగ్ వైపు మళ్ళించినట్టు తెలిపారు. తద్వారా తాము నేసిన బట్టలు తామే అమ్ముకోవడం వల్ల ఆర్థికంగా బలోపేతం కావడంతోపాటు చేనేత కార్మికుల కలలో ఆనందం మిగులుతుందని పేర్కొన్నారు. ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి తనని ఎంపీగా గెలిపించాలని కోరారు.

## దేశానికి మోడీ..కరీంనగర్ బండి సంజయ్ సేవలు అవసరం



**జమ్మికుంట, మే 9 (నినాదం న్యూస్)**
రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో కేంద్ర పథకాలు అమలవుతున్నాయని ప్రతి ఇంటిలో కేంద్ర పథకం ఫలాలు ఉన్నాయని జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలకు కేంద్ర సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు. గురువారం ప్రచారంలో భాగంగా మండలంలోని శాయంపేట గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారికి కేంద్ర పథకాలను వివరించారు. రాష్ట్రంలో కరోనా కష్ట కాలం నుండి ఇప్పటివరకు పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని అందిస్తుంది కేంద్ర ప్రభుత్వమే అని వారికి తెలిపారు అదొక్కటే కాకుండా మరుగుదొడ్ల కొరకు ఆర్థిక సహాయం ప్రతి ఇంటికి ఉజ్వల గ్యాస్ యోజన ఇస్తూ కట్టెల పొయ్యి మీద వంట చేసుకునే బాధను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు విముక్తి కల్పించారని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పుప్పాల రఘు పోలింగ్ బూత్ అధ్యక్షులు సుంకరి శ్రీనివాస్ రాచపల్లి రాజయ్య నాయకులు మాజీ సర్పంచ్ గ్రామ రవీందర్ పంజాల రవీందర్ దార శ్రావణ్ సంతోష్ పోల్సాని శ్రీనివాసరావు రవీందర్ రావు రాచపల్లి స్వామి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల భద్రతకు నాదీ బాధ్యత

- కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, మే 9 (నినాదం న్యూస్)**
పద్మశాలి కులస్తుల ఆర్థిక సామాజిక భద్రతకు తాను కట్టుబడి ఉన్నానని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ నగరంలోని స్పెన్సర్ లో కరీంనగర్ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు పివి రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకి వెలిచాల రాజేందర్ రావు కండువా కప్పి సాధారణంగా కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ, పద్మశాలిల ఆర్థిక పరిపుష్టి కోసం ఆన్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించానని, సిరిసిల్ల నేతన్నల కళ్ళల్లో ఆనందం చూడటం కోసం ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసి దాని అమలుకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీలో చేరిన పివి రాజ్ కుమార్ మాట్లాడుతూ,వెలిచాల కుటుంబం అంటే తనకు ప్రత్యేక గౌరవమని, దివంగత జగపతిరావు ఆశయ సాధనతో ముందుకు సాగుతున్న రాజేందర్ రావుకు తాను మద్దతు ప్రకటించదంతో పాటు తన కుల సంఘం, బార్ అసోసియేషన్ లోని ఇతర అద్వకేట్లను కలిసి ఓట్లు వేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ రాచకొండ ప్రభాకర్, అద్వకేట్లు కుమారస్వామి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, మే 9 (నినాదం న్యూస్)**
ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని,రాజ్యాంగంతో పాటు రిజర్వేషన్ల ను రద్దు చేసేందుకు కమలనాథులు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు.గురువారం పద్మనాయక కళ్యాణ మండపంలో 'రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం' అనే అంశంపై నిర్వహించిన పార్లమెంట్ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 400 ఎంపీలను గెలుచు కోవడం ద్వారా రాజ్యాంగాన్ని ,దానితోపాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఉద్దేశించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని కమలనాథులు కుయుక్తులు పన్నుతు న్నారని విమర్శించారు. ఈ కుట్రలను ఆయా వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తమ ఓటు ద్వారా తిప్పి కొట్టారని ఆయన పిలుపునిచ్చారు. కుల,మత , వర్గాల వారీగా ప్రజలను బిజెపి సర్కార్ వేరు చేస్తున్నదని ఆరోపించారు. పదేళ్ల పాలనలో బిజెపి బడుగు, బలహీన వర్గాలకు చేసింది ఏమీ లేదని కవ్వంపల్లి విమర్శించారు.పెరిగిన ధర నియంత్రణ చర్యలు చేపట్టలేదని, పాలనలో పారదర్శకత లోపించిందని,దర్యాప్తు సంస్థలను, అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకొని ఇష్టారాజ్యంగా మోడీ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా ఏర్పడిన రిజర్వేషన్ల ఫలాలు ఆయా వర్గాల ఉన్నతికి ఎంతగానో దోహదపడుతున్నాయని, అలాంటి ఫలాలు దక్కకుండా చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ వర్గాలు ఎదుగుదలకు రిజర్వేషన్ లు తప్పనిసరి అని వాటిని నిరంతరం కొనసాగించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలపై ఎగదోస్తూ భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. మోడీ ఆటలు ఇక సాగబోనివ్వమని, ఈ ఎన్నికల్లో బిజెపిని బొంద పెడతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం నాయకులు సుద్దాల లక్ష్మణ్, కొండ్ర సంపత్, స్వరూప, సముద్రాల లక్ష్మణ్, గోశిక శంకర్, తడకపెల్లి భారతి, గడ్డం కొమురక్క ఆత్కూరి శారద కల్పన దుప్ప నీరజ, ఆవర్ల లత, మహేశుని భార్గవి తదితరులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లపై ఉక్కుపాదం మోపిన మున్సిపల్ కమిషనర్

- అనుమతి లేని అక్రమ వెంచర్ల తొలగింపు



**జమ్మికుంట, మే 9 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లను జమ్మికుంట మునిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ తొలగించారు. గురువారం రామన్నపల్లి పరిధిలోని సర్వే నెంబర్ 405/cలో లేఅవుట్ అనుమతులు లేకుండా భూమిని చదును చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో మున్సిపల్ అధికారులు వాటిని తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ ఫ్లాట్లు విక్రయించేవారు మున్సిపల్ అధికారుల నుండి లే అవుట్ అనుమతులు తీసుకున్న తదుపరి మాత్రమే వాటిని విక్రయించాలని, లేనిచో వారికి భవిష్యత్తులో త్రాగునీటి విషయంలో, ఇంటి అనుమతుల విషయంలో, బ్యాంకు లోన్ ల విషయంలో, రోడ్ల విషయంలో, డ్రైనేజీ కాలువల విషయంలో సమస్యలు తలెత్తుతాయన్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కడ కూడా లేఅవుట్లు లేకుండా వెంచర్లు చేసి ప్లాట్లు విక్రయించినట్టయితే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. లేఅవుట్ లేని ప్లాట్లను కొన్నచో, వాటికీ మున్సిపల్ అనుమతి రాదని, బ్యాంకు లోన్ ఇవ్వరని అయన అన్నారు. పట్టణంలో ఫ్లాట్లు గాని, వెంచర్లు కానీ ఉన్నట్లయితే వాటిని మున్సిపల్ ఆధ్వర్యంలో కూల్చి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీఓ శ్రీధర్, టీపీస్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో నగదు పట్టివేత



**కరీంనగర్, మే 9 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని 4,00,000 నాలుగు లక్షల రూపాయల నగదు పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సరిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ లోని రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన వాహన తనీఖీల్లో అశోక్‌నగర్‌కు చెందిన నార్ల నరేష్ కుమార్ వద్ద 1,60,000 రూపాయలను,కమాన్ రోడ్ కి చెందిన విజయ రాఘవన్ విబిన్ వద్ద 2,60,000 రూపాయలు పట్టుబడగా మొత్తం డబ్బును స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జె సరిలాల్ తెలిపారు.

## జీడి మల్లేష్‌కు దక్కిన అరుదైన అవకాశం



**జమ్మికుంట, మే 9 (నినాదం న్యూస్)**
బుధవారం జరిగిన బిజెపి బహిరంగ సభకు వేములవాడకు వచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీని హెలిప్యాడ్ వద్ద కలిసే అరుదైన అవకాశం బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ కు దక్కింది. దేశ ప్రధాని నరేంద్ర మోడీని కలిసి స్వాగతం పలకడం విశేషం. ఈ సందర్భంగా జీడి మల్లేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీని కలవడం స్వాగతం పలకడానికి అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని, అంత గొప్ప నాయకున్ని కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ అవకాశం కల్పించిన బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కి, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## యువతకు కాంగ్రెస్ పార్టీతోనే భవిష్యత్తు



**జమ్మికుంట, మే 9 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ నియోజకవర్గం లో మహిళలు వృద్ధులు నాయకులు కార్యకర్తలతో పాటు యువకులు కూడా టిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారు. గురువారం హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో వీణవంక మండలం జమ్మికుంట మండలం లోని టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఆ పార్టీని వీడి ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు యువ నాయకుడు గెలు శ్రీనివాస్ యాదవ్ ను గెలిపించడానికి భారీ సంఖ్యలో తన అనుచర వర్గాన్ని వెంటవేసుకొని టిఆర్ఎస్ పార్టీలో చేరిన చిన్నాల శ్రీకాంత్ యాదవ్ నేడు ఆ పార్టీ లో ఉంటే భవిష్యత్తు లేదని స్వార్ధ రాజకీయ నాయకులు ఎఫ్ఐఆర్ అని యువతకు భవిష్యత్తు ఉండదని గ్రహించి యువతకు బంగారు భవిష్యత్తు ఉండాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నమ్మి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ ఆధ్వర్యంలో పనిచేయడానికి సిద్ధపడుతూ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తమకు అప్పగించిన ఏ బాధ్యతను అయినా నిజాయితీగా నిర్వహిస్తూ పార్టీ కోసం పని చేస్తామని వారు తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారు తెలిపారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని కార్యకర్తకు కష్టం వస్తే ఏ క్షణమైనా ఆదుకుంటామని కార్యకర్తలు సమిష్టి కృషితో పార్టీ అభ్యున్నతి కోసం పనిచేస్తూ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడానికి సాయి శక్తుల ఒక సైనికుడి వలె పని చేయాలని వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మినేని రాకేష్ తో పాటు సుమారు 100 మంది యువకులు ఉన్నారు.

## ముస్లిం అభ్యున్నతికి పాటుపడే పార్టీ బీజేపీ మాత్రమే..



**కరీంనగర్, మే 9 (నినాదం న్యూస్)**
ఈ దేశంలో ఓటు బ్యాంకుతో సంబంధం లేకుండా ముస్లింల అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆ పార్టీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా అన్నారు. ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, రాష్ట్ర ,జిల్లా మైనార్టీ మోర్చా నాయకులతో కలిసి అఫ్సర్ పాషా మాట్లాడుతూ,ఎలక్షన్ వచ్చినప్పుడే కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలకు మైనార్టీలు గుర్తొస్తారు. కొందరు మైనారిటీ నాయకులు, అమ్ముడు పోయే సంఘాల నేతలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓటేయాలని చెబుతున్నారు. ప్రజాస్వామ్యం హరించే హక్కు ఎవరికీ లేదు. ఎస్సీ ల కంటే మైనార్టీలు చాలా వెనకబడి ఉన్నారు. నయీ రోషిణి, నయి మంజీల్ , ఉస్తాద్, హున్నార్ హాట్ కి చెందిన చేతివృత్తుల కోసం ఎగ్జిబిషన్ స్టాల్స్ కేంద్రం అనేక చోట్ల ఏర్పాటు చేస్తోంది. ఓటు బ్యాంకుతో సంబంధం లేకుండా బీజేపీ మాత్రమే ముస్లింల అభ్యున్నతి కోసం కృషి చేసే పార్టీ." అని తెలిపారు. ముస్లింల నైపుణ్యం కోసం స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ తో ఉపాధి కల్పించే విధంగా బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేంద్రం నుంచి వచ్చే 82 స్కీమ్ లను ముస్లింలకు అందకుండా ఇక్కడి కొన్ని ముస్లిం సంఘాల నేతలు అడ్డుపడుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముస్లిం భూమిని కబ్జా చేయడంతోపాటు రేకుర్తి లో ఇళ్లను పడగొట్టిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్, కమ్యూనల్. సామాజికంగా వెనుకబడిన ముస్లిం ల కోసం పస్మంద స్కీమ్ ను మోదీ తీసుకొచ్చారని, యూపీలో అత్యధికాం మైనారిటీలున్న రాంపూర్ లో బీజేపీ గెలవడానికి కారణం ఈ స్కీమ్ మాత్రమేనన్నారు. మత చాందస వాదుల ట్రాప్ లో పడి ముస్లింలు మోసపోవద్దని కోరారు.

# సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

- ఎమ్మెల్యే కౌశిక్, వినోద్ కుమార్



**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోని మోసగాడని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన రోడ్ షో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేశామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలు ఎవరికి అమలు చేశారో కూడా చెప్పాలన్నారు. మహిళలకు 2500 పెన్షన్, రైతులకు రుణమాఫీ, 500 రూపాయల బోనస్ లాంటివి ఆరు గ్యారెంటీలలో లేవా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో పూర్తిస్థాయిలో ఒకటి కూడా అమలు కాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నట్లు ఆరు గ్యారెంటీల అమలు పచ్చి అబద్ధమని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తి వినోద్ కుమార్ ను గెలిపిస్తే పార్లమెంటులో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు జరగాలంటే బీఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా గెలిపించాలన్నారు. సిరిసిల్ల కంటే హుజురాబాద్ నియోజకవర్గం లో పదివేల ఓట్ల మెజారిటీ తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం 50 వేల మెజారిటీ పైచిలుకు వస్తుందని అన్నారు. వినోద్ కుమార్ ను గెలిపిస్తే ఇద్దరం కలిసి ఈ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భయం పట్టుకుందని, అందుకనే కావాలని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసి రోడ్ షోలను అడ్డుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ రోడ్ షో చేస్తే రెండు పార్టీలను 100 మీటర్ల లోపల తొక్కుతారని భయంతోనే ఆయనను రోడ్ షో చేయకుండా అడ్డుకున్నారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కెసిఆర్ రోడ్ షోకు అనూహ స్పందన వస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు బీ ఆర్ఎస్ గెలవబోతుందని అన్నారు. రాబోయే కాలానికి కాబోయే పార్లమెంట్ సభ్యుడు వినోద్ కుమార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ రమణ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెలు శ్రీనివాస్ యాదవ్ కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రావు లతో పాటు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్పుల్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం మీ సొంతం



పర్పుల్ కలర్ మీకు ఇష్టమైతే మీ ప్లేట్‌లోనూ అది ఉండేలా చూసుకునే సమయం వచ్చేసింది. సహజంగా పర్పుల్ రంగులో ఉండే పండ్లు, కూరగాయల్లో చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాడి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. పర్పుల్ వర్ణంలో ఉండే ఆహార పదార్థాల్లో మొక్కల ఆధారిత యాంటీఆక్సిడెంట్స్ పాలీపెనాల్స్ అధికంగా ఉంటాయని జర్నల్ ఆప్ న్యూట్రిషన్ అండ్ మెటబాలిజంలో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. పాలీపెనాల్స్ చర్మ క్యాన్సర్ ముప్పును తగ్గించడమే కాకుండా చర్మం కాంతులీనేలా చేస్తాయి. ఇక ద్రాక్ష, కిస్‌మిస్‌లు అధికంగా తీసుకోవడం ద్వారా చర్మాన్ని అల్ట్రావయలెట్ రేడియేషన్‌కు గురికాకుండా నిలువరిస్తాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. ఇక బీట్రూట్ జ్యూస్ తరచూ తీసుకోవడం ద్వారా ఇన్‌ఫ్లమేషన్ తగ్గడంతో పాటు శరీరంలో రక్త సరఫరా మెరుగవుతుందని ఇది చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని వెబ్‌ఎండీ తెలిపింది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కణాలను కాపాడటంలో బీట్రూట్ కీలకంగా పనిచేస్తుందని జర్నల్ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి క్యాన్సర్ సహా చర్మ వ్యాధులకు దారితీస్తుంది. ఇంకా చర్మ సంరక్షణకు, నునుపైన చర్మం కోసం ప్యాషన్ ఫ్రూట్, పర్పుల్ క్యాబేజ్, వంకాయలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని పరిశోధకలు సూచిస్తున్నారు.

# మొటిమలు మాయం!

ముఖంపై వచ్చే మొటిమలు చూసి ఆడపిల్లలు కంగారుపడుతుంటారు. పింపుల్స్‌ను అరికట్టడానికి రకరకాల క్రీములు వాడుతుంటారు. కానీ, మొటిమలు రావడానికి గల కారణాలు తెలుసుకొని, వాటిని నివారించగలిగితే ఈ సమస్యను అరికట్టవచ్చు.
- జిడ్డు చర్మం ఉన్నవారికి మొటిమలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రోజులో నాలుగైదుసార్లు - చల్లటి నీటితో ముఖం శుభ్రం చేసుకుంటూ ఉండాలి. ఉదయం, సాయంత్రం రోజ్‌వాటర్‌తో ముఖం కడుక్కుంటే మొటిమల తీవ్రత తగ్గుతుంది.
- నూనె వంటకాలు మొటిమలకు కారణం అవుతాయి. రెగ్యులర్ డైట్‌లో నూనె శాతం తగ్గించాలి. సమతుల ఆహారం తీసుకోవాలి. నీళ్లు సమృద్ధిగా తాగాలి.
- డిప్రెషన్‌లో ఉన్నవారికి సైతం మొటిమలు వచ్చేఅవకాశం ఉందని పలు పరిశోధనలు చెబుతున్నాయి. కాబట్టి, మానసికంగా సంతోషంగా ఉండాలి.
- ఆహారం విషయంలో సమయపాలన పాటించకపోవడం వల్ల కాలేయంలో ఉత్పత్తి అయ్యే యాసిడ్లు మొటిమలకు దారి తీస్తాయని నిపుణులు
- చెబుతున్నారు. సమయానికి ఆహారం తీసుకోవడం అవసరం.
- కొందరు మొటిమలను గిచ్చేస్తుంటారు. దీనివల్ల ఇన్ఫెక్షన్ పెరగడమే కాకుండా ఆ ప్రాంతంలో చర్మంపై గుల్లలు ఏర్పడతాయి.





# అవని

## ఈ ఆహారపదార్థాలతో అజీర్తి, మలబద్ధకం, కడుపు ఉబ్బరానికి చెక్



ఆధునిక జీవనశైలితో మనలో చాలా మంది మలబద్ధకం, అజీర్తి, కడుపుబ్బరం వంటి సమస్యలతో బాధపడుతుంటారు. అయితే ప్రేవుల ఆరోగ్యం పదిలంగా కాపాడుకుంటే ఈ సమస్యలను అధిగమించవచ్చు. దైనందిన జీవితంలో ఆరోగ్యకరమైన అలవాట్లతో ప్రేవుల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు డైటీషియన్ మన్‌ప్రీత్ కల్రా సులభమైన మార్గాలను సూచిస్తున్నారు. రాత్రివేళ నాలుగైదు కిస్‌మిస్‌లను నీటిలో నానబెట్టి ఉదయాన్నే వాటిని తీసుకుంటే అందులో ఉండే ఫైబర్, సహజమైన చక్కెరలు జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తాయని ప్రేవుల కదలికలను ప్రేరేపిస్తాయని చెబుతున్నారు. ఇక ప్రతిరోజూ నిర్ణీత సమయంలో భోజనం ముగించేలా చూసుకోవాలి. ప్రతి రోజూ ఒకే సమయంలో బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ తీసుకోవడం ద్వారా ప్రేవుల ఆరోగ్యం మెరుగవుతుంది. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడంతో పాటు ఫైబర్ తగినంతగా అందేలా మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో గ్లాస్‌లో ఒక టీస్పూన్ చియా సీడ్స్‌తో కూడిన వాటర్‌ను తీసుకోవడం మేలు. చియా గింజల్లో అధిక ఫైబర్‌తో పాటు శరీరానికి అవసరమైన పోషకాలు ప్రేవుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇంకా అవిసె గింజలు, పండ్లు, కూరగాయలు, తగినంత నీరు, ప్రొ బయాటిక్ ఫుడ్స్, రాత్రి వేళ నెయ్యి, పాలుతో పాటు పడుకునే ముందు అంజీరా పండ్లు తీసుకుంటే ఇందులో ఉండే ఫైబర్‌తో మలబద్ధకం నివారించవచ్చు.



## పొగ.. వదల్లేకపోతున్నారు!



'మధ్యలో వచ్చింది మధ్యలోనే పోతుంది' అని పెద్దల మాట. అలా మధ్యలో వచ్చేది దురలవాటైతే.. వీలైనంత త్వరగా పోవడం మంచిది. కానీ, ఈ తరం మగువలు మధ్యలో వచ్చిన కొన్ని అలవాట్లను అంత త్వరగా వదల్లేకపోతున్నారట. ముఖ్యంగా వ్యసనాల్లో పడితే.. పీకల్లోతు దాకా మునిగిపోతున్నారట. ఆ దురలవాట్ల బారినుంచి పురుషులు బయట పడినంత సులువుగా అతివలు తప్పించుకోలేక పోతున్నారని తాజా పరిశో ధన ఒకటి వెల్లడించింది. మోడ్రన్ కల్చర్‌లో పురుషులతో సమానంగా పొగ తాగుతున్న మహిళలు ధూమపానాన్ని మానేయడానికి డక్కామొక్కీలు పడుతున్నారని కెంటకీ యూనివర్సిటీ (యూఎస్) అధ్యయనంలో తేలింది. మగవాళ్లతో పోలిస్తే స్మోకింగ్ మానేయడం వాళ్లకు కష్టంగా ఉందని ఆ అధ్యయన సారాంశం. నికోటిన్‌కు అడిక్ట్ కావడానికి మహిళల్లోని సెక్స్ హార్మోన్ ఈస్ట్రోజన్ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడైంది. ఏదైనా కావాల నుకునే ఆశను వ్యక్తీకరించే మెదడులోని ఒల్ఫాక్టోమెడిన్ ప్రొటీన్ కూడా ఈ వ్యసనానికి కారణమని అధ్యయనంలో తేలింది. కాబట్టి, ఆధునిక మగువలూ.. కొత్త పోకడలకు పోయే ముందు కీడెంచి మేలెంచడం మంచిది!!

## గంజినీటిలో వీటిని కలిపి జుట్టుకి రాస్తే
# జుట్టు పొడుగ్గా పెరుగుతుంది



**చాలామంది వివిధ రకాల జుట్టు ట్రీట్‌మెంట్ వాడతారు. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహజ మార్గాలున్నాయి. వీటిలో గంజినీరు ఒకటి. చాలా రోజుల నుండి జుట్టుకోసం ఉపయోగించే సహజ నివారణలలో ఇది ఒకటి. దీని జుట్టుకి పట్టించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. దీని గురించి తెలుసుకోండి.**

**గంజినీటిలో...** గంజినీటిలో ఇనోసిటాల్ ఉంటుంది. ఇది జుట్టుని బలంగా చేస్తుంది. అందుకోసం, బలమైన జుట్టుకి గంజినీరు మంచిది. ఇది జుట్టు కుదుళ్ళని బలంగా చేస్తుంది. ఇది జుట్టు కుదుళ్ళని బలంగా చేసి పెరిగేలా చేస్తుంది.

**చుండ్రు...** ఈ గంజినీరు వాడితే చుండ్రు కూడా తగ్గుతుంది. ఇది వివిధ పదార్థాలతో కలపొచ్చు. వెంట్రుకలు నెరసిపోవడాన్ని తగ్గించేందుకు గంజినీరు కూడా మంచిది.

**మృదువుగా...** జుట్టుని మెరిసేలా, మృదువుగా చేసేందుకు గంజినీరు చాలా మంచిది. ఇది మంచి కండిషనింగ్ లక్షణాలు కలిగి ఉంది. ఇది జుట్టుని మెరిసేలా, మృదువుగా కూడా చేస్తుంది. పొడి జుట్టు ఉన్నవారుగంజి నీటిని రోజూ తలపై అప్లై చేయడం వల్ల బెనిఫిట్స్ అందుతాయి. జుట్టు కూడా స్ట్రాంగ్‌గా మారుతుంది. పొడి జుట్టుకి సహజమైన షైన్, మృదుత్వాన్ని అందిస్తుంది. గంజినీటిని వాడడం మంచిది.



**అలోవెరా...** గంజినీరు జుట్టుకి అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. దీన్ని మెంతికూర, అలవెరా కలపాలి. గంజినీరు పులిస్తే మరీ మంచిది. వీటన్నింటిని చక్కగా కలిపి జుట్టుకి అప్లై చేయండి. దీని వల్ల స్ప్లిట్ ఎండ్స్ తగ్గించడానికి మంచిది.

**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



# మార్కెట్

## మెప్పించని బీపీసీఎల్..
### తగ్గిన మార్చి నికర లాభం..




కేంద్ర ప్రభుత్వ రంగ చమురు సంస్థ బీపీసీఎల్ గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికం నికర లాభాలు 35 శాతం తగ్గిపోయాయి. 2022-23 మార్చి త్రైమాసికంలో రూ.6,478 కోట్ల నికర లాభం గడిస్తే, గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం నికర లాభం రూ.4,224 కోట్లకు పరిమితమైంది. మార్కెట్ వర్గాలు బీపీసీఎల్ రూ.5,325 కోట్ల నికర లాభం గడిస్తుందని అంచనా వేశాయి. అయితే 1:1 నిష్పత్తి కింద ప్రతి వాటాదారుడికి బోనస్ ఇవ్వాలని బీపీసీఎల్ నిర్ణయించింది. అంటే ఇప్పటికే ఇన్వెస్టర్లుగా కొనసాగుతున్న వారికి అదనంగా మరో షేర్ కేటాయిస్తారు. బీపీసీఎల్ కంపెనీ ఆదాయం స్వల్పంగా తగ్గి రూ.1.33 లక్షల కోట్ల నుంచి రూ.1.32 లక్షల కోట్లకు పడిపోయింది. ప్రతిపాదిత బోనస్ చెల్లింపునకు జూన్ 22 రికార్డు తేదీగా నిర్ణయించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీపీసీఎల్ నికర లాభం రూ.26,673 కోట్లు. 2022-23లో రూ.1,870 కోట్లతో పోలిస్తే పలు రెట్లు ఎక్కువ. కానీ ఆదాయం మాత్రం రూ.5.33 లక్షల కోట్ల నుంచి రూ.5.06 లక్షలకు పడిపోయింది. ఫలితంగా ఎన్ఎస్ఈలో బీపీసీఎల్ షేర్ 4.5 శాతం పతనంతో రూ.592.25 వద్ద స్థిర పడింది.

## మార్కెట్లోకి మారుతి సుజుకి స్విఫ్ట్ అప్‌డేటెడ్ ఆవిష్కరణ..

భారత్‌లో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి.. అందునా అత్యధికంగా ప్రజల ఆదరణ చూరగొన్న హ్యాచ్ బ్యాక్ మోడల్ కార్లలో మారుతి సుజుకి స్విఫ్ట్ ఒకటి. ప్రజాదరణను పరిగణనలోకి తీసుకున్న మారుతి సుజుకి గురువారం మారుతి సుజుకి స్విఫ్ట్ -2024 వర్షన్ కారు ఆవిష్కరించింది. 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా 5-స్పీడ్ ఏఎంటీ ఆప్షన్లలో లభిస్తున్న మారుతి స్విఫ్ట్.. కొత్తగా 1.2 లీటర్ల త్రీ-సిలిండర్ జడ్ సిరీస్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 80 బీహెచ్పీ విద్యుత్, 112 ఎన్ఎం టార్క్ ఆవిష్కరిస్తుంది. లీటర్ పెట్రోల్ మీద 25.72 కి.మీ మైలేజీ అందిస్తుంది. ఫ్రాంక్స్, బ్రెజా, బాలెనో మోడల్ కార్ల మాదిరిగా ప్రీమియం లుక్ వచ్చేలా ఇంటీరియర్‌గా ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో కనెక్టివిటీతో 7-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 360 డిగ్రీ కెమెరా, హెడ్ అప్ డిస్ ప్లే, వైర్ లెస్ చార్జింగ్, రేర్‌లో ఏసీ వెంట్స్ వంటి అత్యాధునిక ఫీచర్లు జత చేశారు. ఇక కొత్త స్విఫ్ట్ అన్ని వేరియంట్లలో 6-ఎయిర్ బ్యాగ్స్ స్టాండర్డ్‌గా అమరుస్తోంది. దీంతోపాటు ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్, రివర్స్ కారు పార్కింగ్ వంటి సేఫ్టీ ఫీచర్లు ఉన్నారు. ఐదు వేరియంట్లలో అందుబాటులో ఉన్న ఈ కారు




రూ.6.50 లక్షల నుంచి రూ.9.65 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ లభిస్తుంది. కొత్త గ్రిల్లేతోపాటు ఎల్ఈడీ డీఆర్ఎల్ హెడ్ ల్యాంప్స్, రేర్‌లో స్కిడ్ ప్లేట్ తో కూడిన కొత్త బంపర్ జత చేశారు. సీ-ఆకారంతో కూడిన డీఆర్ఎల్ స్పెషల్ లైట్స్ అమర్చారు.

## మార్కెట్లోకి రియల్‌మీ జీటీ నియో6..



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ జీటీ నియో6 ఫోన్‌ను చైనా మార్కెట్లో ఆవిష్కరించింది. ఈ ఫోన్ క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ఎస్వోసీ చిప్‌సెట్, 16 జీబీ ర్యామ్ విత్ ఒక టిగా బైట్ స్టోరేజీ, 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 1.5కే రిజొల్యూషన్ తోపాటు 8టీ ఎల్టీపీఓ అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. 50-మెగా పిక్సెల్ సోనీ సెన్సర్ కెమెరాతోపాటు డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటది. 120వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5,500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. త్వరలో భారత్ తోపాటు గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరిస్తారని తెలుస్తున్నది. రియల్ మీ జీటీ నియో 6 ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.22 వేలు (2099 చైనా యువాన్లు), 16 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.27 వేలు (2399 చైనా యువాన్లు), 26 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.31 వేలు (2699 చైనా యువాన్లు), టాప్ హై ఎండ్ 16 జీబీ ర్యామ్ విత్ ఒక టిగా బైట్ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.35 వేలు (2999 చైనా యువాన్లు) పలుకుతుంది. క్యాన్ గే హ్యాకర్, లింగ్జీ పర్పుల్, లిక్విడ్ నైట్ రంగుల్లో లభిస్తుందీ ఫోన్. రియల్ మీ జీటీ నియో6 ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ రియల్‌మీ యూఐ5 ఓఎస్ వర్షన్ పై పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 1.5 కే రిజొల్యూషన్‌తోపాటు (1264ఐ2780 పిక్సెల్స్) 8టీ ఎల్టీపీఓ అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. 6000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ 360 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 450పీపీఐ పిక్సెల్ డెన్సిటీ ఉంటుంది. 4ఎన్ఎం ఒక్టాకోర్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ 3 ఎస్వోసీ చిప్ సెట్ కలిగి ఉంటది. డ్యుయల్ త్రీ డైమెన్షనల్ కూలింగ్ సిస్టమ్ విత్ 10014 ఎంఎం స్క్వేర్ వీసీ కూలింగ్ ఏరియా ఉంటది. 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 882 సెన్సర్, 8-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్355 అల్ట్రావైడ్ యాంగిల్ లెన్స్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 615 కెమెరా ఉంటాయి. రియల్ మీ జీటీ నియో6 ఫోన్ 5జీ, వై-ఫై, బ్లూటూత్ 5.4, జీపీఎస్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. జియో మ్యాగ్నటిక్ సెన్సర్, లైట్ సెన్సర్, కలర్ టెంపరేచర్, అండర్ స్క్రీన్ ప్రాగ్జిమిటీ సెన్సర్, యాక్సిలరేషన్ సెన్సర్, గ్రావిటీ సెన్సర్, గైరోస్కోప్ వంటి ఫీచర్లు ఉన్నాయి. 120 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5500 ఎంఏహెచ్ కెపాసిటీ గల రియల్ మీ జీటీ నియో6 ఫోన్ పని చేస్తుంది. పది నిమిషాల్లోనే 50 శాతం బ్యాటరీ చార్జింగ్ అయ్యే టెక్నాలజీతో ఈ బ్యాటరీ పని చేస్తుంది.

## స్టాక్ మార్కెట్లు క్రాష్..



### రూ.7.3 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి..

దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 1000 పాయింట్లకుపైగా పతనం కాగా.. నిఫ్టీ 22వేల పాయింట్లకు దిగువన ముగిసింది. దేశంలో రాజకీయ పరిస్థితులు, క్రూడాయిల్ ధరలు తదితర కారణాల నేపథ్యంలో బెంచ్ మార్క్ సూచీలు కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే స్వల్ప లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి సూచీలు పతనమయ్యాయి. ఏ దశలోనూ కోలుకోలేదు. గురువారం ఉదయం సెన్సెక్స్ 73,499.49 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 73,499.49 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. కనిష్ఠంగా 72,334.18 పాయింట్లకు పడిపోయింది. చివరకు 1,062.22 పాయింట్ల నష్టంతో 72,404.17 వద్ద ముగిసింది. నిఫ్టీ 345 పాయింట్లు పతనమై 21,957.50 వద్ద స్థిరపడింది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు, బలహీన కంపెనీల త్రైమాసిక ఫలితాలు, ముడి చమురు ధరల పెరుగదల కారణాలతో మార్కెట్లు నష్టాల్లో ముగిశాయని ట్రేడ్ వర్గాలు తెలిపాయి. నిఫ్టీలో హీరోమోటాకార్ప్, టాటా మోటార్స్, ఎంఅండ్ఎం, బజాజ్ ఆటో, ఎస్‌బీఐ, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్ లాభాల్లో ముగిశాయి. లార్సెన్, ఏషియన్ పేయింట్స్, బీపీసీఎల్, కోల్ ఇండియా, ఓఎన్‌జీసీ, ఐటీసీ, శ్రీరామ్ ఫైనాన్స్, దివిస్ ల్యాబ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ తదితర షేర్లు భారీ నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీలో ఆటో మినహా అన్ని రంగాలు క్షీణించాయి. ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు 3.2 శాతం పతనమయ్యాయి. మెటల్ 2.9 శాతం, ఎఫ్ఎంసీజీ 2.5 శాతం దిగజారాయి. ఫార్మా, రియాల్టీ సూచీలు 2శాతం తగ్గాయి. నిఫ్టీ ఆటో 0.8 శాతం వృద్ధిని నమోదు చేసింది. గురువారం ట్రేడింగ్ సెషన్‌లో దలాల్ స్ట్రీట్‌లో దాదాపు రూ.7.3 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. దాంతో బీఎస్ఈ సెన్సెక్స్‌లో లిస్టయిన కంపెనీల మార్కెట్ క్యాప్ రూ.400 లక్షల కోట్ల నుంచి రూ.393.73 లక్షల కోట్లకు తగ్గింది.

## అంచనాలు బ్రేక్ చేసిన ఎస్బీఐ..
### మార్చి త్రైమాసికంలో 24 శాతం పెరిగిన నికర లాభం..!

కేంద్ర ప్రభుత్వ రంగ బ్యాంక్- భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికం ఫలితాల్లో అదరగొట్టింది. 2022-23తో పోలిస్తే 2023-24 మార్చి త్రైమాసికంలో ఎస్బీఐ నికర లాభం 24 శాతం పెరిగింది. 2022-23 మార్చి త్రైమాసికంలో ఎస్బీఐ నికర లాభం రూ.16,694.5 కోట్లు కాగా, గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రూ.20,698 కోట్లకు చేరుకున్నది. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) స్వల్పంగా 3.1 శాతం పెరిగి రూ.41,656 కోట్లకు చేరింది. 2022-23లో అది రూ.40,392.5 కోట్లు మాత్రమే. 2023-24 మార్చి త్రైమాసికంలో స్థూల మొండి బకాయిలు (ఎన్పీఐ) 2.9 శాతం, నికర మొండి బకాయిలు (ఎన్పీఐ) 6.1 శాతం తగ్గాయి. ఈ నేపథ్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వాటాదారులకు రూ.13.7 డివిడెండ్ ప్రకటించింది. మార్చి నెలాఖరు నాటికి ఎస్బీఐలో డిపాజిట్లు రూ.47.6 లక్షల కోట్ల (డిసెంబర్ త్రైమాసికం) నుంచి రూ.49 లక్షల కోట్లకు పుంజుకున్నాయి. మార్కెట్ అంచనాలను బ్రేక్ చేయడంతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎస్బీఐ షేర్ 52 వారాల గరిష్ట స్థాయిని దాటి మూడు శాతానికి పైగా లబ్ధి పొందింది. బీఎస్ఈలో ఎస్బీఐ షేర్ 3.60 శాతం పెరిగి 52 వారాల గరిష్ట స్థాయి రూ.839.60 వద్ద నిలిచింది. ఎన్ఎస్ఈలో బ్యాంక్ షేర్ 1.13 శాతం పుంజుకుని రూ.820 వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో రూ.839.65లతో గరిష్టాన్ని తాకింది.

# నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య

- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

**మంథని, మే 9 (నినాదం న్యూస్)**
గత అసెంబ్లీ ఎన్నికల్లో మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యే నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య అని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా ముత్తారం మండలం మచ్చుపేట, లక్కారం గ్రామాల్లో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఆడవాళ్లను మహాలక్ష్మిలా బావిస్తుంటామని, అలాంటి ఆడబిడ్డలను మహాలక్ష్మి పథకం ఆశ చూపించి ఓట్లు దండుకున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలకు రూపకల్పన చేసిన మంథని ఎమ్మెల్యే వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని, ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తే ఆ పార్టీకే ఓట్లు వేయాలని పథకాలు అమలు చేయకుండా ఆ పార్టీని ఆదరించవద్దని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల్లో మొదటిది మహాలక్ష్మి పథకమని, అందులో మూడు పథకాలను చేర్చి ఆర్టీసీ బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని ప్రకటించారని, అందులో కేవలం ఆర్టీసీ ఉచిత



ప్రయాణం మాత్రమే అమలు చేసి రెంటిని గాలికి వదిలేశారని ఆయన అన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో గ్యారెంటీ కార్డులపై సంతకాలు చేయించుకున్నారని, మరి అందులో ఎన్ని పథకాలు అమలు చేశారో ప్రజలు ఆడబిడ్డలు ఆలోచన చేయాలన్నారు. అంతేకాకుండా రైతుబంధు, రైతుభరోసా పెంచుతామని, మద్దతు ధరతో పాటు రూ.500లు బోనస్ ఇస్తామని, రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీలు కురిపించిన కాంగ్రెస్సోళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను అమలు చేయకుండా మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పథకాలతో ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలను నమ్మించి మాయమాటలతో అధికారంలోకి రావడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో విద్య అని ఆయన ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు పథకాలు అమలు చేయకుండా అనేక విధాలుగా ఆగం చేసినోళ్లను నిలదీయాలేకానీ మరోసారి అవకాశం ఇవ్వవద్దని అన్నారు. కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మితే ఇక భవిష్యత్ అంతా ఆగమే ఉంటుందని అన్నారు. ప్రభుత్వం సక్రమంగా పనిచేయాలంటే పథకాలు అమలు కావాలంటే ప్రతిపక్షం గట్టిగా ఉండాలని, ప్రజల పక్షాన పోరాటే బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని అన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకలా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఉంటారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. బీఆర్ఎస పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని, ప్రజల సంక్షేమంకోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య వైస్ ఎంపీపీ రవీందర్రావు ముత్తారం మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్ అత్తే చంద్రమౌళి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పద్మశాలి సంఘం నాయకులు



**పెద్దపల్లి ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
పెద్దపల్లి పట్టణంలోని ఆర్కే గార్డెన్లో గురువారం పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు సుధాకర్, వల్స నీలయ్యతోపాటు పద్మశాలి సంఘం సభ్యులు 50 మంది బీఆర్ఎస్ పార్టీ నుంచి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాల్వశ్రీరాంపూర్ మండలం, మంగపేట, వెన్నంపల్లి గ్రామాలకు చెందిన భీఆర్ఎస్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ సతీష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## దళితులను దగా చేసిన బీఆర్ఎస్

**మంథని, మే 9 (నినాదం న్యూస్)**
రాజకీయ లబ్ధి కోసమే దళిత బంధు పేరుతో దళితులను దగా చేశారని మాదిగ జేఏసీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్ మాల మహానాడు భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు భూపెల్లి రాజు అన్నారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దళితులు బాగుపడాలని ఎన్నో పథకాలు పెట్టామని చెప్పుకునే బిఆర్ఎస్ పార్టీ ఏ రోజు కూడా ఆ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లలేదని దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మొండిచేయి చూపించారని అన్నారు. దళితులకు ఏనాడు కూడా బిఆర్ఎస్ పార్టీ మేలు చేయలేదని గత కాంగ్రెస్ పాలనలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అన్ని వర్గాల వారికి అందుతున్నాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీగా గెలుపొందిన బోర్లకుంట వెంకటేష్ నేత పెద్దపెల్లి జిల్లా పార్లమెంటు పరిధిలో ఐదు సంవత్సరాల ఆయన పదవీకాలంలో అభివృద్ధి శూన్యమని బిఆర్ఎస్ పాలనలో ఎంపీలకు ప్రాధాన్యత లేదని వారు విమర్శించారు. ఈ ప్రాంత అభివృద్ధికై పరితపించే గడ్డం వివేక్ కుమారుడైన వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్




పాలనలో నియోజకవర్గంలో ని బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ న్యాయం జరిగిందని వారన్నారు. శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని కాంగ్రెస్ పార్టీతోనే మంత్రి హయాంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని వారన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్ టౌన్ అధ్యక్షుడు నాగేల్లి జానీ మండల శాఖ ఉపాధ్యక్షుడు ఆర్ల నారాయణ యూత్ కాంగ్రెస్ నాయకుడు దంక శ్రీనివాస్ సన్నీ పాల్గొన్నారు.

## ఉచిత ఫుట్‌బాల్ శిక్షణ కేంద్రం ప్రారంభం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎఎంసి క్రీడామైదానంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఉచిత ఫుట్ బాల్ శిక్షణ కేంద్రాన్ని బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు ఎపిపి అజయ్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ శిక్షణా శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవికాలం సెలవులను విద్యార్థులు వృధా చేయకుండా తమకిష్టమైన క్రీడల పట్ల తర్ఫీదు పొందాలని సూచించారు. క్రీడల వలన మానసికొల్లాసం పెంపొందడమే కాకుండా శరీర దారుఢ్యం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు,కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణా శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సుల్తానాబాద్, మే 9 (నినాదం న్యూస్)**
వేసవి క్రీడా శిక్షణాశిభిరాన్ని సద్వినియోగం చేసు కోవాలనీ జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఏ. సురేష్ విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చా రు. ఈ మేరకు గురువారం పెద్దపల్లి మండలం రాఘవపురంలో కోచ్ వి.సురేందర్ శిక్షణలో ని ర్వహించబడుతున్న హ్యాండ్ బాల్ శిక్షణా క్యాంప్ ను,సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో కోచ్ ఎండి అస్లాం శిక్షణలో నిర్వహి స్తున్న వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ సందర్శించి శిక్షణ శిబిరాల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ.సురేష్ మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ



ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలోని ర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణాశిభిరాన్ని విద్యా ర్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడ ల్లో రాణించాలని, క్రీడలు శారీరక,మానసిక ఉల్లా సానికి దోహదపడతాయన్నారు. ఈ శిక్షణా శిబి రంలో విద్యార్థినీ,విద్యార్థులు, క్రీడాకారులు, తది తరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే ఉపాధిహామీ కూలీలకు చేయూత

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధిహామీ కూలీలకు రోజుకు 400రూపాయల వేతనాలు పెంచుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. గురువారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని పెరకపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు,గ్రామ ప్రజలను పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని కోరారు. అనంతరం పెరకపల్లి గ్రామంలోని నల్లపోచమ్మ ఆలయంలో బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని,గడ్డం వంశీకృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం అప్పుడున్న కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం..

- పెద్ధపల్లి ఏసీపీ కృష్ణ

**సుల్తానాబాద్, మే 9 (నినాదం న్యూస్)**
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు బలమైన ఆయు ధమని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువా రం సుల్తానాబాద్ మండల కేంద్రంలో 13న జరిగే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు అభద్రత కు గురికాకుండా,నిర్భయంగా ఓటు హక్కును వి నియోగించుకోవటానికి వారిలో భరోసా కల్పించ డానికి కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వ హించారు. పోలీసుకవాతును పెద్దపల్లి ఏసీపీ ప చ్చ జెండా ఊపి ప్రారంభించారు. మండల కేం ద్రంలోని ప్రధాన కూడళ్ల ద్వారా ఈ కవాతు కొన సాగింది. ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణ మాట్లాడు తూప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం అని నిర్భ యంగా ఓటు



హక్కు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే పార్లమెంట్ ఎన్నికలు ప్ర శాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహ కరించాలని కోరారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసం నిం పేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ ఆదే శాల మేరకు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసు ఉన్నతాధికారుల కు సమాచారం అందించాలని ప్రజలకు సూ చించారు. ఈ కవాతులో బిఎస్ఎఫ్అసిస్టెంట్ క మిషనర్ సరూర్ సమంత్,సీఐ సుబ్బారెడ్డి,సు ల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్,పోత్కపల్లి ఎ స్సై అశోక్ రెడ్డి,జూలపల్లి ఎస్సై శ్రీధర్తోపాటు కా ల్వ శ్రీరాంపూర్ ఎస్సై,పెద్దపల్లి ట్రాఫిక్ సి ఐ, ఏఎ స్ఐ తిరుపతి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎస్పీ సురేష్ కుమార్

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ జిల్లా లోని పోలీస్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ పోలీస్ స్టేషన్లో వారిగా గల షాడో, క్రిటికల్, ఎల్డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతాలలో గల పోలింగ్ స్టేషన్లో తీసుకుంటున్నటువంటి భద్రత చర్యల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలింగ్ డే రోజు నుండి 72 గంటల పాటు పాటించవలసిన ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎస్ ఒ పి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. యస్.హెచ్.ఒ. లు తమ ఏరియాలో గల క్రిటికల్, నార్మల్ పోలింగ్ స్టేషన్ లను ప్రత్యేకంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. పోలింగ్ డే కు ముందు రోజు 48 గంటలపాటు తమ తమ



ఏరియాలలో గల వైన్ షాప్స్, లేట్ నైట్ దాబాలు క్లోజ్ చేయించాలని, ఇంటింటి ప్రచారాలు, క్యాంపెనింగ్ వెహికల్స్ తిరగకుండా చూసుకోవాలని అన్నారు. ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, బ్యానర్లు, లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు తమ నియోజకవర్గం లో ఉండడానికి వీలు లేదని, అందుకుగాను తమ ఏరియాలో గల రెస్టారెంట్స్, లాడ్జీలను చెక్ చేయాలని సూచించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సమయంలో అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటివి కూడా అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని ఎస్.హెచ్.ఒ. లకు సూచించారు. ఈ సమావేశం అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, అసిఫాబాద్ డిఎస్పి సదయ్య, కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల సిఐ లు , ఎస్సై లు, ఆర్ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలు సిద్ధం చేయాలి

- మిల్లుల వద్ద జాప్యం లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలి
- అధికారులతో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ సమీక్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో యాసంగి సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల పై జిల్లా అధికారులు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లతో శ్యాం ప్రసాద్ లాల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనివెంటనే రైస్ మిల్లులకు పంపించాలని ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు 111 కొనుగోలు కేంద్రాల ద్వారా 1,63,069 మెట్రిక్ టన్నుల ధాన్యం స్వీకరించామన్నారు. ఇందులో 1,61,539 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలించామని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యంలో కోత విధించడానికి వీల్లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె.రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న అధికారులు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలం చింతగూడెం గ్రామంలోనీ కోయవాగు వద్ద సుమారు 122 క్వింటల్ల పి డి ఎస్ బియ్యాన్ని అక్రమంగా మహారాష్ట్రకు తరలించడానికి సిద్ధంగా ఉన్నటువంటి ఐషర్ వ్యానును సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. ఈ అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తులు,సయ్యద్ ఆరిఫ్, ఇషాక్ అహ్మద్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై అధికారులు తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై గోదాంకు తరలించినట్లు తెలియజేశారు.

## రేషన్ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్

**మంథని, మే 9 (నినాదం న్యూస్)**
రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. గురువారం మంథని మండలంలోని రేషన్ దుకాణాలను ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ



చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథనిలో రేషన్ షాప్ నంబర్ 21డిని తనిఖీ చేసినప్పుడు 82.47 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఎక్కువగా రేషన్ షాప్ నిల్వలలో గుర్తించడం జరిగిందని, సదరు డీలర్ ఈ రేషన్ బియ్యాన్ని నల్ల బజారుకు పంపే ఉద్దేశంతో పక్కనే ఉన్న గదిలో దాచిపెట్టగా తనిఖీలలో బయటపడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం రేషన్ డీలర్ పై కేసు నమోదు చేశారు .ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని డిసిఎస్ఓ హెచ్చరించారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## వైభవంగా రజక సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు

**సుల్తానాబాద్, మే 9 (నినాదం న్యూస్)**
రజకుల ఆరాధ్య దైవం శ్రీ మడెలయ్యస్వామి కళ్యాణంలో భాగంగా గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించుకు న్నామని రజక సంఘం మండలాధ్యక్షుడు ని ట్టూరు శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మడేల య్య కళ్యాణంలో



భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం పోచమ్మ తల్లి బోనాలను పురస్కరిం చుకొని రజక సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుండి మహిళలు బోనం ఎత్తుకొని బయలుదేరి డీజే పాటలు,డప్పు చప్పులతో బైండ్ల వారి వి న్యాసాలతో పురవీధుల్లో తిరుగుతూ పోచమ్మ గుడి వద్దకు చేరుకొని బోనాలు సమర్పించి, మొ క్కులు చెల్లించుకున్నారు. అలాగే శు క్రవారం శ్రీ మడేలయ్య స్వామి కళ్యాణం అంగరంగ వైభ వంగా నిర్వహించబడునని పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిట్టూరు మైస య్య,నిట్టూరి అంజయ్య,నిట్టూరి దీపక్,నిట్టూరి ఆనంద్, కొత్తకొండ శ్రీనివాస్ మైలారం మధుర య్య,తోటపల్లి సంతోష్ నిట్టూరి కృష్ణ,నిట్టూరి రాజేశం,బుత్కూరు శంకర్ తదితరులు పాల్గొ న్నారు.

# శ్రీపాద కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

## ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**మంథని మే 9( నినాదం న్యూస్):** శ్రీపాద కాలనీకి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణతో కలిసి మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి కి శ్రీపాద కాలనీ వాసులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో సురయ్యపల్లి హమాలి సంఘం ఆరెల్ళి కిరణ్ గౌడ్ ఆధ్వ ర్యంలో సుమారు 30 మంది , లైన్ గడ్డ, గౌడ్స్ వీధి సుభాష్ నగర్, మసీదూ వాడ, మంథని మండలం సూరయ్య పల్లె,ధర్మారం, పుట్ట పాక, రామయ్య పల్లె, సిద్ధపల్లి, ధర్మారం, గోపాల్పూర్, సింగరేణి పల్లె గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ శ్రీపాద కాలనీని అభివృద్ధి చేస్తాం అని డ్రైనేజీ లను రోడ్డు నిర్మాణాలు చేపడతామని అని అన్నారు. 140 కోట్లతో వద్ద గోదావరిపై వంతెన నిర్మిస్తున్నాం అని చేసేదే చెప్తం అని కల్లిబొల్లి మాటలు, సొల్లు మాటలు చెప్పే నైజం కాదని ఆయన అన్నారు. మంథని ప్రజలు ఆశీర్వాదం ఇచ్చి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సచివాలయంలో కూర్చుని రాష్ట్ర ప్రజలకు, మంథని ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించారనీ వారు తెలిపారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఐదు మున్సి పాలిటీలు ఏర్పాటు చేశాం అయితే మంథని మున్సిపాలిటీ చేయాలని అధికారులు సూచించినప్పటికి ఉపాధి హామీ కూలి పనులకు ఆటంకం కలుగుతుందని ఏర్పాటు చేయలేదాని వారు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం మంథని మున్సిపాలిటీగా మార్చిందనీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో



మునుముందు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రారంభిస్తాం అన్నారు. మే 13వ తారీకు రోజున ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు ఓటు వేసి గడ్డం వంశికృష్ణనీ భారీ మెజార్టీతోని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మంథని ఎంపీపీ కొండ శంకర్ మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీపతి బనయ్య , కాంగ్రెస్ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ శశి భూషణ్ కాచే, పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మంథని ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చారిత్రక దినం ప్రధాని ఆగమనం

**నారాయణపేటలో నేడు బీజేపీ భారీ సభ - హాజరుకానున్న మోడీ,ఇతర నేతలు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 9 (నినాదం న్యూస్):** నారాయణపేట చరిత్రలోనే 75 సంవత్స రాల పైచిలుకు రోజుల్లో ఇప్పటివరకు ఏ ప్రధానమంత్రి తెలంగాణలోని



మారుమూల ప్రాంతమైన కర్ణాటక సరిహద్దులో ఉన్న నారాయణపేట బంగారంకు, చేనేత వస్త్రాలకు పెట్టినది పేరు. నారాయ ణపేట నుంచి అలనాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ కి ఇక్కడి చేనేత కార్మికులు నేసిన చీరను బహుకరించడం జరిగింది. అలాంటి నారాయణపేట చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా ఈ ప్రాంతానికి మొట్టమొదటిసారిగా ఒక ప్రధాని నరేంద్ర మోడీ తొలిసారిగా కాలు మోపడం జరుగు తుంది. ఈ క్రెడిట్ అంతా మహబూబ్ నగర్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డీకే అరుణ పుట్టిన గడ్డపై ఒక ప్రధానిని తీసుకు రావడంలో సఫల కృతులయ్యారు అనడంలో ఎలాంటి సందే హం లేదు. ప్రధాని సభ కోసం తెలంగాణ నుంచి అలాగే కర్ణాటక నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని తెలుస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాకతో డికె అరుణమ్మ గెలుపు నల్లేరు మీద నడికే అని బిజెపి శ్రేణులు, మరి ముఖ్యంగా యువత అనుకుంటున్నారు.

### కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పేరుతో

# ప్రజలను మోసం చేస్తుంది

- ఇండియా కూటమికి ప్రధాని అభ్యర్థి లేరు
- బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- కొండను అఖండ విజయంతో గెలిపిస్తాం
- మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

**చేవెళ్ళ,మే 09(నినాదం న్యూస్):** దేశం మోడీ నాయకత్వాన్ని కోరుతుందని, మోడీ నాయకత్వం లో నేప్రజలు సుభిక్షంగా ఉంటారని, కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలను తెలంగాణ ప్రాంత ప్రజలు నమ్మరని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన చేవెళ్లలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడు తూ... కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సంద ర్భంగా ప్రకటిం చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని గత ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో చిప్ప పెట్టి వెళ్లిపోయాడని ఎద్దేవా చేశారు. దేశంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అసాధ్య మని ఆయన అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి ప్రధాని అభ్యర్థి లేరని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్రమంత్రి, బిజెపి అభ్యర్థి స్మృతి ఇరానీ కి భయపడి పారిపోయాడని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. రిజర్వేషన్ల విష యంలో భారతీయ జనతా పార్టీపై కాంగ్రెస్ పార్టీ




తప్పుడు ప్రచారం చేస్తుందని ఆ ప్రచారాన్ని నమ్మొద్దని ఆయన కోరారు. కర్ణాటకలో ఓబీసీ రిజర్వే షన్లను నాలుగు శాతం తగ్గించి ముస్లిం లకు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే నన్నా రు. అనంతరం పలు గ్రామాల టిఆర్ఎస్ కాంగ్రె స్ పార్టీలకు సంబంధించిన నాయకులు కార్య కర్తలు బిజెపిలో చేరారు. వారికి కమలం పువ్వు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కొరకు కష్టపడే వారికి మంచి గుర్తింపు ఉంటుం దని అన్నారు. చేరిన వారికి శుభాకాం క్షలు తెలి పారు. ఈ సమావేశంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బిజెపి సీనియర్ నాయ కులు అసెంబ్లీ కన్వీనర్ ప్రతాపరెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, మండల అధ్యక్షులు పాండురం గారెడ్డి, సీనియర్ నాయకులు పరమే శ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, రెడ్డి, మధు సూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌వి అసత్య ప్రచారాలు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్!**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ :** పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చెప్పుకోవడానికి ఏమీ లేక అసత్యా ప్రచారాలకు పాల్పడుతున్నదని, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీని వాస్ అన్నారు.గురువారం రోజునా అరిగేలా నాగేశ్వర్ రావు గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బి.జె.పి గెలిస్తే , రాజ్యాంగాన్ని మార్చేస్తుందని కాంగ్రెస్ పార్టీ, అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శిం చారు. దీదిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాజ్యాం గాన్ని బిజెపి పార్టీ బైబి ల్, ఖురాన్,భగవద్గీతతో సమానంగా చూస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పుకోవడానికి ఏమీ లేక, వ్యతిరేక ప్రచారానికి పూనుకున్నదని అన్నారు. ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు మోహన్ భగవత్ కూడా ఈ విషయంపై పూర్తి వివరణ ఇచ్చాడనీ రిజర్వేషన్లను మార్చే ప్రసక్తి లేదని అన్నాడని తెలిపారు. 2029 వరకు ఎట్టి పరిస్థితులలో రిజర్వేషన్లను మార్చే అవకాశం లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఓవైపు మాదిగ దాని ఉప కులాలకు న్యాయం చేస్తానే మోడీ హామీ ఇచ్చారని, రిజర్వేషన్లను తొలగించే వాళ్ళు అయితే వారికి ఏ విధంగా వాగ్దానం చేసే వాళ్ళని అన్నారు. భారతదేశంలో 1885 నుండి రిజర్వేషన్లు కొనసాగుతు న్నాయని, కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లను మతపరంగా, ఇవ్వాలని కోరుతున్నదని ఇది రాజ్యాంగానికి విరుద్ధం అని అన్నారు. మండల కమిషన్‌లో ఓబీసీలకు 27% ఇవ్వడానికి రాజీవ్ గాంధీ అడ్డుకు న్నారని అన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి పార్టీ పూర్తి వ్యతిరేకమని అన్నారు. గతంలో సచార్ కమిటీ, రంగనాథ్ కమిటీ ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇతర మైనారిటీలకు ఐదు శాతం ఇవ్వాలని సిఫార్సు చేశాయని అన్నారు. ఓబీసీల నుండి 8.4 రిజర్వేషన్లను తీసి మైనార్టీలకు ఇవ్వాలని సిఫార్సులు ఇచ్చారని తెలి పారు. ఈ సిఫార్సుల వలన నష్టపోయేది ఓబీసీ లే అని హిందు వులేనని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఆ కమిటీల సిఫార్సులు వలన హిందువులకు రిజర్వేషన్లు నష్టపోతున్నారని అన్నారు. అదేవి ధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2005వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిం చిందని ఇది రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. దీనిపై కొందరు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ఈ రిజర్వేషన్లను తొలగిం చాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. మతపరమైన రిజర్వేషన్లు ఇవ్వడం ఆచరణ సాధ్యం కాదని ఇది ఇవ్వరాదని రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. ముస్లింలు మతపరమైన రిజర్వేషన్లు పొందడంతో హైకోర్టు ఉత్తర్వుల మేరకు వాటిని తొల గించి, వారిలో కొందరిని బిసి( ఈ) గ్రూపులో చేర్చి వారికి రిజర్వే షన్లు కల్పిస్తున్నారని అన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికలలో ఎంఐఎం నుండి 33 మంది కార్పొరేటర్లు ఎన్నిక కాగా,అందులో 29 మంది బీసీ(ఈ) రిజర్వేషన్లను పొందారని అన్నారు . ఈ విధంగా దొడ్డిదా రిలో రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని అన్నారు. అదేవిధంగా



స్థానిక సంస్థలలో సైతం ఈ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని తెలి పారు. కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు తమ బిల్లుల కోసం వ్యాపా రాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తివేస్తారన్న అసత్య ప్రచారం తప్ప చెప్పుకోవడానికి ఏమీ లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎస్సీ రిజర్వేషన్ పార్లమెంటు స్థానాలు ఉండగా అందులో ఒక్కరికి కూడా మాదిగ కేటాయించలేదని విమర్శించారు. మాదిగలు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. మాదిగల ఏబిసిడి రిజర్వేషన్లు వర్గీకరణ కోసం కమిషన్ వేసిందని, మోడీపై తమకు పూర్తి నమ్మకం ఉన్నదని ఎమ్మా ర్పీఎస్ జిల్లా నాయకుడు కేశవరావు మాదిగ ఈ సందర్భంగా అన్నాడు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు అరిగెల నాగేశ్వరరావు, ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్, బిజెపి నాయకులు సెర్ల మురళి, విశాల్ కాంద్రె తదితరులు పాల్గొన్నారు.

## సాయిపల్లవి బర్త్‌డే.. విషెస్ చెప్పిన తండేల్ టీమ్




సహజమైన నటనతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తున్న కథానాయిక... సాయిపల్లవి. 'తండేల్'లో బుజ్జితల్లిగా సందడి చేయనుంది. కథానాయకుడు నాగచైతన్య జాలరి పాత్రలో కనిపిస్తే... సాయిపల్లవి ఆయనతో కలిసి అల్లరి చేయనుంది. గురువారం సాయిపల్లవి పుట్టినరోజు. ఈ సందర్భంగా బుధవారం 'తండేల్'లోని ఆమె లుక్‌ని విడుదల చేశారు. సాగర తీరాన కూర్చుని నవ్వుతూ ఫోన్‌లో మాట్లాడుతున్న ఆ లుక్ ఎంతో ఆహ్లాదాన్ని పంచుతోంది. గురువారం సాయిపల్లవి పుట్టినరోజు ప్రత్యేకంగా ఓ వీడియోని విడుదల చేస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. చందూ మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రమిది. బన్నీ వాస్ నిర్మాత. అల్లు అరవింద్ సమర్పకులు. దేవిశ్రీప్రసాద్ స్వరాలు సమకూరుస్తున్నారు.

## సికిందర్ ఆఫర్ అందుకున్న రష్మిక



స్టార్ హీరోల సరసన అలరిస్తోన్న రష్మిక తాజాగా మరో క్రేజీ ఆఫర్ అందుకున్నారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్ సినిమాలో అవకాశాన్ని సొంతం చేసుకున్నారు. ఆ విషయాన్ని ఖరారు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. 'మీరు ఎన్నో రోజులుగా నా సినిమా అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మీకోసమే ఈ సర్‌ప్రైజ్. 'సికందర్'తో మీ ముందుకు వస్తున్నాను. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం రావడం ఎంతో ఆనందంగా, గౌరవంగా ఉంది' అని పేర్కొ న్నారు. ఇది ఆమె 25వ సినిమా కావడం విశేషం. తమిళ దర్శకుడు ఎ.ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రమే 'సికందర్'. సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మొదట కియారా అద్వాణీ కథానాయికగా ఎంపికైనట్లు వార్తలు వచ్చాయి. తాజాగా రష్మికను తీసుకున్నట్లు టీమ్ పోస్ట్ పెట్టింది. భావోద్వేగాలతో కూడిన యాక్షన్ చిత్రమిదని, సామాజిక అంశం కూడా ఉంటుందని తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మురుగదాస్ తెలిపారు. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. 'పుష్ప'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న రష్మిక ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. ధనుష్, నాగార్జున ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'కుబేర'లో నటిస్తున్నారు. 'రెయిన్ బో', 'ది గర్ల్‌ఫ్రెండ్' వంటి నాయికా ప్రాధాన్యమున్న సినిమాల్లో మెరవనున్నారు. వీటితో పాటు 'పుష్ప ది రూల్'లో శ్రీవల్లిగా ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## సరికొత్త కథలతో

# విజయ్ ప్రయాణం

**లైన్‌లో పెట్టిన మరో మూడు సినిమాలు**



సరికొత్త కథలతో ప్రయాణం చేయనున్నారు విజయ్ దేవరకొండ. మొదట్నుంచీ ఆయనది అదే పంథానే. అందుకే యువ కథానాయకుల్లో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్నారు. ఆయన సినీ ప్రయాణం గురించి పొరుగు భాషలు సైతం ఆసక్తిని వ్యక్తం చేశాయి. భవిష్యత్తులో మరిన్ని కొత్త నేపథ్యాల్ని, కొత్త రకమైన పాత్రల్ని స్పృశిస్తూ సినిమాలు చేయడం కోసం రంగం సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో... స్పై థ్రిల్లర్ చిత్రం చేస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ విశాఖపట్నంలో జరుగుతోంది. గురువారం తన పుట్టినరోజుని ఈ సినిమా సెట్లోనే జరుపుకోనున్నారు విజయ్. ఈ సినిమా తర్వాత ఆయన చేయనున్న రెండు సినిమాలు ఇప్పటికే ఖరారయ్యాయి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో... గ్రామీణ నేపథ్యంలో సాగే ఓ యాక్షన్ డ్రామా కథలో నటించనున్నారు విజయ్. దిల్‌రాజు నిర్మాత. దీంతోపాటు మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలో... రాహుల్ సంకృత్యాన్ దర్శకుడిగా ఓ సినిమా చేయనున్నారు. రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ కథతో ఈ సినిమా తెరకెక్కనుంది. విజయ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం ఈ సినిమాని అధికారికంగా ప్రకటించారు. ఓ స్పై థ్రిల్లర్, ఓ పీరియాడిక్ కథ, గ్రామీణ నేపథ్యంలో సాగే మరో చిత్రం... ఇలా విభిన్నమైన కథలతో సరికొత్త ప్రయాణం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు విజయ్ దేవరకొండ. తొలిచిత్రంతోనే విజయాన్ని అందుకొన్న రవికిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ సినిమా చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. తాజాగా మూవీ యూనిట్ ఓ పోస్టర్ విడుదల చేసింది. 'కత్తినేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే..' అంటూ రక్తంతో తడిచిన చేయి ఉన్న పోస్టర్‌ను పంచుకుంది. ఈ డైలాగుతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయన్నట్లు తెలుపుతూ 5 భాషల్లో పోస్టర్‌ను విడుదల చేశారు. రూరల్ యాక్షన్ డ్రామాగా ఇది తెరకెక్కనుంది. 'టాక్సీవాలా' , 'శ్యామ్ సింగరాయ్'తో మెప్పించిన రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీస్ ఓ సినిమా నిర్మిస్తోంది. ÷ఎఆ14 వర్కింగ్ టైటిల్‌తో ఓ వీరుడి విగ్రహం ఉన్న పోస్టర్‌ను పంచుకుంటూ ఈ సినిమాను వెల్లడించారు. 1854 నుంచి 1873 మధ్య సాగిన కథగా అర్థమవుతోంది.

## 31న విడుదల కానున్న భజే వాయువేగం




యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న చిత్రం 'భజే వాయు వేగం' రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 31న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు రాబో తోంది. ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించగా.. 'హ్యాపీ డేస్' ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వంలో ఈ సినిమాకు అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూ సర్‌గా వ్యవహరిస్తున్నారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన టీజర్, లిరికల్ సాంగ్ మంచి స్పంద నను రాబట్టుకోవడమే కాకుండా.. సినిమాపై ఇంట్రెస్ట్ క్రియేట్ అయ్యేలా చేశాయి. బిగ్ స్క్రీన్స్ మీద ఈ సినిమాను చూడాలనే క్యూరి యాసిటీ ప్రేక్షకుల్లో ఏర్పడుతోంది. గురువారం ఉదయం 9.09 నిమిషాలకు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'సెట్ అయ్యిందే'ను మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. రీసెంట్‌గా వదిలిన ఈ సాంగ్ ప్రోమోకు శ్రోతలను అలరించిన విషయం తెలిసిందే. తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ లోహితస్వ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రానికి రధన్ సంగీతం అందిస్తున్నారు.

**నినాదం సినిమా**

## విశ్వక్‌సేన్.. గ్యాంగ్స్

# ఆఫ్ గోదావరి




మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నా డని తెలిసిందే. వీటిలో ఒకటి గ్యాంగ్స్ ఆఫ్ గోదా వరి. ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే హీరో హీరోయిన్ల లిప్‌లాక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ.. ఎమోషన్స్‌తో మిమ్మ ల్ని షాక్‌కు గురి చేసే ఇంటెన్స్ టేల్ త్వరలో మీ ముందుకు రాబో తుందంటూ షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. విశ్వక్‌సేన్ ఈ చిత్రంలో లంకల రత్నగా కనిపించబోతున్నట్టు చేతిలో కత్తిప ట్టుకు న్న బ్యాక్ లుక్ స్టిల్ ద్వారా తెలియజేశారు మేకర్స్. ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన సుట్టంలా సూసి పోకలా సాంగ్ నెట్టింట మిలి యన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తాజాగా బ్యాడ్ సాంగ్ అప్‌డేట్ అందించారు. మాస్ కా దాస్ కత్తి చేతపట్టుకొని శత్రువులను చీల్చి చెండాతున్నట్టుగా ఉన్న పోస్టర్.. సాంగ్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని మే 31న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. రిలీజ్ డేట్ దగ్గరపడు తున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌తో హైప్ పెంచేస్తున్నారు. ఈ మూవీలో డీజే టిల్లు ఫేం నేహాశెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. విశ్వక్‌సేన్ మరోవైపు ÷ూ10లో కూడా నటిస్తుండగా.. మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741